

ఆంధ్రసచిత్రవార
పత్రిక
15-2-63

ఉత్తరాలు

విమర్శ

1—2—63 పత్రికలో శ్రీ బి వెంకట్రావు (బొబ్బిలి) గారి ఉత్తరంలో పట్టి హైమవతి గారికి మీ రిచ్చిన జవాబు పై వ్యాఖ్య చదివాము మీ రిచ్చిన అర్థమే సరియైనది అనుకుంటున్నాము అవి మీ రిచ్చిన సమాధానం ఎంతయు సమంజసంగా ఉంది ఎందుకంటే కార్టూను గీసినవారే దానికి సరిగ్గా ఏ మర్థమో చెప్పగలరు ప్రచురించేముందు మీరు దానికి ఒక విధంగా అర్థం స్ఫురించడంవలా అది ప్రచురణార్హంగా తోచడంవల్లా దాన్ని ప్రచురిస్తారు అంతమాత్రాన మీకు తోచిన భావమే నిజమని మీరనుకోగలరే గాని నిజమని చెప్పజాలరు కనుక మీ రిచ్చిన జవాబు సమంజసంగాంఉది

వత్సల (హైదరాబాదు)

* * *

పత్రిక నానాటికీ అత్యంతాకర్షణీయంగా తయారవుతంది అయితే కొన్ని పెత్త శీర్షికలను తీసివేసి వాటిస్థానంలో మంచి శీర్షికలు వేస్తే బాగుంటుంది

హేమచందర్ (హనమకొండ)

* * *

చాలావ ది పాఠ సోదర సోదరీమణులు తమకు కలిగిన స దేహలను వెలిబుచ్చుతూ దీనికి మీరు జవాబిస్తారని ఆశిస్తాను—నా స దేహం నెరవేరుతు దనుఎ టాను వంటి పదాలను చివరన చేర్చుతూ మీకు ఉత్తరాలు వ్రాస్తూంటారు దానికి మీర కోపం బెలం కొట్టిన రాయి వలె మిన్నకు ట రె దుకు? అందుఎ పరియైన జవాబులు ఇక తెలియవా? లే జాబు వ్రాయడ కూడా చేతకాదా? అంత చేతకాని వాళ్ళు ఉన్నారా అని నా స దేహం ఈ ఉత్తరంవల్ల కోపం వస్తుందని ఈ ఉత్తరం మీరు ప్రచురించరనీ అన లిలాంటి ఉత్తరాలు మీకు కిట్టవని నాకు తెల్సు

యువ్మార్ పట్నాయక్ (శ్రీనివాసాచార్యులుపేట)

కార్టూన్‌లు

ఈవారం (1—2—63) పత్రికలో వేసిన కార్టూన్లన్నింటిపైకి (ఈసారి ఏ పరీక్ష) అనే కార్టూన్ అతి సహజ గాఉ డి వాస్తవ పరిస్థితులకి తగట్టుగా ఉ ది కార్టూన్‌లో తండ్రి అంటున్నప్పుడు ఆ బెదురు చూపులతో చూస్తున్న ఆ కుర్రాడి మొహం ఆముదం తాగిన వాడిలా ఉ దంటే నమ్మ డి చిన్నటి కాప్షన్ వచ్చిన ఈ కార్టూన్ మమ్మల్ని కడుపుబ్బ నవ్వించింది ఇలాంటి చిన్న కాప్షన్‌లు గల కార్టూన్‌లు వేస్తే మాలాంటి పాఠకులకి కొద్దిలోనే గొప్ప హాస్యాన్ని అందించిన వారవుతారు ఇలాంటి కార్టూన్ వేసిన సుందర్ రకి మా అభినందనాలు

బి రా కృష్ణ మూర్తి (ఉమ్మిదినగర్)

* * *

కథకాని కథ ఎరదుఎ వేయట ంలేదు?

ఆర్ వి రావు (మేడిచల్)

మనలోమాట చదవండి.

మన భారత చరిత్రను గూర్చి వారమునకు రెండు పేజీలు ప్రచురిస్తే విద్యార్థులకెంతో ఉపయోగపడుతుంది దయచేసి భారత చరిత్ర ప్రచురించగోరుతున్నాము

వక్కా చిన గోపాలం (దువ్వ)

సందేహం

1—2—63 వ తేదీ ఆంధ్ర సచిత్ర వార పత్రిక ముఖచిత్రం చాలా బాగుంది కాని ఒక చిన్న సందేహం ఈమె సినిమా తారమణి వెల్మెలు అని విన్నాము అవునా? కాదా? మా ఈ సందేహం దయచేసి తీర్చగలరని ఆశిస్తున్నాము

కుమారి వి సుజాత కుమారి వి సునీత కుమారి వి సునంద (తిరువూరు)

రూపవిచిత్రం

8—2—63 సంచికలో మధ్య పేజీలో ప్రచురించిన శ్రీ రూప రూపవిచిత్రం చాలా బాగుంది

యం జి రెడ్డి (తొండవాడ)

* * *

ఈ వారం మా అభిమానపత్రికలో శ్రీ రూప వేసిన మధ్యపేజీలోని రూపవిచిత్రం అను విచిత్ర చిత్రం చూచి మొదట తెలుసుకోనకపోయినను పిమ్మట తెలుసుకొంటిని ఆ విచిత్రచిత్రం అక్కినేని నాగేశ్వరరావుగారిదై ఉండునని తలంచుచున్నాను రూపగారి కళానైపుణ్యానికి మెచ్చుకొనవలసినదే వారికి మా హృదయపూర్వక వందనములు ఇంకను పలువిచిత్రములు వేసి పాఠక మహాశయులకు వినోదాన్ని కలుగజేయుదురని ఆశించుచున్నాను

ఎస్ నరసింహారావు (తి మల)

* * * రు

8—2—63 సంచికలోని మధ్య పుటల్లో గల చుక్కల్లో తార ను మీరు చెప్పకపోయినా మేం పోల్చాము దూర గానే ఉంటాడుగా మరి యీ తార కూడా! అంచేత దూరంనించే చూడటం బెటర్ చూసి ఆ హీరో ఎవరో మేం చెప్పుతున్నాం అతను నాగేశ్వరరావు! అవునా?

ఎస్ గజలక్ష్మి (రావులపాలెం)

మరుపలేని మనిషి

'మరుపలేని మనిషి శీర్షికలో ఈ మరుపలేని మనిషి ఎవరా అని సందేహము కలిగినది కాని ఎవరో కాదు; అద్దములో కనిపించు ప్రతిబింబములాంటి వారి ప్రతిబింబమే వారి ప్రతిబింబముకు మరుపలేని మనిషిగా పేర్కొనుట సమంజసముగనే యున్నది కానయితే ఆదే శీర్షికలో స్నేహితురాలు అంటూ పేర్కొనవచ్చిన ఆ స్నేహితురాలు పేరు వ్రాయలేదు

శ్రీహరి (అనంతపురం)


* * *

తెరమీద-తెరవెనుక

మీరు తెరమీద తెర వెనుక శీర్షిక అన్నారు అగ్రశ్రేణి నటులనీ శీర్షికలో వేస్తారని మేం వెయి కన్నులతో చూస్తున్నాం కాని మీరింకా యీ నిర్మాణం ఎన్నాళ్ళు చేస్తారా అన్నది సస్పెన్సులో ఉంది దయచేసి తరవేంగా వేద్దురూ సావిత్రి జమునా నాగేశ్వరరావు రంగారావు రేలంగి లాంటి వారితో పరిచయభాగ్యం కల్పించాలని మా ప్రార్థన.

ఎస్. ముత్యాలేశ్వరస్వామి (ఎస్.కోట) ★

Eight
new
fashion-fresh
colours!



Choose your shade of creamy HI FI lipstick from this exciting range! Luscious, light bright colours from party pinks through golden orange tones to brilliant clear reds.

MAX FACTOR

SOLE SELLING AGENTS T T KRISHNAMACHARI & CO.
BOMBAY CALCUTTA DELHI MADRAS

ఆంధ్రసచిత్రవార పత్రిక

వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం: 15—2—63
శుభకృన్నామ సం॥ మాఘమాసం॥ బ॥ షష్ఠి
సంపుటము : 55 సంచిక : 24

*

స్థాపితము :
1908

*

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభు ప్రసాద్

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*

ఒక సంవత్సరం చందా వివరాలు

ఇండియా : రూ. 13.00 ఇతర దేశాలు : ఓడమీద (Sea Mail) రు. 20.00. (విమానం ద్వారా (Air Mail): బ్రిటన్, జర్మనీ, ఇతర యూరోప్, ఆఫ్రికా దేశాలు- రూ. 114.00. అమెరికా రూ. 176.50. ఆస్ట్రేలియా : 135.00.)

*

విడి ప్రతి : 25 న.పై.
సంవత్సర చందా : 13-0-0.

*

ఆంధ్రపత్రిక కార్యాలయము
7. తంబుచెట్టి వీధి, మద్రాసు-1



అభినేత్రి సావిత్రి

మనలోమాట

'నా అనుభవంలో కెల్లా పెద్ద పరిశోధన' శీర్షికలో మొదటి వ్యాసం ఈ వారం సంచికలో ప్రచురించాము. వివిధ దేశాలలో అపరాధ పరిశోధనలు ఎలా జరుగుతాయో ఈ 'యదార్థగాథలు' చదివితే తెలుస్తుంది- కాని, డిటెక్టివ్ కథలు నిజానికి దూరంగానే ఉంటాయేమో అని కూడా అనిపిస్తుంది! ఈ వ్యాసాలు మొత్తం ఇరవయి ఉన్నాయి. వచ్చేవారం లండన్ మహానగరానికి సంబంధించిన యదార్థగాథ వేస్తాము.

* * *

'రూపవిచిత్రం' మీద చాలా ఉత్తరాలు వస్తున్నాయి. చాలా మంది పాఠకులు బొమ్మ ఎవరిదో కనుక్కున్నారు కాని కొందరు మాత్రం ఇది ఫలానా ఫలానా నటుడిదా, అని వేరే మరికొందరు నటులను పేర్కొన్నారు! రూపవిచిత్రంలోని వ్యక్తి శ్రీ ఎ. నాగేశ్వరరావు. వీలైతే ఇటువంటి చిత్రాలు మరికొన్ని ప్రచురించటానికి ప్రయత్నిస్తాము...

* *

'కథకానికథ' శీర్షిక తిరిగి ప్రవేశపెట్టమని పాఠకులు ఎందరో వ్రాస్తున్నారు. వీలయినట్లయితే ఈ శీర్షిక త్వరలో ప్రారంభిస్తాము!


లోకంపోకడ



'మన వృత్తిలో గొప్పవాడెవరంటావ్?"

"ఇంకెవరు: మావోయ్: ఎదుటి వాళ్ళను దోచుకుంటూ తన పనికి మార్కెట్టును పట్టించే శక్తి ఎవరికుంది మరి!"

విషయానుక్రమణిక



గొప్పవాడు గొప్పవాడెలా అవుతాడు? ఎందుకవుతాడు? అతని ఆశలూ నిరాశలూ భయాలూ జయాలూ ఎలా పనిచేస్తాయి? కష్టపడి పనిచేసేవాడికి అదృష్టం అవసరమా? ఆత్మవిశ్వాసానికీ అహంకారానికీ సరిహద్దు ఎక్కడ? కష్టపడి గడించిన రూపాయి రంగు రుచి ఎలాంటివి — ఈ ప్రశ్నలన్నిటికీ నాగేశ్వరరావు నట జీవిత యాత్రలో సమాధానాలు చర్చిస్తూ శత చిత్ర మణిహారంలో దారంలా దాగివున్న ఆయన వ్యక్తిత్వాన్ని ఆవిష్కరిస్తూ ఆహ్లాదకరమైన ఉత్తేజకరమైన విశేషాలతో—


ముళ్ళపూడి వెంకటరమణ వ్రాస్తున్న

కథానాయకుడి కథ


మీకు ఉగాది కానుకగా అందజేస్తున్నాము పుస్తకాలంకరణ — బాపు త్రివర్ణముఖచిత్రం నాగేశ్వరరావు నటించిన 100 చిత్రాల ఛాయా చిత్రాలు మీరు ఎన్నడూ చూడని ప్రత్యేక ఛాయా చిత్రాలు ప్రత్యేక ఆకర్షణలు వెల రూ 3/- మార్చి 1 లోగా ఆర్డరు పంపితే పోస్టేజి ఉచితం త్వరగా మీ న్యూస్ ఏజంటు వద్దగాని పుస్తక విక్రేత వద్దగాని మీ కాపీ రిజర్వు చేసుకోండి

ఏజంట్లకు కమిషన్ మార్చి 1 లోగా ఆర్డర్లు పంపితే 27½% ఆర్డరు 100 కాపీలకు మించితే 30% మార్చి 1 తరువాత — 25% ఆర్డర్‌తో 25% సొమ్ము అడ్వాన్సు పంపాలి

ప్రచురణ ఎం. శేషాచలం & కంపెనీ
సమర్పణ ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్ — రాష్ట్రపతి రోడ్, సికిందరాబాద్



అంతః కలహాలు
అంతః కల్లోలాలు
"ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ దృష్టి అంతా చిన్ననీటివనరుల మీదే"
శ్రీ సుబ్బారెడ్డి ఉక్తి
చైనా పెంచుతున్న భారత వ్యతిరేక భావం
పాత విభేదాలు
సోషలిస్టు ఐక్యత
ఇంతకీ ముందుకు కదులుతున్నట్లేనా !

PHILIPS ఫిలిప్స్ నోవోసోనిక్ రేడియోలు కొత్తరకములు




PHILIPS
PHILETTINA
B2CA17U (MAINS)

2—బ్యాండులు రూ. 209/-




PHILIPS
TRANSISTOR PORTABLE
L4CA18T

3—బ్యాండులు—7 ట్రాన్సిస్టరులు రూ. 405/-




PHILIPS
PHILETTA
DE LUXE
B3CA17U

3—బ్యాండులు—5 వాల్వు రూ. 329/-




PHILIPS
INTERNATIONAL
B4CA97A

4—బ్యాండులు — 6 వాల్వు
రూ. 551/-




PHILIPS
MINOR
B4CA17A (MAINS)

4—బ్యాండులు—6 వాల్వు రూ. 405/-



PHILIPS
TRANSISTOR ACE
B5CA[illegible]

4-బ్యాండులు
7—ట్రాన్సిస్టరులు
రూ. 645/-



PHILIPS
MAJOR
B5CA97A

4—బ్యాండులు—7 వాల్వు 2 స్పీకర్లు
రూ. 675/-



PHILIPS
TRANSISTOR PHILETTA
B3CA09T

3—బ్యాండులు-7 ట్రాన్సిస్టరులు
రూ. 339/-

వన్నులు అతవము
విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలకు అనుమతి పొందిన ఫిలిప్స్ రేడియో డీలర్లు: —

టెలిగ్రాం } [illegible]

వైజాగు రేడియో కో.,

మెయిన్ రోడ్డు, విశాఖపట్నం-1

ఫోన్: 120

నిరుద్యోగానికి కారణం: బంగారం నియంత్రణం

ఐ ఎల్ ఎన్

మెరిసేదంతా బంగారం కాదని మనవాళ్లు యెన్నడో అనేశారు బంగారం మెరుస్తుందని ఒక భావం, రెండోది పైపై మెరుగులకు మోసపోవద్దని హితవు అయితే యీ సూక్తికి యీనాటికి కాలదోషం పట్టింది ! ఇన్నాళ్లబట్టీ మెరిసిన బంగారం యీనాడు వెలవెల బోతోంది ! వన్నెలు తగ్గిపోతున్నాయి కాని మెరుపులకు యింకేమున్నా మెటల్ కలుపుతారేమో తెలీదు 22 కారెట్ల బంగారపు నగల ప్రస్తావన యికముందుండబోదు 14 కారెట్లను మించిన 'వన్నెంతో' నగలు చేయకూడదని ప్రభుత్వంవారి ఆదేశం వచ్చేసింది ప్రభుత్వంయొక్క బంగారం—విధానం యేమిటంటే, దొంగచాటున చేరవేసేదాన్ని అదుపులో పెట్టటం; రెండోది, ప్రజలకు, బంగారంమీద మోజును తగ్గించటం

బంగారం వర్సెస్ ప్రజలు, వీరిద్దరి అవినాభావ సంబంధం యేమిటో చూద్దాం వంటినిండా నగలే, ఆమెకేంతక్కువ (ఈ నగలు 22 కారెట్లవి) అమ్మాయికి నగలేం పెట్టారు? కాని అబ్బాయికి కట్నమేమిస్తారా అని అడిగితే యెంతనేరమో, అమ్మాయికి నగలేం పెట్టారా అంటేకూడా యించుమించు అంత తప్పే అవబోతోంది ! అటు కట్నాలు పోయినాయి; ఇటు నగలూ పోతున్నాయి ! ఇక మిగిలేది వధూవరులే !

చిన్నమొత్తు బంగారంకూడా వంటిమీద లేకుండా చేశేశాడుకదా; ఆయన సంపాదించి, అమ్మాయికివ్వటం అట్లా వుంచండి, మేం పెట్టిన నగలుకూడా యిట్టే మాయంచేశాడు, అనటం కద్దు బాగా ఆస్తిపాస్తులున్న వాడయితే, వాడి కేమయ్యా! బంగారపు పిచ్చుక అంటారు కొంతమంది పేరు కూడా పెట్టుకుని మురిసిపోతూ వుంటారు బంగారయ్య, బంగారమ్మ సామాన్యంగా వింటున్నా 'బంగారక్క', దీనికి సంబంధించిందో కాదో తెలీదు విద్యాగంధం ఎక్కువయి, నాజూకతనం చూపించటానికి కొంతమంది స్త్రీలు డాంబికంగా, యీ నగలేమిటీఅన్నా రిస్ట్‌వాచికి బంగారపు గొలుసు తగిలించుకుంటారు సన్నటి ఒంటిపేట గొలుసు మెళ్లో వేలాడదీసుకుంటారు

బంగారమంటే పవిత్రతఅనికూడా స్ఫురిస్తుంది ఏదైనా విశిష్టతను చెప్పాల్సి వచ్చినా, ప్రియమైన వస్తువును పోల్చుకోవాలన్నా, బంగారాన్ని వాడేస్తారు ! పసిడి పలుకులమ్మా ! బంగారంలాంటి అమ్మాయికేం! బంగారంలాంటి పిల్లరా ! నా మాట విన కాదనుకు, అని పెద్దవాళ్ల వర్ణనలు వింటూనే ఉంటాం 'బంగారమే' అనుకుంటూ పసిపిల్లల్ని ముద్దాడటం అందరూ ఎరుగున్నదే ! పూర్వకాలం, కథల్లో బాతుకూడా బంగారపు గుడ్లు పెట్టేది ! బంగారం మీద మోజుకొద్దీ, అన్నీ ఒక్కసారే లాగేసుకుందామని, బాతును చంపాడుట ఆ అమాయకుడెవరో ! బంగారంఅంటే యేమనుకున్నావ్ అన్నట్టు, కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా అన్నారు

ఇంత అవినాభావ సంబంధం కలగటానికి ఏదో బలమైన కారణంఉండితీరాలి ! ముఖ్యంగా రెండు కారణాలు కనపిస్తాయి వ్యాపారానికి బాగా ఉపయోగపడుతుంది ధరల హెచ్చు తగ్గులవలన, తక్కువ ధరలో కొనుక్కుని, ఎక్కువ ధరకు అమ్మేస్తే అవకాశంగల వస్తువు రెండోది సెక్యూరిటీగా ఉపయోగపడుతుంది అవసరంలేనప్పుడు అలంకరణగా వున్నా, సమయానికి ఆదుకోగల స్తోమత గలది

ఇలాంటి విలువగల వస్తువుమీద మన ప్రభుత్వంవారి కన్నుపడింది ఎక్కడెక్కడ యేమి దాచుకున్నా సరే, యిట్టే పసికట్టేయటం, వారి ప్రత్యేకత ఇనుమును సూదంటురాయి ఆకర్షిస్తుంటే, వారు బంగారాన్ని ఆకర్షిస్తారు మీకు యీ బంగారంమీద యెందుకింత మోజా అని ప్రశ్నిస్తున్నారు నిజమే అని ఒప్పుకుందాం కాసేపు; మరి వారికెందుకో అంత మోజా అర్థంకావటంలేదు ఎవరు మోజు పడినా, దాని విలువను చూసేకదా ! మన బంగారమంతా వాళ్లు తీసుకోవటం యెందుకు, మనల్ని యింకే లోహంతోనైనా నగలుచేసుకోమంటం యెందుకు ! అవి మనదగ్గరే వుంటేయేం !

డబ్బుకోసం, నోట్లు అచ్చువేయటం అయింది విసుగుపుట్టి వాట్ని వూరుకున్నారు ఇతర దేశాల్నుంచి ద్రవ్యాన్ని, అప్పురూపంగానూ విరాళాల రూపంగానూ, కోట్లకు కోట్లు తెచ్చిపడేశారు అదీ సరిపోలేదు ఇక దేశంలో వున్న బంగారాన్ని లాగేద్దామని చూస్తున్నారు ఇదికూడా అయిపోయిన తర్వాత యేమిటి ! ఈ ప్రశ్నకు సమాధానం, యిప్పుడే ఆలోచించి, ఆ చెయ్యబోయేదేమిటో యిప్పుడే చేశేసుకుంటే సరిపోతుందిగా !

బంగారం యెవరైనా దాచిపెట్టుకున్నా, తిరిగి ఒళ్లో పడేదేమీలేదు అవసరానికి బైటకు తీసి, అమ్మో, తాకట్టుపెట్టో పని గడుపుకోవటానికి ఉపయోగపడాల్సిందే! అన్ని ఆధారాలూ ఎండిపోయిన తర్వాత, చివరకు బంగారంమీద చెయ్యివేస్తాడు, ఎవరైనా వ్యక్తి ప్రభుత్వంకూడా యీ పద్ధతినే అవలంబిస్తే, యింకా ప్రజల్ని ఆదుకునేదెవ్వరు ? చివరకు మిగిలేదేమిటి ?

ఇక రెండో సమస్య నిజమే, బంగారం వృధాగా పడివుండేదానికన్నా, ప్రజోపయోగమైన పనుల్లో వినియోగిస్తే, అందరూ హర్షిస్తారు దేశంలో యెంత బంగారం వుంది! కోట్లకొలది రూపాయలది వుంది దాన్ని రాబట్టటం ఎట్లా ! మన ప్రభుత్వంవారు ఓ వల వేశారు బంగారం బాండ్లుట ? మార్కెట్టు ధరకన్నా, తక్కువ ధరకు బంగారాన్ని కొంటాం, మీవద్ద నిలువలు తీసుకువచ్చి, మాకు అమ్మండి అన్నారు తక్కువ ధరలో కొనుక్కోవటం, ఎక్కువ ధరకు అమ్మటం చూశాం కాని, యీ వైపరీత్యం ఎక్కడా చూడలా ! ఈ బాండ్ల పద్ధతి, సక్రమంగా అమలు కాలేకపోయింది తర్వాత యింకో ఉత్తర్వు జారీచేశారు— ఎవరిదగ్గర యెంతంత బంగారం వుందో లెక్కలు యివ్వమని నగల రూపేణా వున్న బంగారం విషయంలో మాత్రం లెక్కలు అడక్కుండా, యికముందు 14 కారెట్ల వన్నెలకు మించిన నగలు చేయటాన్ని నిషేధించారు ఉద్దేశమేమిటంటే, బంగారంలో దొంగ— వ్యాపారాన్ని అరికట్టటం, రెండోది ప్రజల్లో క్రమక్రమేణా బంగారం మీదవున్న మోజును తగ్గించెయ్యటం ! ఉద్దేశాలు మంచివైనా, పరిణామాలు యెట్లా వచ్చినాయో చూడండి


బంగారపు పనివారలు, 14 కారెట్ల 'వన్నెంతో' నగలు చేయటానికి అలవాటుపడినవారుకారు వాళ్లకు చేతకాదు ఇంతకంటే యెక్కువ వన్నెలతో నగలు చేయటం నిషేధించారు కాబట్టి, వాళ్లంతా ఒక్క పెట్టున నిరుద్యోగులయి కూర్చున్నారు మన ఆంధ్రప్రదేశ్‌లోనే 123 వేల బంగారపు పనివారలు నిరుద్యోగులయినారట, అందులో షుమారు ఆరు లక్షలమందికి తిండిగడవటమే కష్టంగా వుందిట హైద్రాబాదు, సికిందరాబాదు నగరాల్లోనే షుమారు పదివేలమందిదాకా యీ నిరుద్యోగ సమస్యను యెదుర్కొంటున్నారు ! ఇలాంటి దారుణమైన పరిస్థితిని, ప్రభుత్వ దృష్టికి తేస్తే, విప్లవాత్మకమైన మార్పు జరిగినప్పుడు కొన్ని యిబ్బందులు తప్పవు అని సమాధానం; పైగా నగలు, ఒక్క బంగారంతోనే చెయ్యాలా ! 9 కారెట్లతోకూడా నగలు చేయటం ప్రభుత్వంవారు గమనిస్తూనే వున్నారు అని పరిహాసవాక్యాలు

ప్రతి పది కుటుంబాల్లోనూ, తొమ్మిది కుటుంబాలవారు, యీ బంగారాన్ని సాంఘిక గౌరవంకోసం, తప్పనిసరయి కొంటున్నారు అనే గణాంకశాఖ లెక్కలు నిజమే కావచ్చు అప్పోసొప్పో చేసి కొన్నా, వాళ్ల దగ్గరే వుండిపోతోంది ! అవసరానికి ఉపయోగపడుతోంది నిరుపయోగంగా వుండిపోవటంలేదే! ఒకవేళ అలా వున్న బంగారాన్ని తీసుకుని, సద్వినియోగం చేయదలచుకున్నా, దానికి తగిన ఉపాయం ఆలోచించి, రాబోయే సాధక బాధకాలను గుర్తించి, ఏ పథకాన్నైనా ప్రవేశపెట్టాలి కాని, యిలాంటి తొందరపాటు నిబంధనవలన వచ్చిపడ్డ సమస్యలను పరిష్కరించట మెట్లా ? పైగా బంగారం మీద, ఏ బ్యాంకుకూడా అప్పు యివ్వకూడదనికూడా శాసించారుట ! దీనివలన బంగారాన్ని దాయటం కొంతవరకు తగ్గిపోవచ్చు, అసలు ప్రభుత్వంవారి యొక్క విధానం అమలుకావటానికి దోహదకారి అవచ్చు, అయినప్పటికీ క్రమక్రమంగా తీసుకోవలసిన చర్యలన్నింటిని అమాంతం ఒక్కసారిగా అమలు చెయ్యాలంటే, చాలా కష్టనష్టాలతో కూడినదే

కమ్యూనిస్టుచైనా దురాక్రమణలో, ఎంత డబ్బైనా, మనకు సరిపోవటంలేదు దేశరక్షణ కోసం ఎన్నికోట్లు సంపాదించినా యింకా తక్కువే అనిపిస్తుంది జాతీయరక్షణనిధికి షుమారు 20 కోట్ల రూపాయలదాకా వసూలయింది వేల తులాల బంగారం ప్రజలు యిచ్చారు ఈ నిధికి బంగారాన్నే యింకా యెక్కువగా యివ్వాలసిన అవసరం యెంతైనా వుంది అయితే ప్రభుత్వంవారి దృష్టి, బంగారంమీదపడి చాలా రోజులయింది ఈ అత్యవసర పరిస్థితి యేర్పడకముందునుంచే, వారు గుళ్లో దేవుళ్లను, దేశంలో నగలను ఓసారి తనిఖీచేసి చూశారు బాగానే వుంది ఉత్తర్వులు జారీచేసేటప్పుడు దాని ఫలితాలేమిటో సూక్ష్మంగా ఆలోచించకపోతే, 'కనకపు సింహాసనమున' పద్యం గుర్తుకు రాకమానదు.

పన్నీరు-కన్నీరు

నందివాడ భీమారావు



జరిగిన కథ

సిరిపాలెంలో సూరపరాజు కరణం సూర్యనారాయణగార్ల కుటుంబాలు ప్రశస్తికెక్కినవి. సూరపరాజు తల్లి లక్ష్మమ్మ. ఆ ఇంట పెద్దదామ్మగా రున్నది, సూర్యనారాయణకి నలుగురు పిల్లలు.

ఊరికి వరదలువచ్చాయి నరసింహంగారూ, వచ్చారు. అంతకుక్రితం కూరపాడులో వేంకటశాస్త్రిగారి కూతురు పెళ్లి మున్సబు సాయంలో జరిగింది. కాని, ఆమె మానభంగమైందనే అవమానంలో ఆత్మహత్య చేసుకుంది. శాస్త్రిగారు మరణించారు ఆయన ఇల్లు తగలడిపోగా, కొడుకు మాయమయ్యాడు. కొత్తగావచ్చి నరసింహం సూరపరాజు మద్దతులో సిరిపాలెంలో బడి పంతులయ్యాడు సూరపరాజు కుమారుని వివాహం కారణంగా సూర్యనారాయణగారికీ ఆయనకు స్పర్థ ఏర్పడుతుంది. సుబ్బారావు కుటుంబం ఆర్థికంగా చితికిపోతుంది. సూరపరాజుగారి మరణానంతరం సుబ్బారావు విశాఖపట్నంలో కాంట్రాక్టు వ్యాపారంలో నష్టపడి ఇంటికి వస్తాడు. తన కుమారుడు సూర్యాన్ని ఎలాగో అలా స్కాలర్‌షిప్‌లు సంపాదించి కాలేజీలో చేర్పిస్తాడు. సూర్యం ప్రేమించిన, కమలకు సూర్యం తండ్రి అంగీకరించనందున వేరొకళ్ళతో వివాహం జరుగుతుంది. డిప్యూటీ కలక్టరు ఉద్యోగం చేస్తున్న సూర్యంకు ఓ జడ్జిగారి కూతురు నళినితో వివాహం జరుగుతుంది

(25) తరువాతలు


ఇంగ్లీషులో "keeping up with Joneses" అని చక్కటి జాతీయం ఉంది. దానికి సరియైన తెలుగు జాతీయం పులిని చూసి నక్క వాతబెట్టుకోడమే. ఈ వాతలు ఒక్కొక్కళ్ళు ఒక్కొక పరిసితులలో పెట్టుకుంటారు. మధుసూదనరావు కాలేజీలో వాతలు పెట్టుకుని తరువాత బైటపడిపోయినందుకు జాలిపడి ఎందుకిలా చేస్తుంటారు మనుష్యులు? అనుకున్న సూర్యం, అప్పటికి తను వాతల స్టేజీలోనే ఉన్నానని ఏమాత్రం అనుకోలేదు. ఇప్పుడు తను పులే; నక్కకాదు. ఇక వాతల ఇర్మేమిటి అని అనుకుంటాడు బహుశా ఈ ప్రశ్న ఉదయిస్తేను. అయితే ఈ పులయినవాడికింకో పులి ఉంటుంది. ఆ పులిని చూసి వాతలు కాకపోతే మరో నరుకులు చేసుకోవాలిసొస్తుంది. నాకున్న ఉద్యోగానికీ, స్థితికీ తగినహోదా—ఇవి అవసరం అనుకుంటాడే గాని మనిషి ఇది తను భరించలేని హోదా, మరోళ్ల మెప్పుకోసం, వాళ్లతో సమానతకోసం మోస్తున్నాననుకోడు.

నళిని భాగ్యవంతుల బిడ్డ. ఆమె కేదైనా కావలిస్తే "ఇప్పుడు ట్రాన్సిస్టరు రేడియో లేనివాళ్లు ఎవళ్లూ లేరు తెలుసా" అనో "200 రూ చీర ఒక్కటేనా ఏమిటి పార్టీలకి నేను రాను బాబూ" అనో అంటుంది. డబ్బు లెక్కలువేయడం ఆమె కెప్పుడూ అలవాటులేదు ఆవిడ కొంతవరకూ పుట్టింటినించి ఆన డబ్బు తెచ్చుకుని వాడుకున్నా, ఎం.ఏ డిగ్రీ హోదా గల ఉద్యోగిగా ఆవిడ కోరికల్ని అప్పుడప్పుడన్నా తీర్చే బాధ్యత సూర్యంమీదుంది. పైగా ఆవిడ "చూడండి; మీకంటే ఏడాది తరువాత చేరాడు రామలింగం వాళ్లింట్లో రేడియోగ్రాముంది" అంటుంది అది చురుక్కుమని అంటుతుంది సూర్యానికి. ఆవకింక తక్కువతనంలేదు. తను గొప్పవాడు. ఉన్నత స్థితిమంతుడు అందుకని ఎవరికన్నా తను తక్కువగా కనబడకూడదు

ఈ విధంగా ఉంది వాళ్ల సంసారం. డబ్బు లెక్కలేని భార్య, తిరగబడిన భావంతో, తన ఉన్నతితో తననే నమ్మించుకునేందుకు ప్రయత్నంలో ఖర్చుకు వెనుదియ్యని భర్త. ఎక్కువైనని ఖర్చులయ్యేది. ఆ అల్సేషియన్ కుక్కకే అయ్యేది రోజూ రెండు రూపాయల తిండి.

ఈ మధ్యలో ఒకసారి ఇంటికెళ్లాడు సూర్యం భార్యని పుట్టింటిలో ఒదిలిపెట్టి. అక్కడ వాళ్ళు నానా అవస్థపడుతున్నారు. తండ్రి పెద్దవాడవుతున్నాడు. రాఘవుడు డిగ్రీ కోర్సులో కొచ్చాడు. చెల్లెలి పెళ్లిచెయ్యాలి. తిరిగి, సంబంధం కుదిర్చే వాళ్ళు లేరు. తను ఈ మధ్యన డబ్బు సరిగ్గా పంపించడంలేదు. నెలనెలా, పంపించడం మానేశాడు. అందుకని వాళ్ల పరిస్థితులు మళ్లీ పూర్వం రోజుల్లో ఉన్నాయి. సుబ్బారావు "వాడి కేమో, వాడి హోదాకి తగిన ఖర్చులుంటాయి; వాడుమాత్రం ఏం చేయగలడు" అంటాడు.

52—వ పేజీ చూడండి



గంగబా మొబ్లిక్కై పాడావిడిగా రూములో పడ్డవాడినల్లా ఎదురుగా వున్న దృశ్యాన్ని చూసి ఆశ్చర్యపోయాను.

అదేమిటంటారా ? మా సన్యాసిరావు లేడూ ముక్కు పొడుగ్గా ముఖం కోలగా, చర్మం ఎర్రగా, జుట్టు వంకీలుగా, శరీరం బరువుగా ఉండేవాడు, కెమిస్ట్రీ పుస్తకం తల్ క్రిందులుగా పట్టుకు చదివేస్తున్నాడు. అసలు వాడు ఎన్నో ఇక్కట్లు పరంపరలుగా వస్తేగాని పుస్తకం ముట్టడు. అలాంటి వాడీ రోజున పుస్తకం ముట్టాడంటే ఏదో ఇక్కట్టు కలిగిందన్నమాటే, సహజంగా వాడికి తరచు వచ్చే కష్టాలేమి టంటారా ? నల్ బండ్ అవ్వటం, అవసరంగా ఉన్నప్పుడు అయ్యర్ కాఫీ కొట్టు మూసెయ్యటం, నగరంలో కొత్త సినిమాలు (వాడు చూడనివి) లేకపోవటం ఇత్యాదులు చాలా ఉన్నాయ్—

అయితే ఈవ్వేళరోజున వాడినకలిగిన కష్టం ఏమిటో తెలుసుకుని నాలుగు ఆనునయ వాక్యాలు పలుకుదామని కెమిస్ట్రీ బుక్ లాంచి, ముఖం నా ప్రక్కకు త్రిప్పుకుని—

"చిట్టి నాయనా ! ఎందుకు విచారిస్తావ్— కష్టాలు మానవులకు కాక మానులకు వస్తాయా— నువ్వు రామాయణ మహాభారతం చదివావో లేదో (నేనూ చదవలేదులెండి) అందులో మహా గొప్పగొప్ప వాళ్ళయిన నలుడూ, హరిశ్చంద్రుడు మొదలైన మహారాజులకే కష్టాలు తప్పలేదు, సీతకు రాముడేమవుతాడో తెలియదుగాని ఒకళ్ళకోసం ఒకళ్ళు ఎన్నన్ని బాధలు పడ్డారో నీకేం తెలుసు గనుక. నేను చూసేను గనుక (సినిమాలో) నాకు తెలుసు— అలాంటివాళ్ళకే ఇక్కట్లు తప్పనప్పుడు ఇక మనం ఏ పాటివాళ్ళం' అన్నాను. ఇంత పెద్ద డైలాగు చెప్పినా వాడిలో మార్పు కానరాలేదు.

"చెప్పు వెర్రినాన్నా ! నీ కొచ్చిన ఇక్కట్లు నే తీరుస్తాగా చెప్పు. ఇంట్లో నల్ బండ్ అయిందా ?"

"ఉహూ."

"కొత్త సినిమా ఏదీ లేదా ?"

"ఉహూ."

"మరి నా తలకాయ్! నీ కొచ్చిన ఇక్కట్టేమిట్రా" అన్నాను కొంచెం చిరాగ్గా.

"ఆ సరోజ లేదూ !"

"ఏ సరోజ !"

"ఫూల్ అండ్ హాస్, (అనగా వెధవన్నరా అని అర్థం) మన క్లాసుదేనని మొన్న చూపించలేదూ!" అన్నాడు.

అసలు అమ్మాయిలంటే గిట్టని ఈ సన్యాసిరావుగాడు అమ్మాయిల గురించి మాట్లాడగానే, ఇదేదో మిస్టరీలాగుందే అని కుర్చీ దగ్గరగా లాక్కొని "చెప్పరా" అన్నాను.

"నేను చెప్పను."

"బాబ్బాబు, హో డిటెక్టివ్ నవల చదివినంత పుణ్యం ఉంటుంది చెప్పరా బాబూ" అన్నాను గడ్డం పట్టుకుని బ్రతిమాలుతూ.

"అదేం ...." అని మళ్ళీ ఆపేశాడు.

"ఊఁ ! వెంటబడ్డావా ? బాడీగార్డ్ అందా ? వెంప పగలగొట్టిందా ?"

"అందుకే నిన్ను వెధవన్న రన్నాను."

వీడితో ఒక చావుగాదు "పోనీ ఏమైందో చెప్పు."

"ఆ అమ్మాయే నా వెంట బడింది. నిజంగానా గుండె దడ పట్టుకుందంటే నమ్ము."

నేను వింటున్నదీ, కంటున్నదీ కలేమో అనుకుని ఎందుకైనా మంచిదని ఒకసారి గిల్లుకు చూసుకున్నాను. ఎందుకంటారా. ఈ రోజుల్లో అమ్మాయిల వెనుక అబ్బాయిలు పడి నానాతిట్లు తిట్లు పడుతున్నప్పుడు వీడి వెనుక నిప్పులాంటిదనుకునే సరోజాదేవి పడిందంటే నమ్మవలసిందిగా అట్టే అనిపించలేదు.

"అసలేం జరిగిందో వివరంగా చెప్పు" అన్నాను.

"నువ్వు క్లాసు వదిలి సినిమాకు చెక్కగానే, తరువాత అవర్ క్లాసు 'లెక్చరర్ రానందున కాన్సిల్' అని అధికారవార్త ప్రకటించారు. కొంచెం లేటుగా బయలుదేరి కాలేజీ వొదిలి రోడ్‌మీద పడేసరికి ఆ దేవి నా వెంట చేరింది. తన దారిన తాను పోతుందనుకున్నాను. కానీ అలా జరుగలేదు. నేను ఎలా వెళితే అలాగ, ఎంత వేగంతో నడిస్తే, అంత వేగంతో అనుసరిస్తోంది. అప్పుడీ విషయం ఛాయామాత్రంగా అర్థమై, గుండె దడపట్టి, శరీరం వొణుకుపట్టిం దనుకో. ఎవరైనా వస్తే

కాపాడతారనే ఆశతో గట్టిగా గావుకేక వేయబోయాను. కాని నోరు పెగల్లేదు. ఇక నన్ను ఈ బారినుండి కాపాడేవారే లేరా, ప్రపంచం గొడ్డుపోయిందా, న్యాయం ధర్మం నశించిందా ఇక అవసాన్ధవుడైన ఆ భగవంతుడే దిక్కనుకుని కళ్ళు తెరుచుకుని పడిచి పడిచి చిట్టచివరకు మన రూమ్‌లో పడ్డాను ఎలాగో" అన్నాడు నగురుస్తూ.

ఇదెక్కడి కర్మరా నాయనా అనుకుని కుర్చీలో కూలబడ్డాను.

"ఐతే ఏమంటావ్" అడిగాను.

"తక్షణ కర్తవ్యం ఆలోచించాలి."

"బుద్ధిగా ఆ అమ్మాయిని ప్రేమించు."

"అసలు ప్రేమంటేనే నాకు గిట్టదు, అసహ్యం, రోకు ....."

"పోనీ పెళ్లి చేసుకోరాదూ."

"అమ్మ బాబోయ్. అంతపనే, మా బాబు తన్ని తగలేస్తాడు" అన్నాడు ఒక్కసారి కుర్చీలోంచి లేచి క్రిందపడి.

* * *

అప్పుడే లోకల్ పోస్టులో వచ్చిన కవరు అందుకుని బుట్టలోంచి పామును తీస్తున్న వాడిలా భయపడుతూ కవరులోపల ఉన్న సరుకును బయట తీసినవాడల్లా చూస్తూనే కొయ్యబారిపోయాడు. కాసిని నీళ్ళు తెచ్చి వాడి మొహానికి కొట్టి, చేతిలో కవరు లాక్కున్నాను.

అది సరోజాదేవి వ్రాసిన ప్రణయలేఖ.

"మై డియర్ సన్యాసిరావుగారూ!

నిన్న మీవెంట ఎందుకు పడ్డానో ఈపాటికి తెలిసే ఉంటుంది. దారిలో ఎన్నో విషయాలు చెప్పాలనుకున్నాను. మీ వ్యవహారం చూసి చెప్పలేకపోయాను. ఇక అసలు విషయానికి వస్తున్నా వినండి.

మిమ్మల్ని ఈ నాలుగు సంవత్సరాల నుంచి స్టడీ చేస్తున్నా. అమావాస్యకు పౌర్ణానికి కాలేజీకి వస్తున్నా, క్లాసులో వెనుక బెంచీలో కూర్చుని హాయిగా కలవరిస్తూ నిద్రపోతున్నా, అసలు లెక్చరర్స్ (ఒక్క ప్రిన్సిపాల్ అంటే తప్ప) అంటే కాస్తయినా భయమూ, భక్తీ లేకపోయినా, మీరంటే నాకు ఎంతో ఇష్టం. మీరు కాలేజీకి వచ్చినప్పుడు పడే యిబ్బందులు ఏమిటంటే, లెక్చరర్ ఎవరో తెలీకపోవటం, తెలిసినా, ఒకవేళ పాఠం విన్నా, ఆయన చెబుతున్నది, ఫిజిక్సో, కెమిస్ట్రీయో తెలియకపోవటం .... ఇత్యాదులు అని వూహించాను.

ఇన్ని సద్గుణాలుండబట్టే మిమ్మల్ని అమాంతంగా ప్రేమించేశాను. గనుక గప్‌చిప్‌గా పెళ్లి చేసుకుందాం. ఏమంటారు?

ఎంతైనా ఆడదాన్ని గనక నేనే సాహసం చేయవలసి వచ్చింది మరి.

ఇట్లు, మీ
సరోజాదేవి."

ఇదంతా విని వాడి ముఖం కందగడ్డలా అయిపోయింది. బోలెడంత కోపం వచ్చింది. నా చేతిలోంచి బలవంతంగా ఉత్తరాన్ని లాక్కొని కాలేజీకి పరుగెత్తాడు.

* * *

ప్రిన్సిపాల్ రూమ్‌లోకి అడుగు పెట్టేసరికి, టేబిల్‌కు చెరోప్రక్కా ఎదురుబదురుగా నిలుచున్నారు.

"ఏమమ్మా సరోజాదేవి, ఈ ఉత్తరం నువ్వు వ్రాసిందేనా?" అడిగారు ప్రిన్సిపాల్.

"నేనేనండీ" తలను వంచుకోకుండా సమాధానం యిచ్చింది.

"ఇలాంటి క్రమశిక్షణారహితమైన పనులు చేయకూడదని తెలీదా?"

"తెలుసండీ."

"మరి తెలిసుండీ ఎందుకు వ్రాశావ్."

"వ్రాయాలనే నండి."

ఆ దెబ్బతో ప్రిన్సిపాల్‌గారికి విజయవాడ ప్లాట్ ఫారమంత కోపం వొచ్చింది.

"నీకు బొత్తిగా క్రమశిక్షణ లేదు. నిన్ను డిస్మిస్ చేస్తున్నాను."

"చాల థాంక్సండీ, నేనే మానెయ్యా లనుకుంటున్నాను."

"ఈ విషయం మీ పేరెంట్స్‌కి రిపోర్టు చేస్తాను."



"మెనీ మెనీ థాంక్స్! నాకు శ్రమ తగ్గించినవారవుతారు."

"గెటవుట్" అన్నారు హాలు అదిరిపోయేలా.

"నేనే వెళ్లిపోవా లనుకుంటున్నాను." "ఉండమన్నా ఉండను" అంటూ వెళ్లిపోయింది.

"పెంకి డానిట్" అన్నారు, కళ్లజోడు తీసి తుడుచుకుంటూ.

"వెళ్లవోయ్ సన్యాసిరావ్! ఈలాంటివి మళ్లీ రాకుండా చూడు."

"నేనేం చెయ్యనండి, నా తప్పేం లేదుగా" పైకి అని, "అక్కడికీ ఇలాంటి గొడవ లొస్తాయని కాలేజీకి అట్టే రాను" అనబోయి నాలిక్కరుచుకున్నాడు.

మెట్లుదిగి క్రిందికి వెళుతుంటే వరాండాలో నిలుచుంది సరోజాదేవి.

"ఏమండీ సన్యాసిరావుగారూ. ఇంతతోనే మిమ్మల్ని వొదిలేశా ననుకోకండి" అంటూ చరచరా నడిచి వెళ్లిపోయింది.

పరీక్ష లయిపోయాయ్. మా సన్యాసిగాడు అప్పర్ బుక్‌లు ఖాళీగా వదిలెయ్యట మెందుకని, ఏ సినిమా స్టోరీయో, శవసాహిత్య తాలూకూ నవలల్లో పాంతకు డెవరో రాసి వచ్చి "బాగానే వ్రాశావండీ, ఫరవాలేదు. పాసు మార్కులు మట్టుకు వస్తాయ్, చాం తెలిగ్గా యిచ్చాడు పేపరు, అనుకున్న వన్నీ తగిలాయ్ నుమండీ" అనేవా డెవరైనా అడిగితే.

ఆఖరురోజున పేపరు వ్రాసి ఇంటి కొచ్చేసరికి సన్యాసిగాడికి ఇంటిదగ్గరనుంచి ఉత్తరం వొచ్చి పడింది. అందు ఏముందంటే "ఒరేయ్ సన్యాసిరావ్! ఫలానా తారీఖు నీకు పెళ్లి చేయటానికి నిశ్చయించాను. కాబట్టి నీ స్నేహితులందర్నీ రమ్మని చెప్పి వెంటనే బయలుదేరు" అని ఉంది.

"ఒరేయ్ ఇలాంటి పెళ్లి నా కిష్టంలేదు. కనీసం పెళ్లికూతుర్ని చూసుకొనే అవకాశం కూడ ఇవ్వలేదు" అంటాడనుకున్నాను. కాని అలాంటిదేమీ జరగలేదు. బుద్ధిమంతుడులా తల వంచుకుని సిగ్గుపడుతూ ఆ రాత్రికి రాత్రే బండెక్కేశాడు.

* * *

విడిది అంతా కళకళ లాడుతోంది. మిత్రులంతా పేకాట వేశారు. సన్యాసిరావ్ పెళ్లికొడుకై నిండుగా కుర్చీలో కూర్చున్నాడు.

అంతలో కొందరికి పెళ్లికూతుర్ని చూసి వద్దామని బుద్ధి పుట్టింది. కానీ ఇప్పు డామె, ఆ వైకుంఠ నగరిలో, ఆ మేడలో, ఆమూల గదియందు, ముహూర్తానికి నాలుగు గంటల ముందు మంచే మేకప్ ప్రారంభించిందని, దర్శనం కావటం దుర్లభమని ఎవరో అనటంచేత ఆ కార్యక్రమం ఆగిపోయింది.

మేము పేకాటలో పడి కొట్టుకుంటూ ఉండగా

46-వ పేజీ చూడండి

వనితాలోకం


శారద

'ఎప్పుడూ ఎవరైనా ఏమైనా అనుకుంటా రేమో అనుకునేవాడు జీవితంలో సుఖపడలేడ' ని ఒక ప్రఖ్యాత రచయిత తన సుప్రసిద్ధ నవలలో అంటారు. ఈ వాక్యములో ఎంతో సత్యమున్నది. మానవుడు సంఘజీవి గనుక ఒంటరిగా ఉండ లేడు. అటువంటప్పుడు పదిమందితో పరిచయ ముండి తీరుతుంది. వారిలో రకరకాల మన స్తత్వాలు గలవారుంటారు. కొందరు 'నొప్పించక తానొవ్వక' అనే పద్ధతిగా ఉంటారు. ఇటువంటి వారితో చిక్కు లేదు. ఎటొచ్చి తమ అలవాట్ల చేతనో, అనాగరికత వల్లనో మనను నొప్పించే వారితోనే వస్తుంది బాధ.

కొంతమంది ఎవరు ఏమనుకుంటే మనకే మనుకుంటే, మరి కొందరు ఎవరు ఏమను కుంటారో అని భయపడుతారు. ఈ ఏమను కుంటారో అనేది ఒకొకసారి అనేక కష్ట నష్టా లకు దారితీస్తుంది. అలా అనుకొని తను అమూల్య కాలాన్ని, అవకాశాల్ని పోగొట్టుకోవలసివస్తుంది కూడా. ఏదో మంచి పుస్తకము చదువుకుంటు న్నప్పుడు ప్రక్కఇంటి పిన్నిగారు వచ్చి ముచ్చ ట్లాడటంవల్లనో, ఏదో ముఖ్యమైన పని ఉన్న ప్పుడు స్నేహితులు వచ్చి సినిమాకు వెళ్దామనటం చేతనో అమూల్య కాలాన్ని వృథాచేయవలసి వస్తుంది. అటువంటి సమయము వేరుగా ఉంటుంది. కాని వాళ్ళ ఏమనుకుంటారో నని సరే ననవలసివస్తుంది.

చక్కగా అలంకరించుకొని బయటకు వెళ్తే 'సినిమాతార' లాగా తయారయిందే అనుకుంటా రేమోనని భయం నా మిత్రురాలికి. అందుకని ఎన్ని రకాల చీరలున్నా, అతి సాధరణమైన వస్త్రాలు ధరించి బయటకు వెళ్తుంది ఆమె. కాని ఆమెను చూచిన చాలమంది 'ఎంత డబ్బు ఉన్నా, ఆ అమ్మాయి అంత సామాన్యంగా ఉంటుం దేం ?' అనుకునేవారు. మొత్తానికి అను కోవటం మాత్రం మానలేదు.

ఇంక కొంతమంది ఉంటారు. వారికి యింటికి వచ్చిన దగ్గరనుంచి బల్లమీదనున్న పుస్తకాలు సవ రించటం అలవాటు. పుస్తకాలన్నీ జాగ్రత్తగా పరిశీలించి దానిలో నాలుగైదు మంచివి తీసి చేతిలో పట్టుకొని గాని చెప్పరు—'వీటిని చదివి పంపిస్తానండీ' అని. ఆ మాట వినేటప్పటికి ఇక చెప్పేదేముంది ? ముందుగానే తెలుసు అవి తిరిగి



సురక్షితంగా రావటం అసంభవమని. 'పుస్తకం వనితా విత్తం పరహస్తం గతం గతం' అనే శ్లోకం జ్ఞాపకంవస్తుంది. కాని, ఇవ్వను అని ఎలా చెప్పటం? అలా సూటిగా చెప్తే 'ఏమను కుంటారో' నని భయమాయె. అందుచేత వారి దయా, మన ప్రాప్తం అనుకొని యివ్వక తప్పదు.

మరొక రకం మనుష్యులు మరీ నిర్దాక్షిణ్యంగా ప్రవర్తిస్తారు. ఒకసారి నేను బజారుకి వెళ్లి నా కెంతో యిష్టమైన పుస్తకాన్ని కొనుక్కొని వస్తున్నాను. ఆ పుస్తకం చదవాలని నే నెంత కాలమునుండో అనుకుంటున్నాను. చివరకు ఆరోజు కొనటం పడింది. సరే, వస్తుంటే దారిలో ఒక స్నేహితురాలు కనబడింది. కుశల ప్రశ్నల తరువాత, నా చేతిలో పుస్తకం చూచి చదివి పంపిస్తానని తీసుకొంది. ఆమె చొరవకి నేను ఆశ్చర్య పోయాను. అది క్రొత్త పుస్తకం. ఇంకా సరిగా చూడనైనా లేదు. అప్పుడే యివ్వటము ఎలా? నాకు చాలా కష్టమనిపించి అక్కడికీ అన్నాను— 'ఇప్పుడే కొన్నాను. చదివిన తరువాత ఇస్తాన'ని. కాని ఆమె నా మాట ఆలకిస్తేనా? 'లేదు; నేను చదివి సాయంకాలానికే పంపుతాను' అని నడక సాగించింది. భగవాన్! ఏమి చేయాలి? గట్టిగా యివ్వనంటే ఆమె ఏమనుకుంటుందో? అసలే నాకు మొహమాట మెక్కువ. ఇక చేసేదిలేక ఇల్లు చేరుకున్నాను నిరుత్సాహంగా. సాయంకాల మెప్పు డవుతుందా, నా పుస్తక మెప్పుడు వస్తుందా అని కాచుక్కూర్చున్నాను. సాయంకాలానికి ఆమె నామీద దయతలచి వాళ్ల చెల్లెలిచేత కబురు చేసింది; ఏమనంటే 'నీ పుస్తకం మా ప్రక్క యింటివా రింటికి 'పేరంటానికి' వెళ్లింది; రెండు రోజుల్లో తప్పక పంపుతానని. ఆశ హరించిపోగా ఆ రెండు రోజులూ ఎలాగో ఓపికపట్టాను. మూడోరోజు ఆమె వచ్చి నాకు చెప్పిన దేమంటే 'అయ్యో! ఏమి అనుకోకోయ్. మా ప్రక్కింటి మీనాక్షి కొడుకు తెలియక పుస్తకాన్ని చించి కాగితం—పడవలు చేసి నీళ్లల్లో వదేసి ఆడుకున్నా డట.' అని. చూడండి మర్యాద! ఆ మాట వింటే నేను ఏమనుకుంటానోనని ఆమెకు అనిపించలేదు కాబోలు. కాని నేను యివ్వకపోతే ఏమను కుంటారో—ఏమనుకుంటారోనని నా కతి ప్రియ మైన పుస్తకాన్నే పోగొట్టుకున్నాను.

'ఏమనుకుంటారో' అంటే జ్ఞాపక మొచ్చింది. ఆమధ్య మా అత్తయ్యగా రింటికి వెళ్లాను. ఆమెకు పాపం సుస్తీగా ఉన్నట్లుంది. కాని [illegible] చేసుకుని ఎక్కడికో బయలుదేరుతోంది. నేను ఆమెను పలకరించి ఆమెకంతగా ఆరోగ్యం బాగా లేనప్పుడు వెళ్లకపోతే నేం? అన్నాను. ఆమె వెంటనే 'అయ్యో! అదేమిటే అలాగంటావు! పాపం! సుభద్రమ్మగా రంతగా వచ్చి పిలిస్తే వెళ్లకపోతే ఏమనుకుంటారు? చెప్పు' అన్నది. సరే! ఇక నేను చెప్పి లాభం లేదనుకున్నాను. ఏదో అను కుంటారే గాని ఆరోగ్యం బాగా లేదనుకోరన్నమాట!

కొందరు డబ్బు అప్పు అడుగుతారు. లేదంటే ఏమనుకుంటారోనని ఎలాగో యిస్తే, తీరా ఎంత కాలానికీ తిరిగి యివ్వరు. పోనీ అడుగుదా మను కుంటే ఏమనుకుంటారో నని అనుమానం. చివరకు అడిగితే 'నీ డబ్బు ఎక్కడికీ పోదులే. ఒకరోజు వెనుక ముందు. అంతే' అంటారు. ఆమాటంటే యిచ్చినవారు ఏమనుకుంటారోననిపించదువారికి.

మరికొందరు ఏదో పనిమీదనో లేక తీర్థ యాత్రలకనో కుటుంబసమేతంగా బయలుదేరి వచ్చి బంధువుల యింట్లో మకాంవేస్తారు. ఒకరు—యిద్దరయితే ఏదో రెండు రోజు లయితే ఎవరైనా భరించగలరు గాని ఓ పది మందిని పది రోజులపాటు సామాన్య కుటుంబీ కుడు భరించగలడా? చెప్పండి. ఏమైనా అంటే ఏమనుకుంటారో నని భయం. అసలు ఆ వచ్చే వారికే తెలియాలి ఆ విషయం. ఇంతమందిమి వెళ్తే వాళ్లేమనుకుంటారో అనుంటే యీ అవస్థ ఎవరికీ ఉండదు.

ఒకే యింట్లో రెండు మూడు భాగాలలో అద్దె కుండేవా రుంటారు—కొందరు. ఒక భాగంలో వారు అవతల వారి విషయమే గమనించకుండా పెద్దగా మాట్లాడుతూంటారు. ఇక ఆ ముచ్చట్ల కంతు ఉండదు. ఈ భాగంలో చదువుకునే పిల్ల లుంటారు. వారి చదువుకి భంగం వాటిల్లుతుందేమోననే భావం వారికి కలుగదు. పోనీ చెబుదామంటే ఏమనుకుంటారో నని పిల్లలు మెదలకుండా కూర్చుంటారు. కాని అలా ఎంత కాలమని ఓర్పు వహించగలరు?

ఇలా చెప్పాలంటే అనేక ఉదాహరణ లుంటాయి. కాని ఎవరికి వారు యితరులను నొప్పించకుండా ప్రవర్తించటం నేర్చుకోవాలి. అంతే కాని ఇతరుల అవసరాలను గుర్తించకుండా ఉన్నప్పుడు ఎవరు ఏమనుకున్నా నిర్మొహమాటంగా సమాధానం చెప్పకతప్పదు. ★

అందాలకు చిట్కాలు - 3

చర్మసౌందర్యం

1. ఒక చదరపు అంగుళం చర్మంలో ముప్ఫయ్ లక్షల కణాలకు పైగా ఉంటాయిట.

2. అంతేకాక ఒక గజంపైన రక్తనాళాలూ, సుమారు నాలుగు గజాల నరాలు కూడా ఉంటాయిట.

3. చర్మం మన దేహంలో ఉష్ణోగ్రతస్థితిలో ఎక్కువ మార్పులు రాకుండా కాపాడుతుంది. (ఊపిరి తీస్తుంది కూడా!)

సాంకేతిక వివరాలు చాలు—కొన్ని చిట్కాలు చెప్తాము!

పరిశుభ్రత

ప్రతిరోజూ చర్మాన్ని శుభ్రం చెయ్యటం మొదటి చిట్కా (ఇదొక పెద్ద చిట్కాగా కనిపించకపోయినా!) రోజుకి మూడుసార్లయినా చర్మం శుభ్రం చెయ్యాలి. అంటే పొద్దున, మధ్యాహ్నం, రాత్రి పడుకోబోయే ముందు.

ఈ ఆధునిక యుగంలో వాడే సౌందర్య సాధనలు—ఫవుండేషన్‌ల వంటివి—చర్మంలో ఇంకుకుపోయి కడగటానికి కొంచెం కష్టంగా ఉంటాయి. సబ్బు శుభ్రం చెయ్యటానికి మంచి పరికరమే అయినప్పటికీ కొన్ని సమయాలలో అంతకన్నా 'బలం' కల వస్తువులు వాడాలిసి వస్తుంది. 'క్లీన్‌సింగ్ లోషన్' లు (Cleansing lotions) వాడేవారు కొందరు. వీటిలో నూనె పదార్థాలు చర్మంలోని చిన్న రంధ్రాలలోనికి ఇంకిన మయిల పదార్థాలను తీసివేస్తాయి. అందుకనే నూనె రాసుకుని పలుగు పెట్టుకోవటం మంచి దంటారు. కాని 'బలం' కల వస్తువు అంటే బట్టలుతికే సబ్బు, అని అర్థంకాదు!

నిద్రకి ఉపక్రమించే ముందు చర్మం పరిశుభ్రంగా ఉంచటం చాలా అవసరం. ముఖం మీద వాలిన దుమ్ము పూర్తిగా తొలగించకపోతే మర్నాడు పొద్దున 'మేకప్' సరిగ్గా రాదు.

పొడిగా ఉండే చర్మం

ఇటువంటి చర్మంమీద ముడతలు తొందరగా కనిపిస్తాయి. ఈరకం చర్మానికి 'క్రీమ్'లు అధికంగా వాడాలి. పడుకోబోయేముందు క్రీమ్ రాసుకుని తెల్లవారగానే తీసివేయవచ్చు.

జిడ్డుకారే చర్మం

నిజానికి ఇటువంటి చర్మమే ఆరోగ్యవంతమయినదన్నా ఫరవాలేదు చిన్నవయస్సులోనే ముడతలు పడవు. కాని 'సౌందర్యపోషణ' మాత్రం తప్పదు

ఆహారం :—నూనె ఓడే చర్మం కలవారు ఆహారం విషయంలో జాగ్రత్తగా ఉండాలి. తీపి పదార్థాలు తగ్గించాలి. కాయగూరలు ఎక్కువగా తినటం మంచిది!

సబ్బు, వేడినీరు బాగా ఉపయోగించాలి. ఫవుండేషన్ మార్చినప్పుడు చాలా జాగ్రత్తగా పాతదంతా తీసేసిన తర్వాతనే కొత్తది పట్టించాలి. (కొన్ని పుస్తకాలలో వీపుమీద చర్మం శుభ్రంగా లేకపోతే ముఖంమీద నూనె కారుతుందని వ్రాస్తున్నారు! ఇది ఎంత వరకూ నిజమో చెప్పటం కష్టం!!)


ముఖంమీద మేకప్ వాడేప్పుడు కంఠ భాగాలను మరచిపోకండి!

మొటిమలకు ఎన్నో మందులు తయారు చేస్తున్నారు కాని ఏ ఒకటీ పూర్తిగా గుణం ఇస్తుందని చెప్పలేము. మొటిమలు ఒక రకమయిన చర్మవ్యాధి. అయితే ఇవి మానసికమయిన ఆందోళనలకు లోనయ్యేవారికి తొందరగా వస్తాయట. పళ్లజబ్బు లుండేవారికి మొటిమలు ఎక్కువగా ఉంటాయని వింటాము! మొటిమలను పలిపివెయ్యటం చాలా ప్రమాదకరమయిన పని.

(విదేశాలలో కొన్ని సబ్బులకి గరకుగా ఉండే పదార్థాలు చేరుస్తారు. ఇవి బాగా పనిచేస్తాయని ప్రతీతి. అందుచేతనే సున్నిపిండి వాడుక మంచిదేమో!)

—వై రా బి. ★


క్రీం తో
ముఖాన్ని
పరిశుభ్రం
'హేజ్‌లైన్'
కోల్డ్
క్రీం
అతి నున్నని, అతి మెత్తని చర్మంకోసం !
'హేజ్‌లైన్' కోల్డ్ క్రీం, మీ చర్మానికి అతి సున్నితమైన సౌందర్య సాధనం. మీ కంటికి కనపడని మురికిని సహితం ఇది తొలిగించి వేస్తుంది...బయట పడడానికి ముందే మొటిమలూ మొదలైన వాటిని ఆపి వేస్తుంది. 'హేజ్‌లైన్' కోల్డ్ క్రీంలోగల నూనెలు. మీ చర్మాన్ని దిట్టంగానూ, యవ్వనంగానూ వుంచి, మీ శరీర ఛాయను కాంతి వంతంగా చేస్తాయి. మెత్తగా, నున్నగా కాంతివంతంగా వుండే చర్మంకోసం, ప్రతిరోజూ రాత్రి మీ మొఖాన్ని 'హేజ్‌లైన్' కోల్డ్ క్రీంతో పరిశుభ్రంచేసుకోనండి. ప్రతిఉదయం మొఖం కడుక్కొన్నాక, "'హేజ్‌లైన్' స్నో" రాసుకోనండి—దీని మీద పౌడరు బాగా అద్దడమేగాక, మీ చర్మానికి రక్షణ కూడా సమకూర్చుతుంది.
బర్రోస్ వెల్‌కం ఉత్పత్తి



సవరించుకోవలసిన కొన్ని లోపాలు

మాకు తెలిసినవాళ్ళ ఇంట్లో వాళ్ళ పెద్ద బ్బాయిగారికి మొదటిసారి ఆడపిల్ల కలగగానే అందరూ ఏదో పెద్ద లోపము జరిగిపోయినట్లుగా యింటిలో బాధపడ్డారు. ఆడపిల్లలు కూడ యిప్పుడు మగవారితో సమానముగానే యున్నారు. మా వీధిలో ఒకావిడకి ఆరుగురు అమ్మాయిలు; అబ్బాయిలు లేరు. కాని వారికి తండ్రి పోయినా, సోదరులు లేని లోటు కనబడకుండా అమ్మాయిలు అందరూ చక్కగా ఉద్యోగాలు చేస్తూ ఇంటిలో ఏవిధమైన లోపము లేకుండా అంతా శ్రద్ధగా జరుపుకొంటు న్నారు. అటువంటివారు చాలమంది ఉన్నారు. మనలో చాలమందికి ఆడపిల్ల అవగానే దిగులు. అటువంటివారు మారినప్పుడే సమాజములో వికాసము కలుగుతుంది.

ఎస్. అహల్యాబాయి (విశాఖపట్నణము)

* * *

వనితాలోకంలో మనవారి వ్యాసాలు చదువు తుంటే మనను మనమే కించపరచుకున్నట్లు ఉన్నది. ఎందుకంటే 14—12—62 సంచిక లో సోదరి ఎస్. సరోజ వ్రాసిన "సవరించు కోవలసిన లోపాలు" వ్యాసములో పురుషులకు వా రందివ్వబోయే సలహా చూస్తుంటే, మనకు మనమే స్వార్థానికి పోయి పురుషులను అవమానపరచుట కాదా ! ఈ వ్యాసము వా రెంత పక్షపాతముతో వ్రాశారో చదువుతుంటే మనకే అర్థమవుతుంది. "ఆడపిల్ల లేకపోతే కాలచక్రము దొర్లదన్న విష యము ఎవ్వరూ గ్రహించలేరు" అని వారు పేర్కొన్నారు. బహుశా వారికి సృష్టి—జ్ఞానము లేనట్లున్నది. ముగింపులో వా రిచ్చే భావాలతో మేమే కాదు; మనలో చాలామంది ఏకీభవించలేరని అను కుంటాము. పురుషులపై ద్వేషముతో వా రిచ్చిన ఉదాహరణలు సమంజసంగా ఉన్నప్పటికీ, అటువంటి లోపములు మనలో కూడా నిత్యము ఎందరిలోనో చూస్తూ ఉంటాము. మరొక్క సంగతి : ఇదే సంచికలో వనితావాణిలో ఒక డాక్టరుగారి చిన్న మ్మాయి బి. ఎస్‌సి (చెన్నూరు)గారు, "చదువుకొన్న వారికేనా గర్వము" రచయిత్రి బి. ఏ. గర్వముగా తనకు తానే పరిచయము చేసుకున్నారని విమర్శిస్తూ తాను 'ఇన్‌డైరెక్టు'గా పరిచయము (సగర్వముగా) చేసుకొన్నారు. ఇది మన వనితాలోకానికి అవమా నము కాదా !

వడాల వైదేహి ఎం. బి. బి. యస్,
లోక్కం ప్రమూన ఎం. ఎస్‌సి. (కటక్)

"ఇంటివారి పోరు"

18—1—63 ఆంధ్ర సచిత్ర వారపత్రిక లోని హైమగారు వ్రాసిన "ఇంటివారి పోరు" అనే వ్యాసం నాకు బాగా నచ్చింది. ఆవిడ స్నేహితురాలి ఇంటివారిలాంటి వాళ్ళు ఎక్కడో గాని ఉండరేమో. సుశీలగారు ఇంటివాళ్ళతో బాధపడ్తుంటే, మేము ఇంటివాళ్ళు పెట్టిన తోటవాడితో నానా బాధలుపడు తున్నాము. వాడేదంటే ఇంటివాళ్ళు సరే నంటారు. అంచేత ఇల్లంతా వాడిదే అనుకుంటాము. ఇంటి చుట్టూ చిన్నచిన్న మొక్కలేవో వేశాడు. మొక్కల కన్నా పెద్దపెద్ద ముళ్ళ కంచెలతో వాటిచుట్టూ కట్టాడు. ఆ ముళ్ళవల్ల మేము పడే బాధ ఇంత అంత గాదు. ప్రతిరోజూ ఉతికిన బట్టలని దొడ్లో ఒక తాడు కట్టుకుని ఆరేసుకోకూడదు. అలా ఆరేసు కుంటే, చెట్లకి ఎండతగల దంటాడు. అందుకని ప్రతిరోజూ రెండంతస్తుల మేడనెక్కి డాబాపైకి పోయి ఆరేసుకుంటాము.

ఇలాగ ప్రతివాళ్ళు అద్దె ఇంట్లోఉండి బాధ పడుతూ ఉంటారు.

హైమగారు వ్రాసిన "ఇంటివారి పోరు" చదివి ప్రతి ఇంటివాళ్ళు మంచిగ నడుచుకుంటారని ఆశిస్తున్నాను.

పండూరి "మాల" (మద్రాసు)

* * *

"ఇంటివారి పోరు ఇంతింత కాదయా" చాలా చక్కగా చెప్పారు "హైమ" గారు. కొందరు ఇళ్ళు గల ఆసాములు వారి మతానికీ, వారి కులానికీ చెందినవారికి మాత్రమే అద్దెకు ఇస్తూంటారు. అథవా ఇతర మతాలవారికీ, యితర కులాల వారికీ అద్దెకు యిచ్చినప్పటికీ వారితో అనేక షరాలు పెట్టి అగ్రిమెంటు (రూపాయిస్టాంపుమీద) వ్రాయించుకునీ, ఓ నెల అద్దె అడ్వాన్సుగా పుచ్చుకొని గానీ ఇళ్ళు అద్దెకు ఇవ్వరు.

ఏం చేస్తాం చెప్పండి. అద్దెకున్నవారి అవస్థలు ఆ పరమేశ్వరునికైనా వద్దు.

ఆళ్లచెర్వు అన్నపూర్ణా రంగయ్య (గుంతకల్లు)

* * *

చాలామంది ఆ తీరునసే మాట్లాడుతారు. ఈ వ్యాసం చదివిలయినా సరే ఆ నడవడికలు మానాలని నా అభిప్రాయం.

వి. శకుంతల (పెదమేడపల్లి)

* * *

ఇల్లుగలవాళ్ళు కొందరు ఈవిధంగా ఉంటారు. అటువంటివారు ఈ వ్యాసం చదివిన బాగా బుద్ధి వస్తుందని ఆశిస్తున్నాను.

బాణగిరి విజయలక్ష్మి (కమలాపురం)

రాజధానిలో రాకపోకల సౌకర్యం

వ్యాసంలో చెప్పిన ఇబ్బందులు ప్రత్యక్షంగా చూసి, అనుభవించిన దానినే. ఇటువంటి వ్యాస ములు కొన్ని ప్రజాదృష్టిలో పడితే, కొంత మార్పు రావచ్చుననే ఆశ కలుగుతోంది.

వి. పద్మావతి (హైద్రాబాద్)

* * *

ముఖ్యంగా హైద్రాబాదులో ఆడపిల్లలు ఒక ప్రదేశాన్నుండి ఇంకొక ప్రదేశానికి బస్సులో చేరుకోవాలంటే ఏ బస్సులో ఎక్కుతామో నన్న నమ్మకము ఉండదు. ఏ స్టేజీ దగ్గర చూచినా గుంపులు గుంపులుగా జనం ఉంటారు. బస్సు ఎక్కేటప్పుడు ఒకరిమీద ఒకరు త్రోసుకొని ఎక్కుతారు. అటువంటప్పుడు ఆ త్రోపుడులో ఆడపిల్లలు ఎలా ఎక్కుతారో మీరే అర్థం చేసు కోండి. ఈవిధంగానే ఇంకా ఎన్నో ప్రయాణము నకు సంబంధించిన చిక్కులు ఉన్నవి. దీనికంత టికి కారణం ప్రభుత్వమనే చెప్పాలి. ప్రతి స్టేజీ దగ్గర పోలీసులు ఉంటే ఏ గలాటా ఉండదు కదా ! ప్రభుత్వము ఈ విషయంలో గమనించక పోతే, రాజధానిలో ఆడపిల్లల ప్రయాణము అదో గతి పట్టవలసిందే.

సిద్ది సర్వమ్మ, సిద్ది రాజమ్మ (తేర్యాల)

వంటలు

మాలతి

మైదాపిండి	1 అళాకు
పంచదార	½ అళాకు

మైదాపిండిలో బాగా అరచంచా వనస్పతి, కావలసినంత నీరు కలిపి పిండిగా తయారు చేయాలి. చిన్న పూరీలు వత్తి, చిన్న చిన్న చదరాలుగా-చీట్లపేక మీద 'డైమండ్' ఆకారం ఐతే ఇంకా బావుంటుంది!- కోసి, వేడి వనస్పతిలో వేయించాలి.

చక్కెర గట్టిగా పాకం అచ్చులా చేసి పై 'ముక్కల'ని పాకంలో వంచాలి. వండేప్పుడు బాగా కలపాలి.

గ్రహస్థితి

కర్కాటకంలో అంగారక రాహువులు; ధనుస్సులో శుక్రుడు; మకరంలో బుధ, శని, కేతువులు;కుంభంలో సూర్య, గురువులు; తుల వృశ్చిక, ధనుర్మకరాలలో చంద్రుడు.



దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి

15-2-1963 శుక్రవారము మొదలు 21-2-1963 గురువారము వరకు

ఈ వారము ధరలు

బంగారు ధర మామూలుగా ఉంటుంది. చెప్పతగిన మార్పు ఏమీ ఉండకపోవచ్చు. వెండి ధరలో 15, 16 తేదులు మందీ. నూలు ధరలు పెరుగుతవి. అకస్మాత్తుగా చింతపండు ధర తగ్గుముఖం అవుతుంది. నూవుల ధర కొద్దిగా పెరుగుతుంది. వారం రెండవ భాగములో ధాన్యం ధర తేజీ వస్తుంది.

మేషం :

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

ఈ వారం చాలావరకు నెమ్మదిగా జరిగే అవకాశాలున్నవి. ధనాదాయం పెరుగుతుంది. మీ ఉద్యోగ వృత్తుల్లో ఏ సమయంలో జరుగవలసిన పని ఆ సమయంలో నెరవేర్చుకుంటారు. పిల్లలమూలంగా ఆనందం లభిస్తుంది. విలువగల వస్తువులు కొనవలయునని అనుకుంటూ కాలం గడుపుతారు. మీరు ఉత్సాహంతో స్వతంత్రంగా మాట్లాడటం వల్ల ఎదుటివారు అపార్థం కల్పించటం జరుగుతుంది. చేతిలోని డబ్బును ఎంత పొదుపుగా వాడుకుంటే, అంత మేలు కలుగుతుంది. ఇండ్లు కట్టటం భూములు, తోటలు కొనటం మొదలయిన పనులలో దూరదృష్టితో మెలగగలుగుతారు. చిన్న చిన్న తగాదాల వంటివి వస్తూ పోతూ ఉంటవి. నిరుత్సాహపడవద్దు. 15, 16 తేదులలో లాభవార్తలు, ప్రయాణము.

* * *

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా., రోహిణి, మృగశిర 1, 2 పా.)

స్వల్ప శ్రమతో సంతృప్తికరంగా ఫలితం పొందగలుగుతారు. మీ మాటయందు పదిమందికీ మంచి అభిప్రాయం కలుగుతుంది. ఎక్కువ విలువ లేక పోయినా ముఖ్యమైన వస్తువులు పోగొట్టుకుని బాధపడటం జరుగుతుంది. కొన్ని సమయాలలో కారణంలేని ఆందోళన, ఉద్రేకము కలుగుతుంది. అనుభవంలేని పనులను నిర్వహించవలసివస్తుంది. కుటుంబంలో జరుగవలసిన పనులు అవకాశంకొద్దీ విదానంగా జరుపుకొనటం అవసరం. ధర్మ కార్యాలు ప్రశాంతంగా జరుపుకొంటారు. వ్యవహార రంగంలో ఇంతకుముందుకన్నా అభివృద్ధికరమైన మార్పు గోచరిస్తుంది. ఆర్థికంగా మీ శక్తి మీమీద ఉన్న బాధ్యతలు అన్నీ లెక్కవేసుకొని కార్యరంగంలో దిగండి. 19, 20 తేదులలో శ్రమకరమైన పనులు, శుభవార్త.

* * *

మిథునం :

(మృగశిర 3, 4 పా., ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

సాధారణంగా ఈ సమయంలో సంఘంలో ఉన్నత స్థితిని పొందగలుగుతారు. అయితే మాటలలో మితంగా ఉండటం అవసరం. త్రిప్పటతో కూడిన పనులు అధికంగా ఉంటవి. విద్యా విషయంలో మీ కృషి అక్కరకు వస్తుంది. గౌరవం లభిస్తుంది. ఒకటి రెండు సందర్భాలలో నిరుపయోగమైన ఖర్చులు ఏర్పడుతవి. బంధుమిత్రులలో మీ స్థితి పెరుగుతుంది. ఆహార విహారాలలో కలిగిన మార్పులవల్ల తరచు చిన్న చిన్న బాధలు కనుపిస్తూ ఉంటవి. కుటుంబంలోని సమస్యలు, కొరతలు తొలగిపోతవి. భారీ పనులయందు పెట్టుబడి పెట్టదగిన సమయం. ఇంతకుముందు మీరు సందేహిస్తున్న విషయాలను గురించి రూఢి వార్తలు తెలుస్తవి. 20, 21 తేదులలో ఉపయోగం లేని శ్రమ, అపవాదులు.

* * *

కర్కాటకం :

(పునర్వసు 4 పా., పుష్యమి, ఆశ్లేష.)

కొన్ని చిక్కులను ఎదుర్కొనటానికి సిద్ధంగా ఉండవలసిన సమయం. తలవని తలంపుగా డబ్బుకు యిబ్బంది ఏర్పడుతుంది. మిమ్ములను గురించి నలుగురు నాలుగు రకాలుగా చెప్పుకొనే అవకాశాలు ఏర్పడుతవి. సుఖం తక్కువ. "అందితే జుట్టు; అందకపోతే కాళ్ళు" అనే రకం మనుష్యులతో ముందు కొంత చిక్కుపడవలసివస్తుంది. ప్రయాణం సుఖంగా జరుగుతుంది. సంఘ కార్యాలలో గౌరవం నిమిత్తం మీరే సర్దుకుని పోవలసి వస్తుంది. శుభ సంతోష కార్యక్రమాలలో పాల్గొంటారు. వారం రెండవ భాగంలో వృత్తిలో మంచి మార్పులు తెలుస్తవి. ఇతరులవద్ద నుంచి రావలసిన ధనం సులభంగా చేతికి వస్తుంది. 16, 17 తేదులలో అధికారులతో స్నేహం, ఇష్టవస్తు లాభం.

* * *

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

ఇంతకుముందు మెలికపడుతూ ఉన్న పనులు క్రమ పద్ధతిలో సాగించగలుగుతారు. ఏది ఎలా జరిగినా సరే అనే భావం స్థిరపడుతుంది. కుటుంబంలో మీకు సుఖం లభిస్తుంది. విలాస వస్తువులమీద ఎక్కువగా ధనం వినియోగిస్తారు. మీ విద్యా విషయంలో ప్రోత్సాహము, తగినంత అభివృద్ధి కలుగ తగిన కాలం. వ్యవహార రంగంలో అపకారం కలుగుతుందనే భయం ఉండదు. అన్ని విధాల కట్టుబాటులో నిలబడి సంఘంలో మంచి పేరు తెచ్చుకుంటారు. పిల్లల శుభకార్య ప్రయత్నాలు సుముఖంగా జరుగుతవి. అధికారులను కలుసుకొనటంవంటి పనులకు అనుకూలమైన కాలం. ప్రయాణాల సాగవు.

* * *

కన్య :

(ఉత్తర 2,3,4 పా., హస్త, చిత్త 1, 2 పా.)

మీ స్థితిలో ఏవిధమైన లోపము రాదు. అయితే మీ రిచ్చిన చనువువల్ల నెత్తికెక్కి మనుష్యులుంటారు జాగ్రత్త. ఇతరుల సూటిపోటి మాటలను లెక్కపెట్టుకొనవద్దు. వృథా కలవరాలతో మీ ముఖ్యమైన పనులు నిలిచిపోకుండా చూచుకొనండి. మీ ఆరోగ్యం బాగుంటుంది. ప్రయాణ సూచన లున్నవి. కుటుంబంలో వాతావరణం హాయిగా ఉంటుంది. ఎదురుచూస్తున్న ధనం వెంటనే చేతికి వస్తుంది. తూర్పు, ఉత్తర దిక్కుల మంచి శుభవార్తలు వింటారు. ఎదటివారి ధోరణిని అనుసరించి మాటలలో మీరు కూడా నిబ్బరం చూపటం అవసరం. మీ స్నేహితులు తగినంత సహాయం చేస్తారు. నౌకరులతో కలహ ప్రసంగాలు రా తగిన సమయం. 19, 20 తేదులలో సంతోష వార్తలు, సంఘంలో మంచి పేరు; కార్యసిద్ధి.

* * *

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ, 1, 2, 3 పాదాలు)

దేవునిపైన భారంవేసి ఆరంభిస్తే కానిపని అనేది ఉండదు. ఏది ఎలా ఉన్నా మీరు మాట్లాడే పద్ధతివల్ల ప్రతివారు మిమ్ములను గౌరవిస్తారు. వృత్తి వ్యాపారాలలో వచ్చే మార్పులను జాగ్రత్తగా సమన్వయం చేయగలుగుతారు. పాత మిత్రులు స్థానం తొలగినట్లు కనుపించినా, మిమ్ములను ఆదరించగల క్రొత్త మిత్రులు వెంటనే లభిస్తారు. క్రొత్త పనులలో ముందు మీరు అనుకున్నంత హెచ్చు తగ్గులు ఏమీ ఉండవు. వృత్తిలో గౌరవంతోపాటు ఆదాయం కూడా పెరుగుతుంది. ఎప్పటికప్పుడు చెప్పిన పనులను సకాలంలో నెర

ర్పలేక వాయిదా వేసుకుంటూ పోతారు. ఆరోగ్యము, మనశ్శాంతి బాగుంటవి. పుణ్యకార్యాలు జరుగుతవి. అధికారులవల్ల మాట రాకుండా చూచుకోవండి. 18, 19 తేదులలో గౌరవం, ధన లాభం.

* * *

వృశ్చికం:

(విశాఖ 4-వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ.)

మొదలుపెట్టిన పనులు పూర్తి అయ్యేవరకూ సందేహాలు బాధిస్తూ ఉంటవి. కార్యరంగంలో అనుకూల కారణాలతోపాటు ప్రతికూల సూచనలు కూడా కనుపిస్తూనే ఉంటవి. బంధుమిత్రుల మూలంగా ఖర్చులతోబాటు నిష్ఠురాలను కూడా భరించవలసివస్తుంది. ఏది ఎలా ఉన్నా, ధైర్యంగా నిలబడగలుగుతారు. వృత్తికి సంబంధించిన పనుల యందు ఎక్కువ శ్రద్ధ చూపలేకపోతారు. క్రొత్త వారితో పరిచయం లభిస్తుంది. దేహశ్రమ అధికం; ప్రయాణాలు సాగుతవి. ఈ సమయంలో ధనం విశేషంగా ఖర్చు అవుతుంది. శుభవార్తలు తెలుస్తవి.

* * *

ధనుస్సు:

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

బంధుమిత్రులు సహాయం చేస్తారని ఎదురు చూస్తూ కూర్చోవద్దు. స్వశక్తిని వినియోగించి గౌరవం దక్కించుకోగలుగుతారు. మీ ఆర్థికస్థితి మామూలుగా ఉంటుంది. అధికారులతో కలహాలు రాకుండా చూచుకోవండి. ప్రస్తుతం శత్రుబలం బాగా తగ్గిపోతుంది. అయినా చిన్న చిన్న మనస్పంకటాలు మాత్రం తప్పవు. ఇతరులను నమ్మి డబ్బు చేతికి ఈయవద్దు. శుభసూచనలు కనుపిస్తూ ఉంటవి. ఆడంబరం తగ్గించుకుందా మన్నప్పటికీ ప్రస్తుతం కొంత తప్పనిసరి అవుతుంది. వారం రెండవ భాగంలో నీచులతో కలహాలు వస్తవి. ఆదాయానికి ఆటంకాలు రాగల సూచన లున్నవి. సుబ్రహ్మణ్యస్తోత్రం పఠించుకొనటం వల్ల మనశ్శాంతి లభిస్తుంది. ధన సంబంధమైన చిక్కులు తొలగుతవి.

* * *

మకరం:

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా., శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.)

ఇంతకుముందు బాగా ఆందోళన చెంది ఉండవచ్చు. కాని దైవానుగ్రహంవల్ల కాలం చల్లగా జరుగుతుంది. విశేషంగా ఆశ పెట్టుకోవద్దు. వ్యవహారాలు ప్రశాంత వాతావరణంలో పరిష్కారం అవుతవి. కుటుంబంలోనివారి ఆరోగ్యాన్ని గురించిన ఆందోళన తగ్గుతుంది. వృత్తి వ్యాపారాలలో క్రొత్త అవకాశాలు లభించగలవు. విలువగల వస్తువులు కొనటం, అమ్మటం మొదలయిన విషయాలలో మోసం జరుగకుండా చూచుకోవండి. ఋణబాధలను తొలగించుకుంటారు. కార్యరంగంలో ఇంకా కొంత లోపం కనిపిస్తున్నా వ్యతిరేక లక్షణాలు పోతవి. ఆదాయం క్రమంగా బాగుంటుంది. మరొకరికి ఉపకారం చేయటానికి ప్రయత్నిస్తారు కాని, సాగకపోవచ్చు.

* * *

కుంభం:

(ధనిష్ఠ 3, 4 పా., శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)


క్రమక్రమంగా మీ అంతస్తు, అధికారము పెరగగల సమయం. శక్తిని ఉపయోగించి గౌరవం పొందగలుగుతారు. మనశ్శాంతి లభిస్తుంది. మీ ఏమరుపాటు కోసం ఎదురుచూచేవారు ఉంటారు. ధనాదాయం విషయంలో మీరు అనుకున్నంత అభివృద్ధి కనుపించకపోయినా మొత్తంమీద బాగానే ఉంటుంది. ఆ యా సమయాలలో ఇబ్బంది ఏమీ ఉండదు. ఇతరులతో పోటీకి దిగ తగిన సమయం కాదు. విద్యాభివృద్ధి కృషి బాగుంటుంది. కుటుంబంలోని వారు చిన్న చిన్న విషయాలలో అభిప్రాయ భేదాలను కల్పించుకొంటూ ఉంటారు. బాహ్య విషయాలలో ఉత్తమమైన కాలం. 15, 16 తేదులలో ధనలాభం, శుభకార్యసిద్ధి.

* * *

మీనం:

(పూ. భాద్ర 4 పా., ఉ. భాద్ర, రేవతి.)

ఈ సమయంలో క్షణక్షణానికి మనస్సు మారుతూ ఉంటుంది. పరస్పర విరుద్ధ భావాలలో తేనిపోని ఆరాటం కలుగుతుంది. మీ కార్యక్రమాలతోపాటు ఆదాయం కూడా దెబ్బతినే అవకాశా లున్నవి. వృత్తి వ్యాపారాలలో శ్రద్ధాసక్తులు అవసరం. ఒకప్రక్క గౌరవం పొందుతూ మరొకవైపు చికుకులను సమర్థించుకొనవలసిన సమయం. అధికారుల వాక్సహాయం లభిస్తుంది. వ్యవహారరంగంలో ఒక అడుగు వెనుకకు తగ్గి ఉండటంవల్ల ముందు ముందు మేలు పొందగలుగుతారు. సందేహాలను తగ్గించుకొనటంవల్ల కార్యానుకూలతకు మార్గం ఏర్పడుతుంది. అపవాదులు కూడా తొలగుతవి. 15, 16 తేదులలో గౌరవ స్థితి; మంచి మాటలతోనే మనస్సుకు బాధ కలిగే ప్రసంగాలు. ★





శ్రీదేవి

రంగధామ్

జ రి గి న క థ

దుర్గాప్రసాద్, విశ్వేశ్వరరావు కుమారుడు; భార్య అనసూయమ్మను హింసిస్తూ ఉంటాడు. దుర్గాప్రసాద్ కుమార్తె శ్రీదేవి జగన్నాథం వద్ద సంగీతం నేర్చుకుంటూ ఉంటుంది. సంపన్న కుటుంబీకుడే అయినా దుర్గాప్రసాద్ పిల్లలను, భార్యను ఉపేక్షించి, త్రాగుడూ, స్త్రీలోలతలకు అలవడతాడు. ఒకనాడు అనసూయమ్మను పొడిచి గాయంచేసి వెళ్ళిపోతాడు. గాయం మానాక, విశ్వేశ్వరావుగారి విధవప్ప చెల్లెలు సుభద్రమ్మ అనే ఆమెను శ్రీదేవికి అత్తయ్య అని పరిచయం చేసింది. అక్కడ శ్రీదేవికి ఆమె మరిది వేణుతో పరిచయమౌతే, అతనంటే ఆకర్షణ ఏర్పడుతుంది. శ్రీదేవికి, శ్యామల, సావిత్రి అనేవారు ఆత్మీయులౌతారు. కాలేజీ విద్యార్థిని నళిని వేణుని ప్రేమిస్తుంది. వేణూ శ్రీదేవులు, పారిపోయి వివాహం చేసుకుంటారు. మోజుతీరిన వేణు శ్రీదేవిని నిరాదరిస్తాడు. సావిత్రి శ్రీదేవి నోదారుస్తుంది.

(గత సంచిక తరువాయి)

ఆ రోజునుంచీ ప్రతిరోజూ సాయంకాలం సావిత్రి శ్రీదేవి ఇంటికి వస్తూండేది. ఇద్దరూ కలిసి చాలా సేపు మాట్లాడుకొంటూ ఉండేవారు. తన బాధంతా శ్రీదేవి సావిత్రితో చెప్పుకుంటూ కొంత మనశ్శాంతి పొందసాగింది. వేణు, శ్రీదేవి యెడల పూర్తిగా నిరసన చూపనారంభించాడు. రెండేసి రోజుల కొకసారి ఇంటికి రావటం, శ్రీదేవిమీద తన చిరాకంతా చూపిస్తూండడం అతని కలవాటై పోయింది. శ్రీదేవి ఏదైనా జవాబు చెప్తే, ఆమెను పెళ్ళి చేసుకోవడంవల్ల తనకెన్నో చికాకులు కలిగాయనీ, ఆమె డబ్బు తీసుకురాకపోవడం, ఆమె లోపమనీ ఎత్తిపొడుస్తూండేవాడు. ఆమెకు వళ్ళుమండి, అతను సంపాదించి తనకు పెట్టి పోషించవలసింది పోయి, తన డబ్బుమీద ఆధారపడడం చాలా నీచమని అనేది. దాని కతను, డబ్బుకోసం కాకపోతే, తనకు శ్రీదేవిలాంటి స్త్రీలు కావలిసినంతమంది దొరుకుతారనీ, శ్రీదేవిని పెళ్ళాడడం డబ్బుకోసమనే అనేవాడు. అప్పటివరకూ శ్రీదేవిని ఎన్ని మాటలుఅన్నా, ఏదోవిధంగా డబ్బు అప్పో సప్పోజేసి సర్దుబాటు చేశేవాడు. అతనికి చాలాచోట్ల అప్పులు పెరిగాయి. అందువల్ల శ్రీదేవితో తానింక ఆమెను పోషించలేననీ, ఆమె ఎలాగైనా తన ఇంటికి వెళ్ళి ఆమె తల్లి నడిగి వెయ్యి రూపాయలు తనకు తెచ్చివ్వా

—46 వ పేజీ చూడండి

సరాగమాల

వి ఎ కె రంగారావు

పాఠకుని లేఖలో ఒక అంశం "ఈమధ్య బరంపురంలో నటరాజ కళాసమితివారు ప్రదర్శించిన నాటకం "కాటమరాజు కథ" చాలా చక్కగా ఉంది. ముఖ్యంగా శ్రీ ఎం. ఎస్. రామారావుగారు కుమారి వసంత తదితరులు పాడిన పాటలు చాలా విన సొంపుగా ఉన్నాయి. స్వయంగా శ్రీ పెండ్యాల వారు రాకపోయినప్పటికీ (గంగరాజు) బృందంవారి సంగీతాన్ని చక్కగ నడపగల్గారు. మీరు సంక్రాంతి ప్రత్యేక సంచికలో వ్రాసినట్లు యిటువంటి పాటలు తెలుగు నాటకంలో వినిపించడం తెలుగు నాటకరంగం ఏనాడో చేసుకొన్న పుణ్యం అని నేనుకూడా భావించాను. ఒక్కటి మాత్రం ఖచ్చితంగా చెప్పగలను. ఈ సంగీతమే నాటకంలో లేకపోతే నాటకం దెబ్బతింటుంది." వ్రాసినది బరంపురం నుంచి గరిమెళ్ల సూర్యనారాయణ.

ఈ పాటలను త్వరలో నటరాజ కళాసమితి వారి అనుమతి తీసుకుని గ్రామఫోను రికార్డులుగా యిప్పించే ఏర్పాటు చేయించాలని ఉద్దేశం. శ్రీ పెండ్యాలవారే సంగీతం సమకూర్చిన మరి మూడు పాటలు, ఆత్రేయ నాటకం "తిరుపతి" లోనివి, కూడా విడుదల చేయించటానికి విశ్వప్రయత్నం చేస్తాను. చక్కని పాటలు తయారయినపుడు అవి అందరికీ రికార్డుల రూపంలో అందుబాటులో ఉంటే మంచిది కదా! ఆ రికార్డులు విన్న తర్వాత వాటిపై అభిప్రాయం తెలియజేస్తారు కదూ!

* * *

మంచి ప్రైవేటు రికార్డులు వచ్చి ఎన్నో యుగాలు అయిన దనిపిస్తుంది. ఒకోసారి ఆలోచిస్తే! ఆ రోజులు మీకు జ్ఞాపకం ఉన్నాయా? బాలసరస్వతి, రాజేశ్వరరావుల స్వన, స్వర, స్వన సమ్మేళనతో ఎంత చక్కని పాటలు వచ్చాయో? గత పదేళ్లలో అంత చక్కని పాటలు ఒక్కటీ రాకపోవడం చూచి మళ్లీ అటువంటి విలువైన పాటలు వస్తాయనే ఆశనే నిరాశ జేసుకున్నాను. కాని ఆ నిరాశాకాశంలో ఈమధ్యే రెండు ఆశాతారలు ప్రకాశింప సాగాయి.

అవి రాజశ్రీ రచనలకు శ్రీరాం బాణీలు కూర్చగా జానకీ శ్రీనివాసులు పాడిన పాటలు, ఒక్కొక్కటి వింటుంటే యింత హాయిగా ఉన్నాయని వ్రాతలో తెల్పటానికి వీలుకాదేమో అనిపిస్తున్నది. ఒకప్రక్క "నీలాల నింగి తేలి" అన్నపాట రచన యెంత హృద్యమంగా ఉందో అంత చమత్కారంగానూ ఉంది. ప్రతి చరణంలోను ప్రేయసీ ప్రియుల ప్రశ్నలు. వాటికి తామే చెప్పుకొనే ప్రత్యుత్తరాలు. శ్రీరాం వరస, వాద్యరచన, ఈ స్థాయికి ఏమాత్రం తగ్గకుండా అందానికి ఆనందాన్ని జోడిస్తూ రెండు మత్తకోకిలాల్లా రాజశ్రీ కవన వనంలో విహరించాయి. వేణువులతో వలకరించాయి. స్థాణువులను సహితం పులకరింప చేశాయి.

రెండవప్రక్క యింతకన్న చక్కనిది మరొక యుగళగీతం. ఎత్తుగడ ఎంత ఉద్వేగంగా ఉందో తెలుసా! మురిపెంపుతో చెంత చేరనున్న కృష్ణవేణిని తన కౌగిలిలోకి తీసుకుందామని లేచిన సముద్రుని తరంగహస్తాలలాగా! పాట మొను వెంటనే తరుముకు వస్తున్న తాళం ఎంత హుషారుగా ఉందనుకున్నారు! ప్రేయసి రాక జూచి వడి జెందిన ప్రియుని అడుగుల సడిలా. ఇక జానకీ శ్రీనివాసుల కంఠం కలయిక మంచి గంధం — మల్లెపువ్వులు. వేసవి రేయి—వెన్నెల వేళ. మదిలో వికసించిన సుమాలు—హృదిలో రవళించిన స్వరాలు.

ఈ పాటకు కారకులైన రాజశ్రీ, శ్రీరాం, శ్రీనివాస్‌జానకి, వీరందరికీ ఒకో నీలోత్పల కోరకం. మనలో మనమాట. ఈ నలుగురేనా రెండు నెలల క్రిందట పెళ్లిపాటలనే రెండు డబ్బా పాటలు యిచ్చింది? నేను నమ్మను. అలా అని కానివాళ్లెవరో పుకారు పుట్టించి ఉంటారు.

పై రికార్డు నంబరు జి. ఇ 37534. ఈ రికార్డుతోబాటు ఈ రెండు పాటలున్న కాగితం కూడా ఉచితంగా యిస్తారు.

కలిమిలేములు ఎన్. 69744.

ఒక్కొక్కరి కవితలో ఒక్కొక్క రసానికి ప్రాధాన్యము ఉంటుంది. కొందరి కవనంలో కదం తొక్కుతున్న ఆవేశం ఉంటుంది. కొందరి కలంలో బలమైన ఆదేశ ముంటుంది. మరికొందరి రచనలో ఉన్నతమైన ఆదర్శం ఉంటుంది. ఇవన్నీ ఆయా రసాలకు తగిన క్షణాలలో విన్నా, చదివినా, అమోఘంగా ఉంటుంది. సాధారణ సమయాల్లో మన హృదయాలపై ఆ పాటలు అధికారాన్ని చలాయించలేవు. కాని కొందరి కవిత్వంలో అందం, అడుగడుగునా శ్రోతల మదిలో కొత్త ఆనందాలు ప్రభవింపజేసేట్లుగా ఉంటుంది. ఇటువంటి పాటలకు యెటువంటి తోడునీడలు అవసరంలేదు. చదువుకొని ఆనందించవచ్చు. వాటి లావణ్యాన్ని ఆస్వాదించటానికి స్వర, స్వనాల హంగులు అవసరం లేదు. ఒకవేళ అవీ కూడా సమకూడితే అవి అమర గీతాలే అవుతాయి. అటువంటి అమరగీతమే' 'అందాలమాలయే, ఆనందాల జోలయే' "కలిమిలేములు" లోని శ్రీ మల్లాదివారి రచన. "మూడ చక్కని నల్లనయ్యా" అన్నది. రాధ హృదయాన్ని మధించి ఆ శృంగార భక్త్యమృతాలను పాటగా మలిచే సాహసాన్ని, నేర్పరితనాన్ని మల్లాది వారికి యెవ్వడిచ్చాడు? ఇంకెవ్వడు, అందరి మనసులు దొంగ చాటుగా దొంగిలించే ఆ నల్లవాడే అయివుంటాడు.

"అందరికీ చిక్కనివాడా, కొందరికే దక్కేవాడా" నిజమే. వాడు కొందరికే దక్కుతాడు. వలపు వెన్నను, అనురాగపు మీగడను మనసనే పుట్టిలో వాడికోసం ఆట్టే పెట్టిన వారి పుప్పులలోనే చిక్కుతాడు. దోచినా వారి మనసులనే, దాగినా వారికి అందకుండానే. తమ ప్రేమ జూపింది పరవశింపజేసినా వారినే.

ఈ పాటకు వరస చేసిన అదృష్టం అశ్వత్థామది.. కాదు, కృష్ణుని మురళీరవళి విని మైమరచి అనురాగమే రాగముగా ఆలాపించిన గోపికలది. పాడిన భాగ్యం జిక్కి—జానకిది. కాదు, కాదు. వంశీ మోహనుని సాన్నిధ్యాన వాటికవే మ్రోగిన ముగ్ధ గోపికాంగనల మనో వీణలది. ఈ పాట ఒక్కసారి, ఒకేసారి వినండి. మీ మనసు దాని వశం లేకపోతే నాకు వ్రాయండి.



అన్నపూర్ణావారి చిత్రం నెం 9 లో నాగేశ్వరరావు, కృష్ణకుమారి.

రెండవ ప్రక్క కూడా మల్లాదివారి రచనే "గాలిలో" అన్నది. వస్తువు మానవ ప్రేమయే. అయినా, రసికులు, రసజ్ఞులు అయిన కవి దాన్నెంత ఉదాత్తంగా మలుస్తారో ఈ పాటను వింటే తెలుస్తుంది. ఇంత లేతగా, తీయగా, ఘంటసాల కంఠం యెప్పుడూ పలకలేదు. జానకి కంఠంలో ఇంత మాధుర్యం ఎప్పుడూ తొణికిస లాడలేదు. అది వారి ప్రజ్ఞ కాదు. కవి ప్రభావం. అశ్వత్థామ వరస చేయడంలో, కవిపట్ల, కవి రచనపట్ల వారికున్న గౌరవం ప్రస్ఫుట మవుతున్నది. ఇంత చోకంగా తాళం ఉన్న ప్రేమగీతం యింత

—23 వ పేజీ చూడండి



హైదరాబాదుకు ప్రయాణమయ్యారు సుబ్రహ్మణ్యం మాస్టారు. జీవితంలో అరవయ్యో పడిని మరొక నాలుగు సంవత్సరాలలో చేరుకోబోతున్న ఆయన తొలిసారిగా చేస్తున్న అతి దూరపు ప్రయాణం. ఒక్కగాని ఒక్క కొడుకు రమ్మని ఎన్ని ఉత్తరాలు వ్రాసినా, ఉన్న ఊరు, కన్నతల్లి అనే నానుడి ప్రభావం కదలనిచ్చింది కాదు. ఆరుమాసాలక్రితం రిటైరైన ఆయనకు కొడుకు—కోడల్ని చూసి రావాలనే తలంపు కలిగింది. పొలంను ఇల్లును పొరుగువాళ్ళకు అప్పగించి ప్రయాణమయ్యారు.

వారం రోజుల్లో నగరంలో ముఖ్యమైనవాటిని వెంట ఉండి తండ్రికి చూపించాడు గోపాలకృష్ణ. ఇంకా చూడదగ్గవాటిని తనంతట తనే చూడ సాగారు సుబ్రహ్మణ్యంమాస్టారు.

'హోరుంటే తల కాస్తుంది.' మాస్టారు తెలుగు పండితులైనా, హిందీ భాషతో మంచి పరిచయమున్న వ్యక్తి. హైదరాబాదు నివాసుల్లో సగం మంది హిందీనే మాట్లాడతారు. కాని, వాళ్ళ భాష వ్యాపార పద్ధతి వరకే పరిమితం. కొన్ని చోట్ల ఆయన హిందీ—మాటలు అర్థంకాక తెల్ల ముఖాలు వేసినవాళ్ళూ ఉన్నారు. వాళ్ళను చూసి, తనలో తనే నవ్వుకున్నారు.

ఆరోజు సుల్తానుబజారునుంచి, కోటీకి నడు-న్నారు మాస్టారు. పగలు పదిగంటలు దాటుతోంది. బజార్లన్నీ జన ప్రవాహంతో నిండుగా కదలిపోతున్నాయి. ఎండ చుర్రుమంటోంది. ఒక పత్రికల షాపుముందు నిలబడి దినపత్రిక కొన్నారు మాస్టారు. మెయిన్ హెడ్డింగ్స్ చూసి, బస్సుస్టాపు వైపుకు నడవసాగారు.

బస్సుస్టాపులో క్యూ కొండేటి చాంతాడులా ఉంది. వెళ్ళి వెనుకగా నిలబడ్డారు మాస్టారు. బస్సుకోసం ఎదురుచూడసాగారు. అదే సమయంలో ఒక సన్నని పొడుగాటి యువకుడు వచ్చి ఆయన వెనుక నిలబడ్డాడు.

మాసిన బట్టలు, పెరిగిన గడ్డం, పీక్కుపోయిన ముఖంగల ఆ యువకుడు మాస్టారిని పరీక్షగా చూస్తున్నాడు. ఆయన ఇదేం గమనించకుండా బస్సు రావల్సిన దిక్కుగా చూస్తున్నారు. బస్సు వస్తోంది. క్యూ చెదిరిపోయింది. "మాస్టారూ!" అన్నాడు ఆ యువకుడు. రొద చేస్తూవచ్చి ఆగిన బస్సు శబ్దం ఆ మాటలను మింగివేసింది. అంతా తోసుకుంటూ ఎక్కుతున్నారు. "జాగాలేదు" అని బెల్లు మోగించాడు కండక్టరు. బస్సు కదిలి వెళ్ళిపోయింది. ఎక్కగా మిగిలినవాళ్ళు నిరాశగా మళ్ళీ క్యూలో నిలబడ్డారు.

"మాస్టారూ!" ఈసారి కొంచెం గట్టిగా

36—వ పేజీ చూడండి



సరాగమాల

వరకు ఏ సినిమాలోను రాలేదేమో (ఆరుద్ర, అశ్వత్థామల రచన "దేవాంతకుడు" లోని "ఎంత మనోరసీమ" తప్ప). వాద్యగోష్టి తమలపాకుపై జారిన ఘనసారద్రవ బిందువులా పరిమళ భరితంగా ఉంది.

చిట్టితమ్ముడు జి. ఇ. 35320

సినిమాలలో చిన్నపిల్లలపై యెన్నో పాటలు చిత్రీకరిస్తారు. కాని అవన్నీ పెండ్యాల— ఆరుద్ర కృతులలాగ రాణించవేమి ? ఇటువంటి పాటలు వ్రాసేటప్పుడు, వరసచేసేటప్పుడు రచయిత, సంగీత దర్శకుడు చిన్నపిల్లలకు అలవిగాని సంగతులు అందులో వుండకూడదనే ప్రాథమిక మాత్రం పాటించకపోవడంవలనే. ఆరుద్ర వ్రాస్తున్నారు గదా అని "భయంకర నిశీథాలు, భీకర అంధకారాలు" అందులో పెట్టేసి, పాడేది సుశీల కదా అని తోచిన క్లిష్టమైన సంగతులన్నీ అందులో వేసేసి, తెరపై ఒకచిన్న పిల్లవాడితో పాడిస్తే ఆ పాట యేంబాగుంటుంది ? కోతికి యిచ్చిన పువ్వులాగ, కోణంగికి యిచ్చిన నవ్వులాగ వ్యర్థమై వికారంగా వుంటాయి. "ముద్దు బిడ్డలోని" "చూడాలనివుంది"లో కాని, "చిట్టితమ్ముడు"లోని "దిక్కులేనివారికి" అన్నపాటలోగాని వున్న ప్రత్యేకతే అది. చిన్నపిల్లవాడు పాడటానికి అన్నివిధాల తగి వుంటుంది. మాతా విహీనుడైన పసివాని ఆక్రందనమే ఆరుద్ర రచన. వాని కంఠంలో పలికే దయత్వమే పెండ్యాల వరస.

రెండవ ప్రక్క వట్టి సరదాపాట. వేసవికాలంలో వట్టివేరు నీరు చలికరింపులావుంది. పాడింది మాధవపెద్ది స్వర్ణలత. రచనలోగాని, వరసలోగాని, ప్రత్యేకత లేకపోయినా, ఒక విధమైన పూపు బిగువూ, రెండూ వున్నాయి. ★

అవి - ఇవి - అన్నీ

జమున-టాలంట్

గ్లామర్‌లోను టాలంట్‌లోనూ దక్షిణాదినుంచి ఉత్తరాదికి వెళ్ళి హిందీలో రాణించిన తారలకు ఏమాత్రం తీసిపోని జమున హిందీ "హంరాహీం"తో మంచి స్థానమే సంపాదించుకోగలదని ఆశించవచ్చును. వాజూకుతనంతోబాటు, సామర్థ్యం కూడా గల టాలంట్ 'జమున' ది. మరింత విస్తృత పరిధి గల హిందీ రంగంలో యీ ఆంధ్రాలతార రాణించగల దనడంలో సందేహంలేదు.

త్వరలో యీమె అనుపమావారి "ఈడూ జోడూ" ను శంభూవారి "పూజాఫలం" లోనూ తెలుగు ప్రేక్షకుల నలరించనున్నది.

* * *

'పోలీసుకారన్ మగళ్' అనే తమిళచిత్ర కథాధారంగా తీస్తున్న చిత్రానికి ప్రారంభోత్సవం జరిగిన వైనం యీవరకే చెప్పాము. ఇందులో కృష్ణకుమారి నాయిక పాత్ర ధరిస్తూంది. జగ్గయ్య, గుమ్మడి, రాజశ్రీలు నటించే దీనికి దర్శకత్వం బాపీ చాణక్య.

వీ॥



"కృష్ణార్జున యుద్ధం"లో త్రయం గుమ్మడి, నాగేశ్వరరావు, రామారావు.

"తోబుట్టువులు" లో జమున, సావిత్రి, జగ్గయ్య.





కొత్తనటి పుష్పలత. [ఫోటో: ప్రభాకర్]

62 లోని చిత్రాలు:

ఒక విహంగావలోకనం

1961వ సం॥లో మొత్తం మద్రాసు సినీరంగంలో 136 చిత్రాలు తయారైతే, 1962 లో ఈ సంఖ్య పెరిగి 146 అయిందని అంచనా. అయితే తమిళ చిత్రాలు 49 నుంచి 60 కి పెరిగితే, తెలుగు చిత్రాలు 61 లో 55 నుంచి 48 కి దిగిపోయాయి. అయినా విక్రమ్, రాజలక్ష్మి సంస్థలు రెండూ ఒక్కొక్కటి రెండేసి చిత్రాలు తయారు చేశాయి.

మొత్తం నలభై ఆరు సినిమాలు 62 వ సంవత్సరంలో రిలీజయ్యాయంటున్నారు. (61లో 55 తయారయ్యాయి) ఇందులో అసలు చిత్రాలు, అసలు సిసలు చిత్రాలు, తర్జుమా చిత్రాలు, అనువాద చిత్రాలు అని రకరకాలున్నాయి. మొత్తం మీద సాంఘికాలు (16) పైచెయ్యి. అనక పురాణ కథలు (5) జానపదాలు 4)— మిగిలిన ఒక్కటి చారిత్రాత్మకం మొత్తం 26— తతిమ్మా 20 'డబ్బింగ్' చిత్రరాజాలు.

ఏది సాంఘికం, ఏది పౌరాణికం, ఏది నాగరికం, అంటూ ఆరాలు తీయడం మానేసి చూస్తే తెలుగు చిత్రరంగం పురోగతి మనం గుర్తించగలుగుతాం.

ఎన్. ఏ. టి. వారు 'గులేబకావళి' కథను 62 సంవత్సరం ఆదిన రిలీజ్ చేశారు. అంతాన (21-12-62) వాహిని విజయగోపాల్ వారు 'చిట్టితమ్ముడు' చిత్రాన్ని దేశంమీదకు పంపించారు. ఈ రెండు చిత్రాలమధ్య అసలు చిత్రాలు, అంటే అరవ బెంగాలీ కథలు, తెనుగు స్క్రిప్టులు గల అనువాదచిత్రాలు యధాతథంగా అసలు 'స్క్రీన్‌ప్లే' ను దిగుమతి చేసిన తర్జుమాలంటే 'డబ్'డ్ చిత్రాలు. అన్నీ విడుదలై ఆంధ్రదేశాన్ని అలరించాయి. ఈ సంవత్సరంలోనే 'మంచి మనసులు' 'పదండి ముందుకు' మహామంత్రి తిమ్మరుసు' 'కులగోత్రాలు' 'ఆరాధన'లాంటి ఉత్తమ స్థాయికి చెందిన చిత్రాలు వచ్చాయి. ఇందులో కొన్ని అసలు కథకి, మరికొన్ని అదిచెప్పిన తీరుకి, ఒకటి (చరిత్రాత్మకం) నిర్మాతల సాహసానికి, ఉత్తమ కృషికీ తార్కాణాలుగా నిలిచిపోయాయి. ఎందుకు ప్రజలు వచ్చి చూస్తారు అనే ప్రశ్నకు తావులేకుండా, కొన్ని జానపదాలు, కొన్ని సాంఘికాలు, కూడా విపరీతంగా డబ్బుచేశాయి—

నటులలో రామారావు పది చిత్రాల నాయకత్వం వహిస్తే, ఎట్టకేలకు తన స్థానం నిలదొక్కుకుని అనుభవాన్ని ఆసరా చేసుకున్న కాంతారావుకూడా పది చిత్రాలలో నటించాడు. అక్కినేని ఎంచుకుని నటించడంచేత (కాబోలు) ఆరు చిత్రాలు మాత్రం నటించాడు. సరే, రేలంగి చాలా చిత్రాల్లో యించుమించు సగం చిత్రాల్లోను 11) నటించగా, రమణారెడ్డి (15) చిత్రాలను మారగొన్నాడు. ఆ తర్వాత కారక్టర్ ఏక్టర్లు గుమ్మడి, రంగారావు ఆ వరుసలో (9), 7) చిత్రాలలో నటించి ప్రేక్షకుల ప్రశంస అందుకున్నారు. తారామణులలో జమున ఆరూ, సావిత్రి ఆరు (తర్జుమాలతో సహా) కృష్ణ కుమారి నాలుగు, దేవిక ఆరు, అంజలీదేవి రెండూ, చిత్రాలు నటించారు. అందులో అంజలి సొంత చిత్రమైన 'స్వర్ణమంజరి' ట్రిక్ ఫోటోగ్రాఫీ స్థాయిని పెంపొందించింది. 'భార్యాభర్తలు' చిత్రంతో అగ్రశ్రేణికి వచ్చి నిలదొక్కుకున్న కృష్ణకుమారి 'కులగోత్రాలు' చిత్రంలో అందచందాలతో పాటు తన శక్తి సామర్థ్యాలను కూడా రుజువు చేసుకుంది. ఈమె మొత్తం 4 చిత్రాలలోనూ మంచి నటనను చూపి ప్రజాభిమానం చూరగొన్నది. సాంఘిక చిత్రాలకు ఈమె అనుభవం, కృషీ రెండూ చేయూతనిచ్చి రాణిస్తాయనిపించిన చిత్రమే 'కులగోత్రాలు'. ఆ చిత్రంలోనే ఒక సంస్థకూ, ఒక దర్శకునికీ ప్రజ్ఞా, సామర్థ్యం నిలకడగా ఉన్నాయనిపించడం కూడా జరిగింది. ఐతే ఒకే ఏడాది రెండు చిత్రాలను విడుదల చేసిన శ్రీవిక్రమ్ రంగా ప్రయత్నాలు ప్రశంసనీయంగా వున్నా వాటిలో టింపర్కు భాగ లేక సక్సెని యోగంకాకుండా పోయింది. రమణమూర్తి రాణించాలంటే శ్రమా, కృషీ రెండూ బాగా చేయాల్సిందే నంటాయి ఈ చిత్రాలు రెండూ పెళ్ళితాంబూలం, ఆశాజీవులు) సూర్యకాంతం 'సుందమ్మ కథ'లో మరపురాని నటన చూపింది

తప్పదాటుగా అగ్రశ్రేణి నటీనటులను పరి చేయడానికి కారణం ఆ ఏడాది చిత్రాల్లో వారు ప్రత్యేకించి సాధించిన విశిష్టత లేకపోవడమే. ఎనా 'భీష్మ'లో రామారావు, ఆరాధన' 'మంచిమనసు'లో నాగేశ్వరరావు, 'తిమ్మరుసు'లోనూ 'కులగోత్రాలు' లోను గుమ్మడి ఆత్మబంధువులో రంగారావు, సిరిసంపదలులోనూ తతిమ్మా అన్ని చిత్రాల్లో సావిత్రి ఉన్నత ప్రమాణ మందుకున్న నటనను

ప్రదర్శించారు. "నదరండి ముందుకు" చిత్రం జి. వరలక్ష్మికీ జగ్గయ్యకీ జమునకీ మంచి ప్రశంసలను తెచ్చింది. గాలిమేడల్లో దేవిక, చిట్టితమ్ముడులో రాజసులోచన, పెండ్లితాంబూలంలో జమునా మురుకుతనంతో ప్రేక్షకుల హృదయాలను దోచుకున్నారు. ప్రేక్షకులు యీ ఏడాది 9 చిత్రాలకు శతదినోత్సవ భాగ్యం కల్పించారు. ఇంకో విశేషం ఈ ఏడాది 'గుండమ్మకథ'లో ఇదర్దు హీరోపాత్రధారులు, హీరోయిన్ పాత్రధారిణులూ వుండి రెండిందాలా విజయవంత మవడమొకటే, ఆ చిత్రానికి దర్శకత్వం వహించిన శ్రీ కామేశ్వరరావు అనుభవం "తిమ్మరుసు"లో సార్థకమవడం మరొకటేను. ఇంకో విశేషం శ్రీ వి. మధుసూదనరావు నాలుగు చిత్రాలకు సారథ్యం వహించడం ఆ నాలుగు ఏదో ఒకరకమైన ప్రత్యేకతా కలిగివుండడం. ఈ దర్శకుని దగ్గర్నుంచి ప్రేక్షకులు మంచి చిత్రాలను ఆశించవచ్చును. ఇతనికి ప్రత్యేక అభినందనలు చెల్లాల్సిందే. పోతే అనుభవశాలి, శ్రీరామకృష్ణ, 'మెలకువలెరిగి'న శ్రీ విఠలాచార్య లిద్దర్నీ కూడా, "ఆత్మబంధువు" "ఖైదీ కన్నయ్యల"ను పురస్కరించుకుని పేర్కొనవల్సిందే. 'మంచి మనసులు'వల్ల శ్రీ ఆదుర్తి సుబ్బారావును మంచి డైరెక్టర్‌గా, కులగోత్రాలు నుంచి రాజేశ్వరరావును మంచి సంగీత దర్శకునిగా పేర్కొనాలి. శ్రీ ముళ్ళపూడి వెంకటరమణ మాటలు కూర్చిన చిత్రం "రక్త సంబంధం" మంచి ప్రశంసలు పొందింది. ఇక కొత్త నటీనటుల విషయంలో వాసంతి చాలా కృషి చెయ్యాలనీ, రాజశ్రీని విగ్రహం చూపడం మేలనీ, జయంతి స్వర్ణమంజరిలో బాగా నటించిందనీ, 'శారద' వేసిన పాత్రలకు సరిపోలేదని, హరనాథ్, రామకృష్ణ, శోభన్‌బాబులకు మంచి అవకాశం లభ్యమయితేగాని ఏటూ చెప్పలేమని అనాలి. ఎల్. విజయలక్ష్మికీ నాట్యతారగా ఉజ్వలమైన భవిష్యత్తు వుంది. తతిమ్మా విషయాల్లో ఒక 'కథ' మినహాయిస్తే '61 కన్నా 62లో" ఛాయ మొదలైన సాంకేతిక విషయాల్లో తెలుగు చిత్రాల స్థాయి పెరిగిందేగాని తరగలేదు. మరీ సంక్షిప్తంగా ఒక విహంగావలోకనంగా చెప్పుకోడంవల్ల చాలా మంది ప్రశంసా పాత్రులను, మంచి, లేదా చెడ్డ చిత్రాల ప్రసక్తినీ యిక్కడ యివ్వలేక పోయి వుండొచ్చును. అలాగే నాగయ్య, సి. ఎస్. ఆర్. రేలంగి, హేమలత, సంధ్యా, వంటి ఎప్పుడూ బాగా నటించి ప్రజాభిమానం చూరగొనే నటుల గురించి ప్రత్యేకించి రాయలేదు కూడా. పోతే 63 లోనైనా తెలుగుచిత్రాల స్థాయిని, వాటి స్వయం ప్రతిభను యినుమడింపజేసే చిత్రాలు వస్తాయనే ఆశతో— '62 లో చిత్ర "రంగాన", చిత్ర"సీమ"లోనూ పాల్గొన్న కళాకారులకు, సాంకేతికులకు, వాటిని పోషించిన ప్రేక్షకులకుకూడా శుభాకాంక్షలు చెప్పుతూ యిది ముగిస్తున్నాము.

'క్రిటిక్'



అన్నపూర్ణావారి నెం 9 చిత్రంలో సావిత్రి.



సుబ్రహ్మణ్యం సమర్పించు "తల్లిలేని పిల్లలు"లో ఒక దృశ్యం.

"మరువలేని మనిషి"

రచన: మనోజ్ కుమార్

[మేము ప్రచురిస్తున్న బొంబాయి తారల వ్యాసాలు శీర్షికలో యిది రెండోది 'హరియాలీ ఔర్ రాస్తా' నటుడు వ్రాసినదీ వ్యాసం.]

"చిత్రజగత్తులో తారాపథాన్ని అందుకోవాలని ప్రతియువకుడూ కోరుకుంటాడు. కాని షేక్స్పియర్ చెప్పినట్లు, "టు బి ఆర్ నాటుబి" అని ఆలోచించవలసొస్తూ ఉంటుంది!"



మనోజ్ కుమార్

ఆంధ్రసచిత్రవారపత్రిక పాఠకులకు శుభాకాంక్షలతో సంతకంచేసి పంపిన రచయిత ఛాయాచిత్రం.

ప్రయాణం చెయ్యవలసిన దారి క్లిష్టమయినది. ముందు పూలబాట అనుకుంటాము కాని తీరా చూస్తే ముళ్లతో నిండినట్లు తెలుస్తుంది.

నేనూ ఈ చిత్రజగత్తు కవాటం వద్దకు వచ్చి ప్రవేశించటానికి ప్రయత్నించాను. దీనిద్వారా తారాపథం అందుకుందామని వూహించాను.

చాలా కష్టాలకు లోనయ్యాను కాని ప్రయత్నం చేసి నా లక్ష్యం సాధించాను. అయినా ఏదో కొరత అనిపించింది.

చలనచిత్ర పరిశ్రమలో ఎంత పేరు సంపాదించుకున్నప్పటికీ నా జీవితంలో సంపూర్ణతృప్తి లభించలేదు. ఎందుకు ? నాకే తెలియదు. ఈ వాతావరణం క్షణభంగురంగానూ, అత్యాడంబరంగానూ ఉన్నదనా?

ఏమయినా, నా హృదయం దేనికోసమో అన్వేషిస్తోంది. ఏదో కోరికను తీర్చి అసంతృప్తితో బాధపడుతున్నానా జీవితానికి నిండుదనం ప్రసాదించా అని ప్రయత్నించింది. కాని ఎలా ?

నాకు సరిగ్గా తెలియలేదు; అర్థంకాలేదు; అంతుపట్టలేదు.

ఒకరోజు నా జీవితంలోకి ఒక మనిషి ప్రయత్నించాడు. చాలా స్థిమితం కలవాడు. అయినా నేను వెంటనే అతనికి అకర్షణకు లోనయ్యాను.

ఎందుకో చెప్పలేను కాని, అంతవరకు నేను దేనికోసం వెతుకుతున్నానో అది లభించిందని గ్రహించాను.

అవును ! ఈ వ్యక్తి మరువలేని మనిషి. నా దృక్పథాన్నే పూర్తిగా మార్చివేసిన మనిషి. నా జీవితంలో ఒక కొత్త ఆనందం, అనుభూతి, అద్భుతమయిన సౌందర్యం ఏర్పరచాడు. ఇన్ని రోజులుగా వెండితెర తారగా ఉన్నా ఈ సంతృప్తి నాకు కలుగలేదు.

అయితే ఈమనిషి ముఖంమీద గంభీరఛాయలు నాకంతగా అర్థంకాలేదు. ఒకరోజు లేని నవ్వు తెచ్చుకుని ఇతన్ని అడిగాను, ఒకచిరునవ్వు ప్రసాదించమని !

ఒక క్షణం నా వంక చూశాడు. ఆ తర్వాత ఒక ఆశ్చర్యకరమైన పని చేశాడు. ఒక చిరునవ్వు నవ్వాడు! ఈ మందహాసం చూసిన నా సంతోషం, సంతృప్తి, ఇంకా ఏవేవో విచిత్రానుభూతులు మీా కెప్పటికీ తెలియవు ! ఇలా రెండుమూడుసారులు నన్ను చూసి నవ్వాడు. ఆ పైన అంతా నవ్వే ! ఎప్పుడు కావలిస్తే అప్పుడు నవ్వేవాడు.

ఈ లక్ష్యసాధన తెన్సింగ్, హిలరీలు హిమాలయ శిఖరారోహణతో పోల్చదగినదని నే నను కుంటూ ఉంటాను. ఎప్పుడూ గంభీరంగా ఉండే ఈ మనిషి చిరునవ్వులు చిందించటం నా కెంతో సంతృప్తినిచ్చింది.

అతని మందహాసంలో ఇంద్రజాలిక గుణం ఏదో ఉంది !

అతను నవ్వితే నా బాధలన్నీ మరిచిపోగలను; కలతలన్నీ మాయమయిపోతాయి. బాగా అలిసిపోయి, ఇంటికి తిరిగివచ్చేటప్పుడు ఈ మనిషి విచిత్ర మందహాసాలు 'మాజిక్'లాగ పనిచేస్తాయి. ప్రాతఃకాల సూర్యరశ్మికి మంచు కరిగినట్లు బడలిక కరిగిపోతుంది.

ఈ మనిషి నాకు దేవుడిచ్చిన ప్రసాదం. ప్రయత్నించినంత మాత్రాన దొరికేదికాదు. ఈ వ్యక్తి 'విశిష్ట మందహాసం' సాక్షాత్తు స్వర్గలోకానికి చెందినదే అనిపిస్తుంది.

ఈ మనిషి ఎవరో తెలుసుకునేందుకు కుతూహల పడుతున్నారుకదూ !


నే రెవరోకాదు. ఇంతకుముందే నాకు కలిగిన **కుమారుడు.** ★

కొత్త శీర్షిక!

"తెరమీాద - తెరవెనుక"

వచ్చేవారమే!

నటన వేరు. జీవితం వేరు తెరమీద అగుపించే పాత్రలను ధరించే నటీనటులకు కూడా మిగతా అందరిలాగే సంసారం, బాధ్యతలూ, అభిప్రాయాలు ఉంటాయి. కన్యలూ బ్రహ్మచారులూ ఐతే కోర్కెలూ ఆశ(యా)లూ ఉంటాయి తెర వేలుపులకు తెర విలన్‌లకూ కూడా మంచీ చెడ్డా ఎడంగా ఉండవు ఆశయం ఆశా యితర్రతా ఉండకపోవు. అలాగే దర్శకులు - నిర్మాతలున్నూ - ఈ దృక్కోణం నుంచి, ప్రఖ్యాతి ప్రాచుర్యంగల సినీ కళాకారులతో తారలతో యింటర్వ్యూలు జరిపి వీలైనన్ని విశేషమైన ఛాయా చిత్రాలతో ఒక వినూత్న శీర్షికగా రూపొందించాలని మేం చేస్తున్న ప్రయత్నమే యీ కొత్త శీర్షిక. తొలి వ్యాసం వచ్చే వారమే పాఠకుల ముందుంటుంది.



ఆధునిక ప్రహ్లాద

సిగరెట్టు నర్పించు కరములు కరములు
స్త్రీ పొగడు వర్ణించు జిహ్వ జిహ్వ
సినిమాలు చూచెడి చూడ్కులు చూడ్కులు
టీ, కాఫీలకు మ్రొక్కు శిరము శిరము
డాన్సు పాటలు వినెడు వీనులు వీనులు
పేకాటపై యున్న మనము మనము
సారా తాగినవాని పదములు పదములు
బ్రాకెట్టుమీదగల బుద్ధి బుద్ధి
సినీస్టార్సును స్మరియించు దినము దినము
చచ్చు—చవటను చేయు చదువు చదువు
గొయ్యి త్రవ్వుట చెప్పెడి గురుడు గురుడు
ధనము కోరగనె యిచ్చు తండ్రి తండ్రి!!

పి. హెచ్. శ్రీరామమూర్తి (మునగాల)

* * *

ఒక ప్రముఖ పారిశ్రామికుణ్ణి జ్యూరీలో సభ్యుడుగా నియమించటం జరిగింది. మా దుకాణంలో చాలా రద్దీగా ఉంటుంది. నేను తప్పకుండా అక్కడ ఉండాలి" అని న్యాయమూర్తి గారితో మొరపెట్టుకున్నాడు.

"అంటే, మీరు లేకపోతే ఆ సంస్థ నడవదన్నమాట" అని ప్రశ్నించాడు న్యాయమూర్తి కొంచెం కోపంగా.

"అబ్బెబ్బే! నేనలా అనలేదండీ! నేను లేకపోతే పని జరగదని కాదు కాని, ఆ విషయం వాళ్లకు తెలియటం ఇష్టం లేదు." జ్యూరీ సభ్యుడు మెల్లగా గొణిగాడు.

వాగేశ్వరరావు (మద్రాసు)

* * *

"పొదుపు"

ఈ మోడరన్ డేస్‌లో
మేరేజీలు
అర్జంటుగా
అరేంజి అయిపోయి
అనవసరపు
ఖర్చులెన్నో తగ్గించేశాయ్.
మచ్చుకొక్కన్ని
మనవిచేస్తా
అవి
అచ్చు అవుతే
చదువుకోండి......
డ్రామాలోని సీనులా
లౌ మేరేజ్ లొచ్చి
ఫాదరిన్లాకి
"సెవన్ పెయిర్స్
షూస్" ఖర్చు తగ్గించేశాయి.
'డౌరీ' బిల్లు
పార్లమెంటు 'విల్లు'లా
ప్యాసై వచ్చి
ధైర్యంగానుండే 'డౌరీ'ని
చౌర్యంగా మార్చింది,
కట్నాల వర్రీని
ఒట్టి స్టోరీగా మార్చింది.
అయినప్పటికీ,
మోడరన్ స్టయిలులో
ఏదో కొన్నాగా మాత్రం
పాకెట్సు నింపుకోవటానికి
పెర్మిషనిచ్చింది.
కృష్ణా బేరేజీలా
రిజిష్టర్ మేరేజీలు
ఫైవ్ డేస్ మేరేజెస్‌ను
ఫైవ్ మినిట్సు చేసేసి,
పందిళ్ళ,
భజంత్రీల,
పురోహితుల ఖర్చులను
డెమోక్రటిక్ దేశంలో
డైవోర్సు చేసేశాయి.
ఈ ట్వంటియత్
సెంచరీలోని
పెండ్లిండ్లకు
పిండివంటలు
అసలే చేయటం లేదు.
కాని......
—హోటల్‌లో
'బ్లూలైట్సు' ప్రకాశంలో
డిన్నర్లు మాత్రం
యావరేజీగా
యరేంజి చేస్తున్నారు.

వసుపులేటి సుబ్బారావు (హైదరాబాద్.) ★



పట్ట పగల

రచన

ఇబ్రహీం

డామస్కస్ పోలీ

వేసవికాలం వచ్చేసరికి డామస్కస్‌లో ఎండ వేడి అతితీవ్రం అయిపోయి నగరంలో సంచలనం బాగా తగ్గిపోతుంది. చెంచా ఆకారంలో ఉన్న మా ఊరి తెల్లమిద్దెలు సూర్యరశ్మికి మెరిసిపోతూ ఉంటాయి. కాని పురవీధులలో తమ గాడిదలను నెమ్మదిగా తోలుకుపోయే ఫెజ్ టోపీలు తొడుక్కున్న బెడాయిన్‌లు తప్ప వేరే నర సంచారమే కనిపించదు. సాధారణంగా కిటకిటలాడిపోయే బజార్లు సయితం, సూర్యుడు అస్తమించేవరకూ తెరవరు.

కాని ఈ సమయంలో రెండు రకాల 'వేరష్ఠ'లు విజృంభిస్తారు. ఒక రకం, మానవ సంబంధం కలది, అంటే దొంగలు, హంతకులు మొదలయిన వారి సభ్యత్వంకల వర్గం. రెండవ రకం కేవలం అమానుషమయినది, అంటే, శతాబ్దాలుగా డామస్కస్‌లో బీభత్సాలు జరిపి, రెండు తడవలు నగరాన్ని నాశనంచేసిన అగ్ని.

గొప్ప చెప్పుకోవటంకాదు గాని, డామస్కస్ పోలీస్‌శాఖ ఈ రెండు రకాల ప్రమాదాలనీ కని పెడుతూనే ఉంటుంది.

జూలై నెలలో పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కి చేరిన మొదటి వార్తనిబట్టి డామస్కస్‌లో పరమ నాగరకులు నివసించే సవ్‌క్ సరవ్‌జ్ (పేట)లో అగ్ని ప్రమాదం సంభవించిందని తెలుసుకున్నాము. ఇదంతా ఈ మండుటెండ వల్లనే జరిగిందని గొణుక్కున్నాము. లేదా ఎవరో అజాగ్రత్తగా ప్రవర్తించి ఉంటారని గొణుక్కున్నాము. కాని, క్రిమినల్ ఇన్వెస్టిగేషన్‌శాఖ అధిపతిగా నాకోసం వచ్చిన 'టెలిఫోన్ పిలుపు' అందుకోగా సవ్‌క్ సరవ్‌జా నుంచి మా కాన్‌స్టేబిల్ ఒకతను మాట్లాడాడు. బాగా కంగారుపడిపోతున్నాడు : "అయ్యా, ఇది ఉత్తి అగ్నిప్రమాదంకాదు. గేట్ కవతల ఒక అమ్మాయిదేహం కనిపిస్తోంది. పొగవల్ల అంతకన్నా ఏమీ చెప్పలేకపోతున్నాను," అన్నాడు.

ఎడ్రస్‌ని పరీక్షగా చూశాను. ఆ ఇల్లు నాకు తెలియనిదికాదు. ఇటీవల క్రమంగా నశించిపోతున్న పాతకాలపు అరబ్ భవంతులలో ఒకటి. ఎత్తయిన దాని ప్రహరీగోడల వెంబడి ఎన్నిసార్లో నడిచి వెళ్లాను. గేట్ సందులలోనుంచి లోపల తోట ఇల్లూ అస్పష్టంగా కనిపించేవి. జరీదుస్తుల వ్యాపారంలో అపారంగా గడించిన ఒక వర్తకుడు స్వయంగా కట్టుకున్నాడు దానిని. పట్టుతోబాటు బంగారం నేసిన ఈ వస్త్రాలకేకదా మా నగరం శతాబ్దాలుగా ప్రసిద్ధి చెందింది! మా ప్రాచీన కళలలో ఒకటయిన దానికి ఈ ప్రమాదం సంభవించటం శోచనీయం, అనుకున్నాను నాలో నేను. కాని, అగ్ని ప్రమాదంతోపాటు మృత్యువుకూడా జరిగిన ఈ సమయంలో ఈ ఊహలకు తావు లేదనుకొని ఆ విషయం గురించి ఆలోచించటం మానుకున్నాను.

ప్రమాదం సంభవించిన చోటికి వచ్చి మేం చెయ్యగలిగినదేమీ లేదని తెలుసుకున్నాము. ఫయర్ సర్వీస్‌వారు ఎంత ప్రయత్నిస్తున్నా అగ్నిజ్వాల తీవ్రత ఏ మాత్రం తగ్గలేదు. గేట్‌ముందు పెద్ద గుంపు గుమిగూడివుంది. దానిలో కొందరు, లోపల కేకలు వినపడ్డాయనీ, పొగ మరీ దట్టంగా ఉండటం చేత ఏ విధమయిన సహాయము వీలుపడలేదనీ చెప్పారు.

వీలయినంత త్వరలో గేట్ తెరచి లోపలికి ప్రవేశించాము. ఇంటిముందు ప్రదేశంలో ఒక పద్దెనిమిదేండ్ల, అందమయిన యువతి శవం కనిపించింది. ముఖంమీద మసి మరక లున్నప్పటికీ, మృత్యువు వల్ల నిర్జీవంగా తెరుచుకుని ఉన్న నల్ల కళ్లు చూసేందుకు కష్టంగా ఉన్నప్పటికీ, ఆమె చాలా సౌందర్యంకలది అని స్పష్టంగా తెలుస్తోంది. ఎర్రటి పట్టుతో నేసిన మెత్తటి డామస్కస్ వస్త్రాలు ధరించి ఉంది. చేతులకీ, మెడచుట్టూ చక్కటి నగలు వేసుకుంది. కాని, ఆమె తెల్లటి గళభాగంమీద మాత్రం వికారమయిన ఒక ఎర్రటి గాటు కనిపించింది. ఈ గాయమే ఆమె చావుకి కారణంఅని తెలుస్తూనే ఉంది.

నిర్జీవమయిన ఆమె కళేబరంవద్ద మోకరిల్లిన నేను, ఇన్ని సంవత్సరాలుగా వివిధ రూపాలలో మృత్యువును చూసినా, ఎంతో విషాదానికి లోనయ్యాను. ఇంతలో వంటగదివైపుగా వచ్చిన ఒక కేక విని నా ఆలోచనలకు స్వస్తిచెప్పి అటు పరుగెత్తాను. ఇద్దరు ఫయిర్ సర్విస్‌వారు మరొక స్త్రీ మృత కళేబరంవద్ద నుంచుని ఉన్నారు. కొంచెం కాలిపోయి ఉన్న ఈ శవం మొదటచూసిన యువతికన్నా ఎయసులో పెద్దదయిన వ్యక్తిదని గమనించాము. అయినా ఆమెవలె ఈమెకూడా అందగత్తె అయిఉండాలి. కొదిగా నెరిసిన ఆమెజుట్టు క్రింద పెద్దగా గాయం కనిపించింది. ఈ గాయమే ఆమె ప్రాణం తీసినదని ఊహించటం కష్టంకాదు.

అగ్ని ప్రమాదమని వినుక్కున్న మామీద రెండు

నా అనుభవంలోకెల్లా పెద్ద

సే అధికారి

క్ష్యాలు పరిశోధించే బాధ్యత కూడా పడింది.

అప్పటికే మా డిటెక్టివ్‌లు గుంపులోని వారిని ప్రశ్నించి, ప్రస్తుతం ఆ ఇంట్లో ఉంటున్నవారు పోలీస్‌శాఖ (దొంగతనాల శాఖ) లో పనిచేసే హెడ్ క్లర్కు, అతని భార్య, కుమార్తె అని తెలుసు కున్నారు. పోలీస్‌వారని వినగానే, ఇదేమయినా పగ సాధింపా అని ఆలోచించాము. మతి—స్థిమితంలేని నేరస్థు డెవరయినా పోలీస్ శాఖమీద కోపం ఇలా చూపిస్తున్నాడా అనుకున్నాము......

హెడ్‌క్వార్టర్‌కి టెలిఫోన్‌చేసి, పోలీస్ కమిష నర్‌ని, కరోనర్‌ని, సాక్ష్యం తనిఖీచేసే అధికారిని, ఇతర పోలీసు డిటెక్టివ్‌లని సమావేశపరిచాము. సెగలు గ్రక్కుతున్న ఇంటినంతా గాలించాము.

తన హత్య బయట పడకుండా కప్పివేసేందుకే హంతకుడు ఇంటికి నిప్పంటించాడని స్పష్టం అయింది. మంటలకి ఆహుతికాని సాక్ష్యమంతా అగ్నిదళంవారి నీటిధారలవల్ల నాశనమయింది.

కూలిపోయిన చోటంతా వెతకగా, వంటగదిలో ఒక కొయ్య సుత్తి దొరికింది. మా ఆరబ్‌లం దానిని మాంసం కొట్టేందుకు వాడుతూ ఉంటాము. దీని బరువు సుమారు ఏడు పవున్‌లు ఉంటుంది. రెండవ—వయసులో పెద్దామె—స్త్రీని తలమీద కొట్టిన తర్వాత హంతకుడు నేలమీద పడవేసిఉంటా డని వూహించాము. దానిని చేతిలో పెట్టుకుని నుంచున్న నాకు ఒక క్షణం అనిపించింది. నా భార్య ఎంతో ఆప్యాయంగా ఈ సుత్తితో కొట్టి తయారు చేసిన 'కుబ్బిహ్'ని ఇష్టంగా తినగలనా? వంటకీ, హత్యకీ కూడా పనికివచ్చే పరికరం ఇది అనుకున్నాను.

ఇంకా శోధించగా సుత్తి దొరికిన చోటే ఒక అద్దం ముక్క దొరికింది. ఇది విస్కీసీసా విరిగి నదా, లేక బయటపడిఉన్న యువతి గొంతు కోయ టానికి కత్తిగా వాడటానికి విరగకొట్టిన ముక్క అయిఉంటుందా అని ఆలోచించి చూశాను.....

వైద్య నిపుణులు ఇంతలో తమ రిపోర్ట్ ఇచ్చారు. పెద్దామె తలమీద తగిలిన దెబ్బకి వెంటనే చని పోయిఉండాలి కాని, ఆమె శవాన్ని ఇంకొక చోటు నుంచి వంటగదిలోకి లాక్కుని వచ్చిన సూచనలు కనిపించాయి. యువతిని గొంతు కోసేముందు గొంతు పిసికి చంపి, శవాన్ని బలంగా ఇంటిముందు బయలు ప్రదేశం మధ్యకు విసిరి వేసినట్లు కనిపించింది.

ఇద్దరు వనితల దేహాలమీదా విలువగల నగలు ఉన్నాయి కాబట్టి దొంగతనం ఈ హత్యలకు కారణ కాదని ఊహించాము. బలాత్కారం చేసిన సూచన వయితం ఏమీ కనిపించలేదు.

అప్పుడు తోచింది నాకు, ఇంటి యజమాని ఏడీ? ఇంత జరిగిన తర్వాత భార్యా బిడ్డల గతి ఏమయిందో తెలియకుండా ఉంటుందా? తెలిసినవాడు అమాంతం అక్కడికి పరిగెత్తుకుంటూ రాడా?

గంట ఎంత అయిఉంటుందో అని చేతి—గడ్డి యారంవంక చూశాను. ఇంతలో ఒక డిటెక్టివ్ వచ్చి, ఇంటాయన ఈ దుర్వార్త విని ఆఫీసులోనే స్పృహ కోల్పోయాడని చెప్పాడు. ఎందుకయినా మంచిదని అతను కోలుకొని, ఇక్కడికి వచ్చిన తర్వాత ఒక కంట కనిపెట్టడం మంచిదని నిశ్చ యించుకున్నాను.

తోపరికి వస్తున్న ఒక టాక్సీకి దారి ఇచ్చేందుకు జనం ఇటూ, అటూ జరుగుతున్నారు. అది ఆగిన తర్వాత అమితాందోళన ముఖంనిండ స్పష్టంగా కనిపిస్తున్న ఒక వ్యక్తి ఏడుస్తూ బండి దిగాడు.

"నా బిడ్డ ఏదీ? ఎక్కడ?" అని పిచ్చిగా అరిచాడు.

"బిడ్డ ఎవరు?" అని అడిగాను నేను. "ఆ చిన్నానిడ గురించి మాట్లాడుతున్నారా? ఆమె......"

"కాదు, కాదు! మరిహ్ చనిపోయిందని నాకు తెలుసు. నే నడిగేది యామిన్ గురించి! నా బిడ్డ! ఎక్కడుంది?"

నేను నిర్ఘాంతపోయాను. ఏమిటీ, మూడు హత్యలా? లేక, నేరాలను చూసిన శిశువుని దొంగి లించుకుపోయారా? అలా కాకుండా, శిశువుని దొంగిలించుకుపోయే సమయంలో ఇదంతా అనుకో కుండా జరిగిందా? ఏది ఎలా ఉన్నా, అదృశ్యం అయిన ఆ చిన్నపిల్లకోసం వెంటనే వెతకటం ప్రారం భించటం మా కర్తవ్యం.

యామిన్—తండ్రి శోకం ఉపశమించేందుకని కొంచెం మత్తుమందు ఇప్పించి ప్రశ్నించడం మొదలు పెట్టాము. అతని బిడ్డకి మూడున్నర సంవత్స రాలు. నల్లని జుట్టు, పిల్లికళ్ళు, కొంచెం ముద్దు మాటలు. అప్పటికి ఆమె దుస్తులేమి ధరించిందో అతనికి తెలీదు.

గుంపులో జనం ఒక్కొక్కరినీ ప్రశ్నించాను. ఎవరికి తోచింది వారు చెప్పారు. కాని, ఉపయోగ పడే సమాచారం ఏదీ బయట పడలేదు. ఇంటిలో నుంచి మనుష్యులు వచ్చి పోవటం ఎవరూ చూడ లేదు. ఇంతకుముందే చెప్పిన కేక మించి వేరే శబ్దా

పరిశోధన: యదార్థ గాథ-!

పట్టపగలు హత్య

లేమీ ప్రత్యేకంగా ఎవరూ గమనించలేదు. అసలు ఈ పేటలో అసందర్భమయిన సంఘటనలు సాధారణంగా జరగవు. ఇప్పుడు కూడా ఎవరూ ఏమీ చెప్పలేదు.

అయినా రెండు — మూడు సయితం అయి ఉండవచ్చు—హత్యలు ఈ రోజునే జరిగాయి. మానవ జాతి ఎప్పటికి అహింస అలవరచుకుంటుంది ? ఎప్పటికయినా తోటివారిని చంపటం మాను కుంటారా? ప్రపంచంలోకెల్లా అతి పురాతనమయినదని ప్రసిద్ధి చెందిన ఈ డామస్కస్‌లో జరగవలసిన నేరమేనా ఇది? ఈ నాటికయినా హత్య పరమపాపమని తెలుసుకొనవలసి ఉండినకాలము. కాని, ఇంకా తెలుసుకోలేదని ఈ హత్యలు విరూపిస్తున్నాయి.

ఈ ఆలోచనలతో నా సహనం నశించింది. ఇది పోలీస్ వారికి ప్రమాదకరం. అదృశ్యం అయిన బిడ్డకోసం అన్ని మూలలా గాలించవలసినదని ఉత్తర్వు జారీ చేయించాను. ప్రతి పోలీస్ స్టేషన్, రోడ్ పెట్రోల్, ట్రాఫిక్ ఆఫీసర్, రేడియో స్టేషన్ ఈ అన్వేషణలో పాల్గొనే ఏర్పాటు చేయించాను. సమాచారం ఏమి తెలుస్తుందో అని హెడ్ క్వార్టర్స్‌లో ఎదురుచూస్తూ కూర్చున్నాను.

రెండు గంటలు అన్ని యుగాలుగా నడిచాయి. ప్రతి సెకండూ హంతకుడు మాకు దూరమయి పోతున్నాడని భావించాము. ఏమీ తెలియలేదు. మాయమయిన బిడ్డ ఎంత ప్రమాదంలో ఉందో కదా—అసలు బ్రతికుంటే—అనుకున్నాము.

మా నిస్పృహకి అంతులేదు. ఇక లాభం లేదేమో అనుకుంటూ ఉండగా రేడియోలో ఒక వార్త వచ్చింది. డామస్కస్ పాత ఊరు పరిసరాలలో మొక్కా దిక్కుగా మా వర్ణనకి సరిపోయే ఒక బిడ్డ రోడ్డుమీద ఒంటరిగా తిరుగుతోందిట.

మా అన్వేషణ ముగిసిందని నమ్మలేకపోయాము కాని, బిడ్డను చూసిన తర్వాత మా సందేహాలు నివృత్తి అయ్యాయి. ఆమె ఎడమ చేతికి కట్టిన బంగారు తాయెత్తుమీద ఆమె పేరు వ్రాసిఉంది. అయినా ఇంత చిన్నపిల్ల సాక్ష్యమేమి ఇస్తుంది? భయం, దుఃఖం, అలసట, ముద్దుమాటలు—ఇవన్నీ కలిసి మాకేమీ అర్థంకాలేదు. ఎవరువచ్చి ఆమెను తీసుకు వెళ్ళారో చెప్పలేకపోయింది. ఒక మాటే తిరిగి తిరిగి చెప్పింది: 'మామయ్య, ఈ మామయ్య' ఎవరో తెలుసుకుందామని ప్రయత్నించాము.

ఇతను ఒక వార్తాపత్రిక కార్యాలయంలో పని చేస్తాడు. నేరం జరిగిన ఉదయం ఆఫీసుకి వచ్చాడుట కాని, సెలవు తీసుకుని వెళ్ళిపోయాడుట. ఎక్కడికో ఎవరికీ తెలియలేదు.

నేరస్థుడు తను నేరంచేసిన స్థలం దగ్గరికి వచ్చితీరుతాడంటారు. ఇదొక పెద్ద లోక సామాన్యం అయిపోయింది కాని, అందులో కొంత నిజం లేకపోలేదు. పశ్చాత్తాపంవల్లనో, సాక్ష్యం మిగిలితే నాశనం చేదామనో, మరేదయినా ఉత్కంఠ ప్రేరేపించటంవల్లనో నేరస్థులు చాలామంది అక్కడికి రావటం అపరాధ పరిశోధనతో పరిచయమున్న వారందరికీ తెలుసు.

ఈ ఊహతో కాలిపోయిన ఇంటివద్ద పలు గురు డిటెక్టివ్‌లను కాపలా ఉంచాము. త్వరలోనే మాకొక 'టెలిఫోన్ కాల్' వచ్చింది. ఎవరో ఒక వ్యక్తి ఆ చుట్టుపట్ల తిరుగుతున్నాడుట. అతని వాలకం అనుమానం కలిగించేట్లుగా ఉందిట.

"చుట్టుపట్ల జనం ఏమనుకుంటున్నారో అత్యంతాసక్తితో వింటున్నాడు" అని చెప్పాడు మా డిటెక్టివ్. "ప్రతివారినీ, మీ అభిప్రాయం ఏమిటి, మీ అభిప్రాయం ఏమిటి అని అడుగుతాట్ట గాని, తనేమనుకుంటున్నాడో చెప్పడుట."

మాతో ముగ్గురం చిన్నపిల్లను వెంటబెట్టుకుని అక్కడికి వెళ్ళాము. కారు తలుపు తెరిచానో లేదో, యామిన్ "మామయ్యా" అని అరుస్తూ పరిగెత్తుకుని వెళ్ళి ఒక వ్యక్తిని చుట్టేసుకుంది. ఇంతకన్నా వేరే రుజువేం కావాలి? ఆ వ్యక్తిని అరెస్టు చేశాము.

ఇతని పేరు అబ్దుల్ వహాబ్. సక్కా అమీనా యామిన్—తల్లికి సోదరుడు. వయస్సు ముప్ఫయ్ పైగా ఉంటుంది. మా ప్రశ్నలకి ఏమాత్రం జంకలేదు. తన సహోదరి టెలిఫోన్‌చేసి పిల్లని షికారుకి తీసుకు వెళ్ళమని అడిగిందిట. యామిన్‌ని సొంత కూతురులాగే చూసుకునేవాడు కాబట్టి, 'తప్పకుండా' అని ఒప్పుకున్నాడుట. తను వచ్చేసరికి ఇంట్లో అంతా సవ్యంగానే ఉందిట. ఏదో తోటపని చేసుకుంటున్న యామిన్—తల్లి కూడా మామూలుగానే కనిపించిందిట.

తన కథకి రుజువు చూపించగలవా అని అడిగితే అమీనా, కొంచెంసేపు ఆలోచించి, "ఆహా, మా పత్రికలో రిపోర్టర్‌గా పని చేస్తున్న హామీన్‌తో కలిసి ఒక కూల్‌డ్రింక్ తాగాను" అన్నాడు.

హామీన్‌కి టెలిఫోన్ చేశాము. అతను నా కేమీ తెలియదన్నాడు! అమీనా మరికొంచెం ఆలోచించి, "అసలు హామీన్ ఒక వేశ్యాగృహం నడుపుతున్నాడు. పోలీసులకి దూరంగా ఉండటం మంచిదని ఇలా చెబుతున్నాడు" అన్నాడు.

నేను అతన్ని పరీక్షించడం మానలేదు. అమాంతంగా నా చూపు అతని ఎడంచేతివైపు మరలింది.

గోటికింద ఎర్రగా కన్పించింది "రక్తం కాదేమో" అనుకున్నాను. "సిరాఏమో!" గోటిక్రింద మయిలగా కూడా కనిపించింది. దేనినీ అశ్రద్ధ చేయరాదని నాలో ఒక 'అంతర్వాణి' హెచ్చరించింది.

పరిశోధనలు చేయగా గోటిక్రింద మయిల పదార్థంలో నెత్తురు ఉందని తేలింది. ఆ తర్వాత 'మామయ్య'గారు చితికిపోయారు.

"నా జీతంతో బతకటం కష్టం. సుఖంగా జీవించటం నా కలవాటు. నా కుటుంబం ధనవంతమయినదే కాని, నాకేమీ ముట్టదు. ఇది నా పరువుకే నష్టం.

"మా అక్కయ్య మంచిదే. నాకు కావలసినప్పుడెల్లా ధన సహాయం చేసేది. గతరాత్రి జూదంలో చాలా పోగొట్టుకుని, పొద్దునే ఆవిడ ఇంటికి వెళ్ళాను. గేట్‌దగ్గర యామిన్ ఆడుకుంటోంది. మా అక్కయ్య కుట్టుమిషన్‌మీద పని చేసుకుంటోంది.

"ఇదీ, అదీ మాట్లాడిన తర్వాత వచ్చిన పని చెప్పాను. "నా దగ్గర ఇవాళ డబ్బులేదు' అంది. నేను మరీ వత్తిడి చెయ్యగా 'విసిగించక! లేదంటూ ఉంటే!' అంది.

"అప్పుడు నా కొక దురుద్దేశం కలిగింది. ఆమె ఇంటిలో దాచుకున్న నగలు తీసుకుంటే? 'అక్కయ్యా, నీ నగలు కావాలి' ఆమెవైపు ఒక అడుగు వేశాను.

"ఆమెకి కోపం వచ్చిందని వెంటనే గ్రహించాను. "ఛీ విశ్వాస ఘాతకుడా!' అని అరిచింది. 'మా అమ్మ పెట్టిన నగలోదో చేస్తావా? ఇన్ని రోజులుగా ఊరుకున్నానుగాని, ఈ రాత్రి మా ఆయనతో నీ నడవడి ఎలా చెడిపోయిందో చెప్తాను!'

"ఆమె కోపం నాకు కోపం తెప్పించింది. పిచ్చెక్కినట్లయింది. వంటగదిలోకి వెళ్ళి 'కుబ్బీహ్' సుత్తి కనిపిస్తే, అది తీసుకువచ్చి నావెంటే రాబోయిన ఆమె తలమీద కొట్టాను. ఆమె పడిపోయింది. పడిపోయిన ఆమె దేహాన్ని లోపలికి ఈడ్చివేశాను.

"నా పెద్ద కోడలు, మరిహో కేకలన్నీ విని పరిగెత్తుకునివచ్చి, తన తల్లి కిందకు వాలటం చూసింది. వెంటనే సహాయంకోసం అరవటం మొదలుపెట్టింది. ఆమెను ఆపాలి! వెళ్ళి గొంతుక పిసికి వెయ్యటం ప్రారంభించాను. ఇది తేలిక పనికాదు. చనిపోయిందో లేదో తెలీలేదు. అద్దం ఒకటి పగలకొట్టి కంఠం మీద రక్తనాళం తెగగొట్టాను.

"కోపం పోవటంతో ఆలోచనలు దారిలోకి రావటం మొదలుపెట్టాయి. ఎలాగయినా నేను చేసిన పనులు కప్పి పారెయ్యాలని నిశ్చయించాను. సాక్ష్యం నాశనం చెయ్యాలనుకున్నాను. ఇంటి నిండా మానెపోసి నిప్పంటించాను. ఇంటిలో దాచిన నగలు తీసుకుని బయటకి పరిగెత్తాను.

"యామిన్ ఇంకా ఆడుకుంటూనే ఉంది. నామీద రక్తపు మరకలు కనిపించకుండా ఆమెను అడ్డుపెట్టుకుని, షికారుకి వెడుతున్నామని చెప్పి ట్రామ్‌వస్తే దానిలో ఎక్కాను.

"వేరే విశేషం ఏమీ జరగలేదు. ఇంటికి వెళ్ళి బట్టలు మార్చుకుని యామిన్‌ని వీధిలో పిల్లలతో ఆడుకోమని వదిలేసి మా అక్కగారి ఇంటికి తిరిగి వచ్చాను; ఏం జరుగుతోందో చూద్దామని..."

నేరస్థుడు ఎప్పుడూ నేరం చేసిన ప్రదేశానికి వచ్చితీరుతాడనే సిద్ధాంతం నిజమవడంవల్లనే హత్య జరిగిన పన్నెండు గంటలలోపల ముద్దాయిని పట్టుకోగలిగాము.

వారం తిరిగేలోపల అబ్దుల్ వహాబ్ సక్కా అమీనాను ఉరి తీశారు. ★

నా అనుభవంలో కెల్లా
పెద్ద పరిశోధన-2
'నవ్వులొలికే
హంతకుడు!'
డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్
జాన్ హ్యానీ రచన
లండన్.



పడమట దిక్కంతా రక్తవర్ణందాల్చి, అస్తమించిన సూర్యునికోసం రోదిస్తున్న ప్రకృతి కాంతి ఎర్రనికళ్ళలా ప్రకాశిస్తోంది. గుబురుగా పెరిగిన చెట్లక్రిందకి చీకటి తక్కుతూ తారుతూ దాగుడుమూతలాడుతూ చేరుకుంటోంది. మాటు గట్టిన కోయదొరలంతా బరిసెల్నీ, బడితల్నీ భుజాన కట్టుకుని నెమ్మదినెమ్మదిగా గుడెంకేసి బయలుదేరుతున్నారు. రంగనాయనింగారు బరువైన తుపాకీని భుజాన వేసుకుని మాటుమీద కెక్కి కూర్చోవాలని ఉబలాట పడుతున్నారు. ఆయన భార్య విశాలాదేవి మాత్రం కళ్ళకానుతున్న ప్రకృతి సౌందర్యాన్ని ఏ మాత్రం బీరుపోకుండా తనివితీరా ఆస్వాదిస్తున్నారు. రెల్లుగడ్డిమీదుగా జిమ్ముమంటూ వీస్తున్న పిల్లగాలి తెమ్మెరలకి తుమ్మెద రెక్కల్లా ఎగిరుతున్న ఆమె నీలకుంతలాలూ, తేపతేపకూ తొలగిపోతూ ఆకాశంలోని నిండుజాబిల్లిని, క్రింద నున్న కోనేరులో ఆ జాబిల్లినీడనీ ఒక్కసారే చూపిస్తూ, మూసేస్తూ ఉన్నమబ్బుతెరలా ఆమె అలా, ఎమిలుపకా చూస్తూ, వీపుమీది తుపాకీ బరువునికూడా మర్చిపోయి, మంచుని ఉన్నాను. పల్లమద్ది ప్రామికి కట్టిన తెల్లని మేక ముసురుతున్న చీకట్లో బలికి సిద్ధంగా ఉన్న పల్ల మేక అవతారాన్ని దాలుస్తూ, కూతవేటు దూరాన గూడా లేని తన ఆత్మీయులకు దీనంగా అరుపులతో వీడ్కోలు చెబుతోంది.

ఒక నిండు ప్రాణాన్ని బలిచేసి, ఇంకొక నిండు ప్రాణాన్ని బలిగొనే క్రూరమైన పులివేట అది. ఎన్ని పెద్దపులుల రక్తపుటేరుల్లోనో చేతులు కడుక్కున్న నాకు హృదయం శిలారూపందాల్చి ఉండవలసిందే. కాని ఇటువంటి సమయాలుమాత్రం నాలో మానవత్వాన్ని ఎప్పటికప్పుడు పెల్లుగక్కిస్తూనే ఉంటాయి. మేకయొక్క దీనారావాలు నా ప్రాణాలు తోడి వేస్తూనే ఉంటాయి. చివరకు వేటయొక్క కైపులో ఈ దృశ్యం మరచిపోతాగాని అంతదాకా మండేగుండెతో వేటలోకి ప్రవేశించిన నన్ను నేనే తిట్టుకుంటూనే ఉంటాను. కాని ఈ నాడు ఒక యువతికి చేరువగా వేటకి ఉపక్రమిస్తున్న నాకు, మేక అరుపులోని దీనభావం కన్నా తన ప్రియురాలికోసం తపించిపోయే వియోగ విరహభావాలే కనిపిస్తున్నాయి. స్త్రీ అందంలో, సాన్నిధ్యంలో అంత మహత్తరార్థం ఇమిడిఉందని అంతవరకు నాకు తెలియనేలేదు.

రంగనాయనింగారితో పరిచయమై ఒకరోజు కూడా ఇంకా పూర్తిగా గడవనేలేదు. ఆనాడు తెల్లవారుజామున తనకు సహాయంచేసే నెపంతో జగ్గంపేటలో తన కారెక్కించుకున్నారాయన. ఆయన కారులో ఎక్కిన మరుక్షణాలనుంచి విశాలాదేవి అందచందాలు, యవ్వనం నన్నాకర్షించాయి. బహుశా దానికి కారణం ఆమె అందచందాలు, యవ్వనం మాత్రమే కాదేమో. దాదాపు ఏభై అయిదేళ్ల వయసుకి పైబడి నెరసిన కోరమీసాలు, బలంగా లావుగా క్రొవ్వెక్కిన శరీరంతో, విలసిల్లుతున్న దొరగారికి, వయసులో, పరువంలో ఉన్న రెండవభార్య అవడం అయిఉండవచ్చు. ఏమైనా ఈ వేట నెపంతో ఆమె పొందుని ఆశించాలని, ఆమెను జయించాలనీ ఒక విధమైన వెర్రికోరిక నాలో నా ప్రమేయం లేకుండానే ప్రవేశించింది. దట్టంగా పెరిగిన అడవిలో జనన మరణాలు నిత్య

సంఘర్షణతో కొట్టొచ్చినట్లు కనబడే సుకుమార రూపాన్ని హృదయరూపంతో క్షుద్రభావాలతో విలువకొన్నాను. కఠిన జీవితానికి అలవాటుపడి కండలు తిరిగిన శరీరంతో, యౌవనోద్రేకంతో వేడి రక్తం ఉప్పొంగే ఎఱ్ఱ, వృద్ధుడూ అశక్తుడూ అయిన తన భర్తతో పోల్చిచూసుకుని, ఆయన కన్నుగప్పి నన్ను చేరడానికి ఉవ్విళ్లూరుతూ ఆమె ఉంటుందని కలలు గంటున్నాను. వింతప్రకృతి యొక్క నూతన సౌందర్యాన్ని కన్నార్పకుండా చూస్తున్న ఆమె చక్కని మనకబారే కళ్లవెనక నా రూపమే తాండవమాడుతున్నదని ఆశిస్తున్నాను. ఆ ఆశ నిజమేనేమో!

కన్నుతెరచి మూసేలోగా అంధకారం జగత్తుని పూర్తిగా ఆవరించింది. ఇక నేలమీద ఉంటూ ఉండడం ప్రమాదమని నేనూ, ఆమెకూడా జాగ్రత్తగా చెట్టెక్కి రంగనాయనింగారి చేతి అందుకొని మాటులోకి ప్రవేశించాం. శుక్లపక్షపు చందమామ నెమ్మదిగా వినువీధికెక్కి లేత వెలుగుతో లోకాన్ని ముంచెత్తుతున్నాడు. కీచురాళ్ల రొదతో చెవులు పేలిపోతున్నై. ఎన్నో కోమలమైనవీ, కఠోరమైనవీ వింతధ్వనులు లీలగా వినిపిస్తున్నై. అరచిఅరచి అలసిపోయిన మేకపోతు హాయిగా సుషుప్తావస్థలో మునిగితేలుతోంది. చెట్లక్రింది నేల హాయిగా చల్లగా ప్రకాశిస్తున్న వెన్నెలను అనుభవించలేక అడ్డుగా ఉన్న వృక్షరాజాలను తిట్టుకుంటోంది. నాకూ, విశాలకూ మధ్యగా కూర్చునిఉన్న రంగనాయనింగారిమీద నా వూహ కూడా అలాగే ఉంది.

రామణీయకమైన ప్రకృతి ఒక్కుమ్మడిగా భీతావహంగా మారిపోయింది. ఒక్కసారిగా ఉలిక్కిపడి, పడుకొనిఉన్న తెల్లమేక హఠాత్తుగా లేచి నుంచుని వెర్రిగా అరవడం ప్రారంభించింది. ఏ పెద్దపులికోసం దొరగారూ, ఆయన శ్రీమతి ఆత్రంగా వేచిఉన్నారో ఆ పులి చేరువగా ఉంది. ఇంకొక సమయంలో అయితే నేను తుపాకిని గురిగా పట్టుకుని మేకయొక్క జీవితాన్ని రక్షించడానికి సిద్ధంగా ఉండి ఉందును. కాని ఈ నాడు మలినమైన నా హృదయం ఇటువంటి విషయాలను పట్టించుకోవడం లేదు. జరగబోయేదానికి ఎదురుచూస్తూ అలాగే కూర్చునిఉన్నాను. ప్రబలమైన భయంతో గొంతుక తీరవోయి, మేక అరపులు తగ్గించివేసింది. మెడకి కట్టిన పలుపుత్రాడును విడిపించుకోవాలని విశ్వప్రయత్నంచేసి విఫలమైపోయింది. గిట్టలతో భూమిని బలంగా తంతూ గిలగిల్లాడిపోతూ గింజుకుంటోంది. తన జన్మలో ఒక్కపులినైనా చంపాలని చూస్తున్న విశాలదేవికి గురి జాగ్రత్తగా చూపిస్తూ ఆమె చెవిలో గుసగుసలాడుతున్నారు రంగనాయనింగారు. ఉన్నట్లుండి మాకు కుడివైపుగా ఏపుగా పెరిగిన గడ్డిదుబ్బుల్ని చీల్చుకుంటూ, వెన్నెల వెలుగులో నిగనిగలాడుతున్న చక్కని పెద్దపులి ఇవతలి వారికి బాణంలా దూసుకుంటూ, నిస్సహాయంగా, జాలిగా, తెల్లబోయి నుంచున్న మేకమీది కురికి ఆక్రమించుకుంది. ఆ బీభత్స సంఘటనకూడా నాలో తీయని ఊహలనే కలిగించడం, ఇప్పుడు చెప్పుకుంటే నాకే సిగ్గువేస్తోంది. ఇంతలో కంగారు కంగారుగా విశాల చేతిలోని తుపాకి నిప్పుకక్కుతూ రెండుసార్లు ప్రేలింది; చెవులు దిబ్బెళ్లు పడేటట్లు

మణి పద్మేహం

చేస్తూ. వికారంగా గాండ్రిస్తూ, ఘీట్టిస్తూ మేకని వదలి మెరుపుతీగలా దూరాన్న ఉన్న అడవి ముళ్లపొదలలోకి మాయమైపోయింది పెద్దపులి. కాళ్లని నీరసంగా ఒకసారి తన్నుకుని నిశ్శబ్దంగా స్తబ్ధంగా ఉండిపోయింది మేక. ఒక్కసారిగా జీవనచలనం ఆగిపోయినట్లు, ఉరుముల, పిడుగుల ఫెళఫెళార్భాటాలతో విజృంభించిన తుఫాను చెల్లాచెదరై మాయమైపోయినట్లు ప్రకృతికూడా నిశ్శబ్దంగా స్తబ్ధంగా మారిపోయింది. ముగ్గురమూ ఊపిరి బిగపట్టి శూన్యంలోకి చూస్తూ పులి వెళ్లిన వైపు నుండి దాని ధ్వనులకోసం వేచికూర్చున్నాము. అరగంట నెమ్మదిగా గడచిపోయింది. నిశ్శబ్దం ఇంకా తాండవనృత్యం ఆపలేదు. 'ఏం జరిగిందో చూసి వస్తాను' అని నెమ్మదిగా రంగనాయనింగారి చెవిలో ఊది, విశాల—వీపుని రాచుకుంటూ, వద్దామనుకుంటున్న మధుర భావాలను తొక్కిపెట్టి క్రిందికి దిగాను. తన తుపాకీని జాగ్రత్తగా పట్టుకొని నా రక్షణ

"మా పత్రిక ప్రత్యేకం" అనే పేరు సంపాదించుకున్న ఒకానొక వార్తాపత్రికలో ఓరోజు యిలా ప్రకటన పడింది:

"ఫలాని సర్వారాయుడుగారి ఇల్లు తగలడిపోయిందని మొదట మేమే ప్రకటించాం. ఆ వార్త శుద్ధ అబద్ధమని మళ్ళీ మేమే మొట్టమొదటగా సగర్వంగా ప్రకటిస్తున్నాము."

వాగేశ్వరరావు (మద్రాసు)

భారాన్ని మోస్తున్నారు రంగనాయనింగారు. నా తుపాకీ ట్రిగ్గర్‌మీద అలవాటైన వ్రేళ్లను జాగ్రత్తగా పట్టుకొని అడుగులో అడుగువేసుకుంటూ మేకని సమీపించాను. పులికోరలు లోతుగా మెడలో దిగిపోవడంవల్ల మేక చచ్చిపోయింది. కాళ్లని నిగడదన్ని, మృత్యుదేవత సాన్నిధ్యానికి చేరుకున్న ఆ మూగజీవిని చూసి రెండు నీటిబొట్లు కార్చాను. పులి అడుగుజాడలు చుట్టూ ఖంద్రదొక్కిపెట్టున్నాయి. అక్కడక్కడ రెండుమూడు చిన్న ఎర్రని నెత్తురు మడుగులుకట్టిఉన్నాయి. అంటే బెబ్బులి దెబ్బతిన్నదన్నమాట. ముళ్లపొదలోకి మాయమైనాక, పులివద్దనుండి ఏ విధమైన ధ్వని రాలేదు. చనిపోయి అయినా అయిఉండాలి, లేక పారిపోయి అయినా అయిఉండాలి. కారిన నెత్తురునుబట్టి చూస్తే మొదటిది అసంభవమనీ; రెండోది మాత్రమే బహుశా జరిగిఉండాలని ఊహించాను. పైన వెన్నెల విరగ గాస్తున్నా నేలంతా చెట్ల నీడతో గాఢాంధకార మిళితమై ఉంది. అందువల్ల చేయగలిగిందేమీ లేదనుకుని, తిరిగి మాటుని చేరుకొని చూసిన విషయాలన్నీ చెప్పాను. రంగనాయనింగారు కూడా నా ఊహలతో ఏకీభవించారు. విశాల తనకి అనుభవం ఎక్కువ లేదని చెప్తూ గురి తప్పి

పోయినందుకు విచారం వెళ్లబుచ్చింది. జరిగినదానికి చింతించి లాభంలేదనీ, ముందు జరగవలసింది ఆలోచించాలనీ మేమిద్దరమూ చెప్పాము. దెబ్బతిన్న పెద్దపులి అతి ప్రమాదకరమైనది. దానిని పట్టుబెట్టేదాకా ప్రజలవరికీ నిద్రలుండవు. అందువల్ల దానిని చంపేదాకా వెనుతిరగకూడదని నిశ్చయించుకున్నాము.

రాత్రంతా ఏ విశేషమూ లేకుండా గడచిపోయింది. అరుణకాంతి ప్రసరించగానే నేను, రంగనాయనింగారు, చెట్టుదిగి ముళ్లపొదవైపుకి నడిచాం. దారిలో అక్కడక్కడ నెత్తుటిచారికలు కనిపించాయి. జాగ్రత్తగా పొదని గాలించాం. దాదాపు రెండు ఫర్లాంగుల దూరంలో పులి రాత్రంతా గడిపి. మేము రావడానికి ఒక అరగంట ముందే విడిచిపెట్టి వెళ్ళిన చోటు కనిపించింది. అక్కడక్కడా ఒక చిన్న రక్తపు మడుగు బంకలాగా ఎండిపోయి కనిపించింది. పులి అడుగుజాడల్లో మూడుమాత్రమే కానవస్తున్నై. దాన్నిబట్టి ముందు ఎడమకాలికి బలమైన దెబ్బ తగిలి ఉంటుందని ఊహించాం. పులికి ఎక్కడ దెబ్బ తగిలినా అది చాలా క్రూరంగా మారిపోతుంది. అందులోనూ కాలిదెబ్బ మరీ ప్రమాదకరమైనది. వేగంగా పరుగెత్తి ఆహారాన్ని పొందడం పులికి దుర్లభమై పోవడంవల్ల, తేలికగా దొరికే నరమాంసం కోసం అర్రులు జాచవచ్చు. పులి నరభక్షకగా మారిపోవచ్చు. దాన్ని చంపితీరాలనే నిర్ణయాన్ని ఇంకొంచెం బలపరుచుకుని వెనుతిరిగాం.

ఆ రోజంతా పులిజాడలు గాలించడంలోనే జరిగిపోయింది. అది గాయపడిన చెట్టునుండి ఒక మైలుదూరంలో ఉన్న కొండచరియలోకి వెళ్లినట్లు తెలుసుకొన్నాం. కాని ఆ చరియ అంతా బండరాళ్లతోనూ, దట్టంగా పెరిగిన పొదలతోనూ ఏపైన చెట్ల దుబ్బులతోనూ నిండి ఉండడంవల్ల పులిజాడ ఏ మాత్రం తెలియలేదు. రాత్రంతా నిద్రలేకపోవడంవల్లా, ఎండలో తిరగడంవల్లా రంగనాయనింగారికి ఘోరమైన తలనొప్పివచ్చింది. ఆయనను కోయగూడెంలోని ప్రయాణికుల వసతి గృహంలో అట్టేబెట్టి మధ్యాహ్నం నేను ఒంటరిగా బయలుదేరాను. పచ్చని వాతావరణం కన్నుల పండువుగా మనసుని ఆహ్లాదపరుస్తూఉంటే నా మనసులోకి తీయని భావాలు తిరిగి ప్రవేశించినై. కొంచెం తిరిగేసరికి బడలి, మంచంపట్టిన రంగనాయనింగారు, చిక్కని యవ్వనపు బింకంతో, వరువంతో మగతనాన్ని సవాలుచేస్తున్న విశాల మనోహర రూపమూ మనసులో వెల్లివిరిసినై. ఈ రాత్రి విశాలని నా దాన్నిగా చేసుకోవాలి అనే వెర్రిఊహ మనసులో మొలకలెత్తి అలా అలా పెరిగిపోయి ఊడలు దింపడం మొదలుపెట్టింది. ఒక మైలు అర్థం లేకుండా తిరిగి వెనక్కి వచ్చేశా.

బంగళా చేరేసరికి తలకి కట్టు కట్టుకొని రంగనాయనింగారు, చక్కగా హృద్యంగా ముస్తాబై విశాలాదేవి కాఫీ త్రాగుతున్నారు. నేను కూడా వారితో కూర్చుని కాఫీ త్రాగుతూ 'నిన్న రాత్రి చచ్చిన మేక ఇంకా అక్కడే ఉన్నది. ఇవాళ కూడా మాటువేస్తే మంచిది' అని చెప్పాను. 'ఒకసారి దెబ్బతిన్న పులి అక్కడికి మళ్లీ రాదేమో' అని దంపతు లిద్దరూ సందేహించారు. అలా రావడం దాదాపు అసంభవమని నాకూ తెలుసు. కాని, ఏ మంచి సమయంకోసం ఎదురుచూస్తున్న నేను అది కప్పి

పుప్పి, ఆకలి పెద్దపులిచేత ఎటువంటి సాహసా నైనా చేయిస్తుందనీ, అందులోను కుంటి దవడంవల్ల తన సహజాలు ఆహారాన్ని ఎలాగో సంపాదించడం అసాధ్యం కాబట్టి చచ్చి సిద్ధంగా ఉన్న మేకని భక్షించేందుకు, గుండుదెబ్బని సహితం లెక్కచేయకుండా వచ్చితీరుతుందనీ వాదించాను. అంతేకాకుండా ఈసారి కుంటికాలుతో అది వెంటనే తప్పించుకు పోలేదనీ, అందువల్ల విశాల ఒక పులి నైనా చంపడం సాధ్యమవుతుందనీ కూడా అన్నాను. నా మాటలు విశాలాదేవి మనసులో గాఢంగా నాటు కొన్నట్లున్నై. మళ్లీ రాత్రికి మాటు వేయ డానికి నిశ్చయించుకుంది. ఆరోగ్యం బాగా లేక పోవడంవల్ల రంగనాయనింగారు ఇష్టం లేకపోయినా రాకుండా ఉండిపోవలసి వచ్చింది. మొత్తం మీద రాత్రి పూర్తిగా చీకటి పడకుండానే నేనూ, విశాల, దొరగారి నౌకరు రామయ్య బయలుదేరాం. దారి లోనే ఎవరికీ తెలియకుండా రామయ్యకి నేను పెరికి మందు పోశాను. అసలే వేటంటే అను భవమూ, ఇష్టమూ లేని రామయ్య అడవిలో కంటూ దావడానికి ధైర్యంచాలక ఒక ఆరమైలు ఇవతలే ఒక ఎత్తయిన చెట్టుమీద రాత్రి గడప డానికి నిశ్చయించుకున్నాడు.

చక్కని వెన్నెల రాత్రి; చల్లని మలయమారుతం; మత్తెక్కించే అడవిపువ్వుల మృదుల సౌరభం. ఇటు వంటి శృంగార నిశీధిలో వయసుతో, అందంతో తొణికిసలాడుతున్న విశాల, నేను దిట్టంగా పరుప బడిన ఎండు గడ్డితో మెత్తగా ఉన్న మాటు మీద ఒంటరిగా కూర్చుని ఉన్నాం. ఇంతవరకూ విశాల ఇష్టంమీద ఆధారపడకుండానే అంతా జరిగి పోయింది. కాని అన్నింటికీ ఆమె మౌనంతో అంగీక రించడంవల్ల, ఈ రాత్రి ఆమె నన్ను ఆహ్వా నిస్తుందనే భావించాను. పోటు సరిగ్గా వాలు ముట్లు వదిస్తూ ఆమెను మెల్ల మెల్లగా తాకడం ప్రారంభించి, ఆపుకున్నా ఆగక ఉప్పొంగివస్తున్న కోరికను తెలియజేయడం మొదలుపెట్టాను. పులి వేట మైకంలో మునిగిఉన్న ఆమెలో శృంగార భావాలు మొలకలెత్తించడం మొదలుపెట్టాను. నిమీలిత దృష్టులతో వినువీధిని చూస్తూ, తుపా కిని తొడమీద ఆనించి విలాసంగా కూర్చునిఉంది ఆమె. పిరికితనానికి స్వస్తిచెప్పి రెండు చేతుల తోను ఆమెను పొదివి పట్టుకుని నా కౌగిలిలో ఇముడ్చుకున్నాను. కొంచెం తెరువబడి ఎర్రగా ఆక ర్షిస్తూ ఆహ్వానిస్తున్న ఆమె పెదాలను నా పెదా లతో గట్టిగా అదుముకొన్నాను. మరో మాట లేకుండా ఆమె నా కౌగిలిలోకి వాలిపోయింది. ఇంతలో వెన్నాకోలు ఛళుక్కు మనగానే గిరుక్కున తిరిగే పందెపు గుర్రంలాగా ఆమె ఒక్క ఉదుటున నన్ను తోసేసి అవతలకు వెళ్లింది. వదలని మైకంతో, తీరని కోరికతో ఆమె చేతిని గట్టిగా పట్టు కొన్నాను. బలం ఉపయోగించి ఆమెను నా వద్దకు లాగబోయాను. బలమైన గోళ్లు పెరిగిన తన రెండో చేతితో ఆ గోళ్లు నా శరీరంలోకి గుచ్చుకుపోయేట్లు గిచ్చుతూ, చిరునవ్వు చిందిస్తున్న కళ్లను అదుపు లోకి పెట్టుకుండానే, పెదవులలోని ఆహ్వానం, సౌందర్యం అంతర్థానమవకుండానే 'నా భర్త బతికి ఉండగా నా శరీరం నీ ఆధీనం కాదు' అంటూ శూలా ల్లాంటి మాటలు వెళ్లగక్కుతూ రక్తం కారు తున్న నా చేతిని విడిపించుకొని ఒక్క ఉరుటున చెట్టుమీద నుండి మాటేసి గూడెం వైపుగా పారి డవిలో ఉన్మత్తలాగా వెర్రి ధైర్యంతో పరుగెత్తి పోయింది. ఒక్కసారిగా ఉవ్వెత్తుగా లేచి ఒడ్డుని ఢీకొట్టుకుని వెళ్లాచెదరైన కెరటంలాగా అయి పోయాను. అతిగా బిగించి తెగిపోయిన వీణాతంత్రి లాగా అయిపోయాను. ఒంటరిగా అడవిమృగాలు తిరిగే ప్రదేశంలో ధైర్యంతో దూసుకుపోతూ లీలగా కనిపిస్తున్న ఆమెకేసి పిచ్చివాడిలా చూస్తూ, రాయి లాగా కూర్చుండిపోయాను. తీరని కోరిక విషంలా మనసును దహించివేస్తూ ఉంటే ఆమె మాటలు నా చెవులలో గింగురుమంటున్నై. 'నా భర్త బతికి ఉండగా', 'నా భర్త బతికి ఉండగా' అంటూ అడవంతా హోరెత్తిపోతున్నట్లయింది. 'ఈ చెట్లు నీకేస్తే గాని నామీద వెన్నెల ప్రసరించదు' అని చెట్లకింద అంధకారంలో కుమిలిపోతున్న నేల వేయి స్వరాలతో గొంతుక పెకిలించుకొని అరు స్తున్నట్లయింది. తొడమీద బలంగా గుచ్చు తున్న తుపాకీ 'పులి—రక్తం మాత్రమేనా, మనిషి రక్తం మాత్రం నేను రుచి చూడద్దా ? అప్పుడు నా కోరికా, నీ కోరికా కూడా తీరుతాయిగా' అంటూ కఠినంగా, లోహధ్వనిని ప్రసరిస్తున్నట్లయింది. నా పెదాలు ఇంకా ఒక్క క్షణం మాత్రమే రుచి చూసిన ఆమె పెదాల మాధుర్యాన్ని కాంక్షి

"నువ్వు నిజంగా దొంగతనం
చేయలేదని చెప్తున్నావు గనుక
నీ పక్షాన వాదిస్తాలే! ఇంతకీ
అసలు సంగతంతా చెప్పినట్లేనా"
న్యాయవాది ప్రశ్నించాడు.
"నే సొమ్ము దాచిన స్థలం
ఒక్కటి తప్ప" అంతా చెప్పినట్టు
అన్నాడు పార్టీ.

రాఘవేంద్రరావు (మద్రాసు)

స్తున్నై. శరీరమంతా విశాల—శరీర స్పర్శకోసం తపిస్తోంది. తీరని కోరిక ఉద్వేగంగా, ఉద్రేకంగా మారుతూ రౌద్రాకారం దాల్చసాగింది. అప్పటి కప్పుడే రంగనాయనింగారి ఉష్ణరక్తాన్ని భూమికి బలి యివ్వడానికి ఆయన అడ్డును మా మధ్య నుండి పెకిలివేయడానికి నిశ్చయించుకున్నాను. వెంటనే మాటు దిగి జాగ్రత్తగా, వేగంగా విశాల పరుగెత్తిన వైపు పరుగెత్తాను. సరిగ్గా రామయ్య ఎక్కిన చెట్టు దగ్గర ఆమెను కలుసుకుని, ఈ రాత్రికి ఇక పులి రాదు అని నిశ్చయించు కొని వెనక్కి వెళ్లి హాయిగా నిద్రపోవడానికి నిర్ణ యించుకొన్నట్టు రామయ్యకు చెప్పి ముగ్గురమూ కోయగూడెంకేసి నడవసాగాం.

అది జరిగిన తర్వాత నిద్ర కుపక్రమించానే గాని, కంటికి నిద్ర కరవైంది. విశాల ప్రవర్తన, మాటలు వచ్చి పుండుమీద కారం జల్లినట్లయి నాయి. కళ్ళు, మేను కలిసి కమ్మగా ఆహ్వానిస్తు న్నమే, పెదాలు దూరంగా వ్యతిరేకిస్తున్నై. మాటల్లో సూదులు హృదయాంతరాళాలలో గుచ్చుకొని తీసిపోని భావాలతో తల్లడిల్లుతున్నై. పర—దార అయినా, వయసుతో ఎంతో అంతరం ఉన్న భర్తతో పొందలేని సుఖానుభూతులు చూపి ద్దామని, ఆమె చక్కని దేహాన్ని వేళులతో వలిచి వేసి మనసు తీర్చుకుందామని వాంఛించాను. ఆశలు రేపింది; వెంటనే అడ్డంకి పెట్టింది. సారాయి త్రాగించి, మత్తెక్కించి ఘోర కృత్యాలు చేయించే చందం ఆమెలో కనిపించింది. నేను దానికి బానిస అయిపోతున్నాను. మనసులోని మానవత్వం తిరగ బడుతోంది. కాని శరీరం ఏది ఎలాగైనా ఆమెను పొందితీరాలని పట్టుబట్టుతున్నది. పశు భావాలతో నిండిన కారడవి; శృంగారపూరకమైన వింత ప్రకృతి; చక్కని సుగంధంతో క్రిందనున్న ముళ్ల వాడితనాన్ని మరిపించే గులాబి పువ్వు వంటి సౌందర్యం; ఇంద్రియాలే జయభేరి మ్రోగి స్తున్నై. చల్ల చల్లగా బాధపెడుతూ చేతిమీది గోరు గీటులు ఎండిన రక్తంతో హృదయానికి రక్తదాహం కలిగిస్తున్నై. ఇదికూడా పక్షపాతమే నువ్వా అని ఇంద్రియాలను పురికొల్పుతున్నై. మంచీ, చెడూ అనే తర్కవితర్కనలు చేసి సొమ్మసిల్లి పోయింది మనసు. మిగిలింది కార్యసిద్ధి మాత్రమే.


మర్నాడు నేను, రంగనాయనింగారు మరి ముగ్గురు కోయవాళ్లూ పులి జాడలు తెలుసుకో డానికి బయలుదేరాం. దెబ్బతిన్న బెబ్బులిని ఏవిధంగా మట్టుపెట్టడమా అని ఆలోచిస్తున్నారు దొరగారు. ఎవరికీ అనుమానం లేకుండా ఈయన అడ్డును ఎలా తొలగించుకోవడమా అని దారులు చూస్తు న్నాను నేను. బెబ్బులి చొచ్చిన కొండ చరియ ఏటు వకు చేరాము. ఆ చరియ చుట్టుకొలత దాదాపు ఐదు మైళ్లుంటుంది. ఈ ఐదు మైళ్లు జాగ్ర త్తగా పరీక్షించాం. పులి ఇంకా చరియలోనే ఉన్నట్లు తేలింది. ఎక్కడ చూచినా బండరాళ్ళు, పొదలూ. చరియ ప్రవేశించి పులిని వేటాడటం సాధ్యంకాదు. ధైర్యవంతులైన కోయ దొరలు ముగ్గురూ పల్లంవైపునుండి డప్పులు వాయించు కుంటూ చరియ ప్రవేశించడానికి సిద్ధపడ్డారు. అటునుండి వాళ్లు వస్తుంటే, పులి చరియ వదలి పారిపోడానికి ఉత్తరం వైపున ఒక చిన్న కనుమ, దక్షిణంవైపున ఒక సెలయేటి దారీ ఉన్నాయి. రంగనాయనింగారు ఉత్తరంవైపున, నేను దక్షిణం వైపున కాపుడల చేయడానికి సిద్ధపడ్డాం. మేము మా ప్రదేశాలు చేరడానికి ఒక్క అరగంట వ్యవధి యిచ్చి, కోయ దొరలను చరియ ప్రవేశించమని ఆదేశించి, నేనూ, దొరగారూ వేర్వేరు దారులు పట్టాము.


చిన్న సెలయేరు కొండను చీల్చుకుంటూ చరి యను ప్రవేశించిన ప్రదేశంలో ఒక ఎత్తయిన రాతిబండమీద మొలిచిన గుబురుపొద వెనుక నుంచుని ఉత్తరం వైపుకి దృష్టి సారించాను. రెండు పెద్దరాళ్ల మధ్యన నుంచుని, తుపాకి బిగించి జాగ్రత్తగా దృష్టులు ప్రసరింపచేస్తున్న దొరగారు కనిపించారు. బహుశః మూడు ఫర్లాంగుల దూరం కన్నా ఎక్కువ ఉండదు ఆయనకు నాకూ మధ్య దూరం. డప్పులు గట్టిగా మ్రోగడం ప్రారం భించాయి. నా గుండె వేగంగా కొట్టుకోవడం ప్రారం భించింది. మరులుగొలిపే విశాల రూపాన్ని మన సులో ధ్యానించుకొంటూ, కరడుగట్టిన హృద యంతో, మసకబారిన కళ్లతో జాగ్రత్తగా గురి చూసుకొని దొరగారిమీదకు తుపాకి బారుచేసి ట్రిగ్గర్ నొక్కాను. క్రూరమైన పులిచేతుల మాత్రమే తిరాటుపడ్డ చేతులు, తొడి మానవ

ప్రాణిమీద తూటాలు వదలడానికి ధైర్యం చూపించలేకపోయినట్టున్నాను; ఒకసారి జంజలా వణికిపోయిన్నై. మొదటిసారి గురి తప్పింది. తుపాకి గుండు దప్పులతోబాటు నిశ్శబ్దాన్ని చీల్చుకుంటూ దొరగారి పక్కన ఉన్న రాతికి దుమ్ము దులుపుతూ ఢీ కొట్టుకుంది. ఆ రాతికి రెండు గజాల పక్కనే ఉన్న దట్టమైన రెల్లు దుబ్బుల్లోంచి గాండ్రుమని అరుస్తూ పెద్దపులి ఇవతలికి దూకి మనసుకన్నా వేగంగా దొరగార్ని దూసు

పులి పద్మేహం

కుంటూ కనుమలోంచి లవతలికి పారిపోయింది. ఈ హఠాత్ పరిణామానికి ఉలిక్కిపడి తేరుకొని దొరగారు కంగారుగా పేల్చిన తుపాకిగుళ్ళు గాలిలో మాయమై పోయిన్నై. గురితప్పిన నేను అటు దొరగార్ని చంపలేక, ఇటు పెద్దపులిని మళ్లీ ప్రజానీకం మీదికి వదిలి మలినమైన హృదయంతో కృంగిపోయాను. కాని నేను తలంచింది ఒకటైతే తక్కినవారు తలపంది [illegible] పెద్దపులి దొరగార్ని చూసి ఆయనమీదకు దూకడానికి సిద్ధపడుతూంటే నేను కనిపెట్టి కంగారుగా పెద్దపులిమీద కాల్చానని, అది ఆ కంగారులో గురితప్పి రాతికి తగిలిందని, నేను దొరగారి జీవితాన్ని రక్షించానని, అంతా అపోహపడ్డారు. 'ఇదీ మంచిదే; ఈసారి దొరగార్ని చంపినా ఎవరూ అనుమానపడరు' అని ఇంద్రియాలు సంతోషంతో చిందుల





పాన్నై. కాని నాకాను అతకాపంతా ఎదురు తిరిగింది. తుచ్ఛమైన కోరికకోసం హృదయం శిలా రూపం దాల్చినా, దైవం హర్షించదని నాక్కి చెప్పింది. ఎటూ దారి గానక తొట్రుబడి వేరు దారిని బసకు ప్రయాణమైనాను; తలనొప్పిగా ఉందని వంకపెట్టి. పులి జాడలు తెలుసుకుని తిరిగి వస్తామని దొరగారూ, కోయ దొరలూ అటు దారితీశారు.

తీక్షణమైన ఎండ వేడికి లేత చిగుళ్లు వాడి పోతున్నై. చల్లని వేళల్లో అందంగా సింగారించుకొని, మనసులో శృంగారభావాలు మొలక లెత్తించే ప్రకృతికాంత నిప్పులుకక్కుతూ రౌద్రాకారం దాల్చి విలయతాండవం చేస్తూంది. ఎప్పుడూ గురితప్పని నా తుపాకి నా మనసులో ఎన్నో విభిన్నమైన ఆలోచనల్ని కలిగిస్తూంది. ఉద్రేకం పూర్తిగా అణగారిపోయింది. దొరగారికేసి గురిచూపి ప్రేల్చిన నా కళ్లని నేనే తిట్టుకొన్నాను. దైవం నాకు తోడు నిలిచి నన్ను ఒక దుష్కార్యం నుండి, పాపం నుండి విముక్తుణ్ణి చేసినట్లనిపించింది. విశాలను ఒక క్రూరాత్మురాలుగా, తాటకగా తలుచుకొంటూ ఆమె సాంగత్యానికి విముఖుణ్ణవుతూ ముందడుగు వేస్తున్నాను. బంగళాకు ఇంకో రెండు ఫర్లాంగుల దూరంలోకి వచ్చాక అక్కడికి వెళ్లడం అనవసరమనిపించి, కాస్సేపు హాయిగా తిరగవచ్చనే భావంతో బంగళా వెనుకవైపున ఉన్న కొండవైపుకి బయలుదేరాను. కోయప్రజలందరూ దూరంగాఉన్న పొలాలలో పనిపాటల్లో నిమగ్నులై ఉన్నారు. ప్రకృతి అంతా శబ్దహీనంగా, వేడిగా ఉంది. వేడికి తట్టుకోలేక వాగుబాములు నిగనిగలాడుతూ, బుసలు కొడుతూ చల్లని నీడల్లో విశ్రమిస్తున్నై. జాగ్రత్తగా అడుగులువేసుకుంటూ తేలికపడ్డ మనసుతో మెమ్మదిగా నడక సాగిస్తున్నాను. ఒక అరమైలు భారంగా గడిచింది. ధ్వనిరహితమైన శాంతిని చీల్చుకుంటూ మృదువుగా నీటిగలగలలు వీనులకు సోకినై. కోనేటిలో ఏ లేడిపిల్లైనా దాహం తీర్చుకుంటుందేమోనని అనుకుంటూ పొదలమాటుకి చేరి చూశాను. ఒక్కసారి ఒళ్లంతా గుబుర్పొడిచింది. వెచ్చని వాతావరణంలో, చల్లని కోనేటి కొలంలో పూర్తిగా వివస్త్రయై దేవలోకంనుండి దిగివచ్చిన అప్సరకన్యలా విశాల జలకాలాడుతోంది. గంటక్రితం పూర్తిగా వదలిన మైకం హఠాత్తుగా వడ్డీతోసహా తిరిగి ఆవహించింది. నీటితడిలో నిగనిగలాడుతున్న మన్మటి దేహం నాలో నిదురించిన పురుషశక్తులను పరుషంగా రెచ్చగొడ్తున్నది. ఆపుకోలేని ఉద్వేగంతో పొదను విడిచి కోనేటికేసి పరుగులెత్తాను. విశాల నన్ను చూసి వడివడిగా కోనేరు విడిచి ఆకర్షణీయమైన నగ్నరూపాన్ని ఒక్కక్షణం కంటికి మిరుమిట్లు గొలిపించి చీరను హడావిడిగా చుట్టుకుంది. తెలిమబ్బుతెరలు చందమామను పూర్తిగా మాయలేనట్లే, ఆ చీర ఆమె శరీర సౌందర్యాన్ని పూర్తిగా కప్పలేక జీరాడుతోంది. అతి వేగంగా ఆమెను పట్టుకొని ఆమె నన్ను వడుముకుట్టా చేతిని పోనిచ్చి బలంగా నామీదికి లాక్కున్నాను. పట్టు విడిపించుకోవడానికి విలాసంగా, మెత్తని స్పర్శని అందిస్తూ, గింజుకుంటూ 'మీ ఆయనేరి ?' అని ప్రశ్నించింది.

ఆ మాట కొరడాదెబ్బలా నెంపని చరచింది. నేను సమాధానం చెప్పేలోగా, తేరుకునేలోగా నా చేతిలోంచి తప్పిగా జారి బంగళాకేసి పరుగెత్తి వెళ్లిపోయింది. ఆమె వెనుకనే వెళ్లాలన్న భావం నాలో కలగలేదు. ఈ మెరుపుతీగ నాది కావాలంటే, ఈ సౌందరరాణిని నే ననుభవించాలంటే దొరగారు చావాలి. కఠోరమైన ఈ భావం మైకం కమ్మిన హృదయంలోకి తీయగా ప్రవేశించింది. మనసులోని మానవత్వం వేడికి కరిగిపోయింది. ఇంద్రియ శక్తి చల్లగా విజృంభించింది. గిరుక్కున వెనక్కి తిరిగి క్రూర చిత్తంతో కొండచరియకేసి పరుగెత్తాను.

పెద్దపులి చరియదాటి ఉత్తరపు కనుమలోంచి అవతలకు పరుగెత్తింది. బహుశా దొరగారూ, బృందమూ అటే వెళ్లిఉంటారు. ఆ వైపునుండి బసకు రావడానికి ఒకే మార్గం ఉంది. 'పొట్టిపొట్టి దుబ్బులతో చెల్లాచెదురుగా ఉన్న చెట్లతో నిండిన మైదానం అది. ఆ మైదానంలో గుబురుగా పెరిగిన మామిడిచెట్లక్రింద మంచుని దొరగారి రాకకోసం, లేడికోసం వేచిఉన్న బెబ్బులిలా మాటు వేశాను. కరుణ భావాలు పూర్తిగా నట్టిపోయి, శిలా హృదయంతో చూసే వేటగాని ప్రవృత్తి నాలో పూర్తిగా ఆవేశించింది. ప్రక్కనే ఉన్న ఉస్తిపొదవద్ద రెండు

ఒక కేసులో జ్యూరీ సభ్యులు ఇలా తమ అభిప్రాయాన్ని తెల్పారు.

"ఆసమయంలో దోషి అక్కడ లేడని నమ్ముతున్నాం. కనుక ఆ నేరం అతడు చేయలేదనే అనుకుంటున్నాం; కాని ఆ వ్యక్తి అక్కడ ఉన్నట్లయితే ఆ నేరం చేసి ఉండేవాడనేది నిస్సందేహంగా నమ్ముతున్నాం.''

వరంధామయ్య (పావకాలపురం)

ముగతొండలు కుస్తీపడుతున్నై. రెండింటి మెడలూ ఎర్రగా ఉబ్బిపోయినై. కోరలు తెరచుకొని, ఒకదాన్నొకటి చంపుకోవాలని తిరుగాడుతున్నై. చిన్నగా, సన్నగా ఉన్న ఆడతొండ పొదమీది ఆకుల కింద నక్కి ఈ ద్వంద్వయుద్ధాన్ని తిలకిస్తోంది. స్త్రీకోసం ఇద్దరు పురుషులు పోటీపడి ఒకరు చనిపోయి తీరవలసిందే అనే నగ్నసత్యం జీవకోటి కంతకీ చెందుతుంది అని ఈ మూగజీవాలు తమ పోరాటంలో సూచిస్తుంటే చిన్నగా నవ్వుకుంటూ పరధ్యానంగా చూస్తున్నాను. ఇంతలో దిక్కులు మార్మోగేలా 'కిషోర్' అనే గావుకేక వినిపించింది. ఉలిక్కిపడి ప్రక్కకి తిరిగేలోగా భూమిని దద్దరింప చేస్తూ తుపాకీ ధ్వని వినిపించింది. సరిగ్గా పదిగజాల దూరంనుండి నా మీదకు పంజాలు విప్పుకొని కోరలు తెరచుకొని ఉరకబోతున్న పెద్దపులి రక్తం చిమ్ముతూ చెవిని చీల్చుకుపోయిన గుండు దెబ్బకు పక్కకు వాలి, క్రోధారుణ నేత్రాలతో నూరు గజాల దూరంలో తుపాకిని తిరిగి గురిచూస్తున్న దొరగారి వైపుకి బాణంలా పరుగెత్తింది. అంతగా అనుభవంలేని రంగనాయునింగారి తుపాకీగుండు తగులుతూ నేలని ముద్దాడింది. దెబ్బమీద దెబ్బ తిన్న బెబ్బులి మృత్యువును వెర్రిగక్కుతూ, కుంటి కాలిని సైతం లెక్కచేయకుండా రివ్వుమని గాలిని చీల్చుకుంటూ ఆయనమీదకు పరుగెడుతూంది. భీతచిత్తంతో వెర్రిచూపులు చూస్తూ చేతిలోని తుపాకి పట్టువీడి నేలపాలవగా అసహాయంగా క్షణ క్షణానికి దగ్గరవుతున్న మృత్యు దంష్ట్రికేసి దృక్కులు సారిస్తూ కొయ్యలాగా నిలబడి ఉన్నారు దొరగారు. ఒక్కక్షణం నా మనసంతా అల్లకల్లోలమైపోయింది; వడితుపానులోని నావలాగా కొట్టుకుపోయింది. నేను చంపుదామనుకొంటున్న వ్యక్తి నా ప్రమేయం లేకుండా పెద్దపులి నోటిలో మరణించబోతున్నాడని సంతోషించనా ? తన ప్రాణాన్ని గడ్డిపోచకన్నా తేలికగా తీసేసి, బలిపెట్టి నా ప్రాణాలను రక్షించిన అమృతమూర్తిపై కృతజ్ఞత వెలిబుచ్చుతూ కార్యరంగంలోకి సాహసంచేసి దూకనా? విభిన్నమైన ఈ రెండు ప్రశ్నలకీ జవాబు మానవునిదైన నా మనసు వెంటనే చెప్పేసింది. క్షణికానందం కోసం అర్రులు జాచిన ఇంద్రియాల ఉద్రేకం అంతర్ధానం అయిపోయింది. జాగ్రత్తగా గురిచూసి వేగంగా వెళ్తున్న పెద్దపులి ముందుకాలిమీదకి గుండు వదిలాను. అది వెనుక కాలికి తగిలి పెద్దపులి నేలమీద పడింది, వెర్రిగా అరుస్తూ; మరుక్షణం ప్రబద్ధమైన వెనుక కాలును నేలమీద బలంగా ఆన్చి వెనక్కితిరిగి నా మీదకు దూకింది. పులివేటలో ఎలాంటి అపాయాలైనా నేర్పుతో తప్పించుకోగలిగిన నేను ప్రశాంత చిత్తంతో పులిని కొంచెం దగ్గరకు రానిచ్చి గుండెల్లోకి గుండును వదిలాను. వెంటనే ఒక్కఅంగలో ప్రక్కకు తప్పుకున్నాను. చావుశబ్దం చేసుకుంటూ తొండలను చెల్లాచెదరు చేస్తూ నా భుజంమీద రక్తం చిందిస్తూ, పెద్దపులి నన్ను దాటి ఉస్తిపొదమీదపడి నేల కూలింది. భరింపలేని ఉద్వేగోద్రేకాలు నేలపాలుకాగా, స్వేదబిందువులు ముఖాన్ని కప్పుకొంటూ ఉంటే నిట్టూరుస్తూ మామిడిచెట్లకు చేరబడిపోయాను.

దూరంగా మంచుని ఈ దృశ్యాన్ని కన్నారా కాంచిన కోయదొరలూ, రంగనాయునింగారూ నన్ను చుట్టుముట్టి ప్రశంసలతో ముంచెత్తివేశారు. గుండెలో మండే విషాన్ని దాచుకున్న నేను వారి కంటికి ఒక అమృతమూర్తిలా కనిపించాను! ఆనాటి సాయంకాలమే, మృదుమధుర భావాలను తిరిగి మనోవీధిలో ఊహింపజేసి కాళ్లకు బంధాలు వేయగలిగే విశాలాదేవి వాలుజూపులను తప్పించుకుని, ఇంకొక రెండురోజులు తనతోబాటు అక్కడ కులాసాగా వేటాడుతూ గడపమని ప్రాధేయపడుతూ ఆహ్వానించే దొరగారి వచనాలను త్రోసిబుచ్చి, నా సాహసాన్ని, పరోపకార ధురీణతనూ వేనోళ్ల కొనియాడుతున్న కోయదొరలవద్ద సెలవు పుచ్చుకొని, ఏకాంతంగా అడవి దారులవెంట బయలుదేరుతూ, గత రెండురోజులలో జరిగిన సంఘటనలను నెమరు వేసుకున్నాను.

బుద్ధదేవుని అమృతవచనాలు 'ఓం మణిపద్మేహం' అనేవి మనసులో వెన్నెలు చిలుకుతూ ఉంటే, తేలికగా అడుగులేసుకుంటూ చీమలు దూరని కారడవిలో ఒంటరి—బాటలవెంట నడుస్తూ నాగరిక ప్రపంచంకేసి సాగిపోతున్నాను. ★

వ్యధిత హృదయాలు

22—వ పేజీ తరువాయి

అన్నాడు ఆ యువకుడు. ఆయన వెనక్కి తిరిగి చూశారు. "మీరు సుబ్రహ్మణ్యం మాస్టారు కదూ?" అన్నాడతను. కళ్ళజోడులోనుంచీ పరీక్షగా చూడసాగారు మాస్టారు. "కలువపూడి. అవునా?" అన్నాడు. ఆయన తల ఊపారు. "నన్ను గుర్తుపట్టగలరా?" అతను గ్రహించాడు, ఆయన తనను గుర్తుపట్టలేకపోతున్నాడని. ఎంతకీ అత నెవరో గుర్తు రావటంలేదు మాస్టారికి.

"నేను మాస్టారూ! ముకుందరామయ్యగారి పెద్దబ్బాయి చంద్రమౌళిని" అన్నాడు. ఆయన కళ్ళలో లీలగా మెదిలింది చంద్రమౌళి స్వరూపం. 'అవును. అతనే చంద్రమౌళి, అదే ముఖం, అదే మచ్చ......కుడిప్రక్క బుగ్గమీద నయాపైసా అంత పుట్టుమచ్చ. ఒక్కసారి ఆయనలో ఆనందం తరంగాల్లా లేచిపడింది. "నువ్వట్రా మౌళీ!" అంటూ, పరిసరాల్ని గమనించకుండానే అప్యాయంగా కౌగలించుకున్నారు. ఆయన కౌగిలిలో ఆత్మీయతను చవిచూస్తూ, సిగ్గుతో తల వంచుకున్నాడు చంద్రమౌళి.

"నీకింకా ఆ సిగ్గుపోలా" అన్నారు మాస్టారు నవ్వుతూ. బస్సు వచ్చింది. అంతా ఎక్కుతున్నారు. అతని భుజంమీద చేయివేసి మాట్లాడుతూ బస్సును చేరుకుని, "వస్తా మౌళీ!" అని భుజంమీది చేతిని తీస్తూ, "నువ్వు ఈ బస్సులోనేనా వెళ్ళేది?" అనుమానంగా ప్రశ్నించారు.

ఆయన చేతిని పట్టుకుని, "ఎక్కడికి వెళ్తారు మాస్టారూ! ఒకసారి మా ఇంటికి రారూ!!" అడిగాడు. అతని గొంతులో ఆహ్వానంకంటే ప్రాధేయపూర్వకత్వం హెచ్చుగా ధ్వనించింది. "ఇప్పుడా?" అన్నారు మాస్టారు ఏదో ఆలోచిస్తూ. "రండి. మాస్టారూ!" అన్నాడు అతను దీనంగా. ఒకసారి అతనిని దీర్ఘంగా చూసి, "సరే పద" అన్నారు.

అతను ఉత్సాహంగా "ఈ బస్సు ఆఫీసువైపుకో వెళ్ళేది; ఇంటివైపుకు వెళ్ళాల్సింది మరొకటి" అని మరొక బస్సుస్టాపుకు ఆయనను వెంటబెట్టుకు నడిచాడు.

త్రోవలో అడిగారు సుబ్రహ్మణ్యం మాస్టారు, "సుగుణ కులాసాగా ఉందా? ఎంతమంది పిల్లలు. ఇప్పుడేం చేస్తున్నావ్?" అని.

"కులాసాగానే ఉంది. ఇద్దరు మగపిల్లలు! ఇక్కడ ఎ.జి.ఆఫీసులో అటెండర్‌గా పని చేస్తున్నాను" చివరి మాటను చెప్పటానికి అతను సిగ్గుపడ్డాడు. అభిమానంతో గొంతు వణికింది.

"నాన్నగారు పోయారు తెల్సా?" అన్నారు మాట మారుస్తూ.

క్షణంలో అతని ముఖం నల్లబడిపోయింది. "తెల్సింది మాస్టారూ! కానీ, రాలేకపోయాను" విచారంతో అతని గొంతు పూడుకుపోయింది. వస్తున్న కన్నీళ్ళను ఆపుకుంటూ, "తమ్ముడు కులాసాగా ఉన్నాడా?" అన్నాడు.

మాస్టారుకి ఆ సమయంలో ఏదో చెప్పాలని పించింది. ఎందుకనో విరమించుకుని, "ఊఁ" అని మాత్రం సమాధానమిచ్చారు.

"మీరు రిటైరయ్యారా, నీలాంబరం మాస్టారి

ఇంట్లో అంతా కులాసాగా ఉన్నారా?" ప్రశ్నించాడు మౌళి

"నేను రిటైరై ఆరునెల లయింది ఆయనా రెండు, మూడేళ్ళలో రిటైరౌతాడు చిన్న అమ్మాయికి పెళ్ళి చెయ్యాలనుకుంటున్నాట్ట ఆమధ్య రెండు, మూడు సంబంధాలు చూసి వచ్చాడని విన్నాను" అని చెప్పారు చంద్రమౌళి దీర్ఘంగా నిట్టూర్చాడు

మాటల్లో బస్సు వచ్చి వాళ్ళముందు ఆగిన సంగతి, ఎక్కాలన్న తలంపూ మర్చిపోయారు బయల్దేరబోతుండగా ఖంగారుగా ఎక్కేశారు. బస్సులో మౌళి డబ్బు ఇచ్చి టిక్కట్లు తీసుకున్నాడు ఎదురుగా కూర్చున్న చంద్రమౌళిని, సుబ్రహ్మణ్యం మాస్టారు ఇప్పుడు తీరికగా, స్పష్టంగా చూడసాగారు పచ్చగా దబ్బపండు రంగులో బంతిలాగా గంతులువేస్తూ, చిరునవ్వు చిందుతుండే ఆనాటి మౌళికీ, వళ్లుకప్పువేసి, చిక్కి చీపురుపుల్లలాగా మారిన ఈనాటి చంద్రమౌళికీ పోలికల్ని తేడా కడుతున్నారు మాస్టారు

* * *

అయిదు సంవత్సరాలకుపూర్వం కలువపూడిలోని హైస్కూలు విద్యార్థి చంద్రమౌళి అప్పుడు అతని వయస్సు ఇరవై సంవత్సరాలు ఫోర్తు ఫారం దగ్గరనుంచీ అతను సుబ్రహ్మణ్యంగారి విద్యార్థి క్లాసులో గొంతువిప్పి తెలుగు—పద్యం చదివితే, స్కూలు మొత్తం పాఠాలు ఆపుకుని పద్యం వినటంలో లీనమయ్యేవారు క్లాసు మొత్తం మీద అతనే ఫస్టు మార్కులు తెచ్చుకుంటూ ఉండేవాడు అందువల్లనే ఏమాస్టారికి అతనంటే ఒక విధమైన అభిమానం

పదెకరాల పొలం, పెద్ద మండువా ఇల్లుకు అధిపతి ముకుందరామయ్య ఆయనకు ఇద్దరు కొడుకులు పెద్దవాడు చంద్రమౌళి, రెండవ వాడు సత్యం మౌళి పదహారవయేట ముకుందరామయ్యభార్య దివంగతురాలైంది చిన్నతనంనుంచీ చంద్రమౌళి చాలా అణకువ, వినయ విధేయతలు గలవాడుగా ఉండేవాడు సత్యం చాలా పొగరుబోతుతనంగా ఉండేవాడు మౌళికి చదువు ధ్యాస తప్ప, మరొక ధ్యాస ఉండేదికాదు సత్యం పొలాల వెంట పాలేళ్ళతో షికార్లు తిరిగేవాడు ఇద్దర్నీ రెండు కళ్ళుగా ఎంచుకుని ఆనందించేవాడు ముకుందరామయ్య ఎవరైనా అడిగితే "నాకేమయ్యా! ఇద్దరు కొడుకులు ఒకడు చదువుల సరస్వతి లయితే, మరొకడు నాగలిపట్టి మట్టిలో బంగారం పండించే రైతు—రాజవుతాడు" అని గర్వంగా చెప్పేవాడు

సుబ్రహ్మణ్యం మాస్టారికి, ముకుందరామయ్యతో జరిగిన పరిచయం అతి విచిత్రం ఆరోజు మధ్యాహ్నం స్కూలు విరామ సమయంలో ఎదురుగా ఉన్న హోటల్లోకి వెళ్ళి ఫ్యాన్ క్రింద కూర్చుని, కాఫీకి ఆర్డరిచ్చారు మాస్టారు ఎదురుగా ముకుందరామయ్య కూర్చుని ఫలహారం చేస్తున్నాడు. ఆ సమయంలో తినటానికి హోటల్‌కు వచ్చిన ఒక వ్యక్తికీ, సర్వయర్‌కూ చిన్న వాగ్వివాదం జరిగింది చూస్తూండంగానే పెద్దదైంది కుర్చీలు జరిగాయి బల్లలు ఎగిరిపడ్డాయి ప్లేటులోని గారెలను తుంచి నోట్లో వేసుకుంటూ పోట్లాట చూస్తున్నాడు ముకుందరామయ్య హొటల్ యజమాని గలభా చేసేవాళ్ళను బయటికి నెట్టివేస్తున్నాడు. అటుగా చూస్తూ, ప్లేటులోకి చేతిని పెట్టబోయిన ముకుందరామయ్య కంగారుగా బల్లవైపుకు తిరిగాడు తోపులాటకు బల్ల జరిగి ప్లేటు జారి, మాస్టారిముందు ఆగింది పెద్దగా నవ్వారు మాస్టారు. ఆయనతో శృతి కలిపాడు ముకుందరామయ్య. ఇద్దరూ పరిచితులయ్యారు మాటల్లో మధ్యలో చంద్రమౌళి విషయం వచ్చింది అప్పుడతను ఫిఫ్త్ఫారం చదువుతున్నాడు ముకుందరామయ్యకు ఇతర భాషలు తెలియకపోయినా, తెలుగులో రామాయణ, భారత, పురాణాలు క్షుణ్ణంగా చదివినవాడు. ఆ పరిచయమే వారిని స్నేహితులుగా మార్చింది. అది మొదలా తరచు ఒకరింటికి ఒకరు వెళ్ళివస్తూ ఉండేవాళ్ళు

గోపాలకృష్ణ పదేళ్ళవాడుగా ఉండగా, సుబ్రహ్మణ్యం మాస్టారి భార్య అన్నపూర్ణ పోయింది తల్లిలేని ఆ పిల్లవాణ్ణి పెంచటం చాలా కష్టంగా ఉండేది ఒంటరిగాడైన సుబ్రహ్మణ్యం మాస్టారికి అందువల్ల ఏలూరులో తమ్ముని ఇంట్లో గోపాలకృష్ణను ఉంచేశారు ఎప్పుడైనా చూడాలనుకుంటే వెళ్ళి, చూసొచ్చేవారు. లేకపోతే శలవుల్లో కొడుకును తెచ్చుకుని కొన్ని రోజులు తనవద్ద ఉంచుకుని పంపేవారు. మొదట బాధాకరమనిపించినా, క్రమ క్రమంగా అలవాటు పడిపోయారు

* * *

"ఇది మన బస్సు స్టేజీ మాస్టారూ! ఇక్కడే మనం దిగాలి" అంటూ మాస్టార్ని కుదిపాడు మౌళి ఉలిక్కిపడిలేచి నిలబడ్డారు సుబ్రహ్మణ్యం మాస్టారు ఇద్దరూ బస్సు దిగారు "ఇక్కడి నుంచీ రెండు మైళ్ళదాకా వెళ్ళాలి బస్సులు లేవు, రిక్షాలో పోదామా?" అన్నాడు మౌళి ఎండ కాంతికి కళ్ళు చెదురుతున్నాయి. "సరే" అన్నారు రిక్షా కుదుర్చుకుని ఎక్కి కూర్చున్నారు త్రోవలో ఏవేవో ప్రశ్నలు వేస్తున్నాడు మౌళి ఉత్సాహంగా మాస్టారు పరధ్యాన్నంగా జవాబులు ఇస్తున్నారు.

* * *

ఆదిశేషయ్య, ముకుందరామయ్య బావమరిది చెల్లెలు పోయినప్పటినుంచీ భార్యతోసహా బావగారి ఇంట్లో కాపురం పెట్టాడు అతనికి ఒక్కతే కూతురు చిట్టెమ్మ, పొట్టిగా, నల్లగా, పెళ్ళీడుకు ఎదిగిఉంది. దాన్ని ఎలాగైనా మౌళికిచ్చి చేసి, తనకున్న ఆస్తిని బయటికి పోకుండా చేసుకోవాలని తలంపు అయిన సంబంధం కాబట్టి ముకుందరామయ్య అభ్యంతరం చెప్పలేదు

ఆరోజు కలువపూడి హైస్కూలు వార్షికోత్సవం మధ్య తరగతి కవులు, కళాకారులు కొంతమంది వచ్చి తోచిన విధంగా ఉపన్యాసా లిచ్చారు సుబ్రహ్మణ్యం మాస్టారు సుమారు రెండు మాసాలు కష్టపడి వ్రాసిన గేయ నాటిక 'పార్వతీ కల్యాణం' చివర్లో ప్రదర్శించబోతున్నారు అవ్యక్తమైన ఆనందంతో ఖంగారుపడిపోతున్నారు మాస్టారు ఆది శంకరుడుగా మౌళి వేషం కట్టాడు పార్వతి వేషాన్ని మొదట్లో ఒక విద్యార్థికి ఇవ్వాలనుకున్నారు నీలాంబరం అందుకు అభ్యంతరం చెప్పాడు సుగుణ చేత ఆవేషం వేయిద్దామన్నాడు మాస్టారు సంశయించారు "ఫర్వాలేదు సుబ్రహ్మణ్యం! పిల్లలు మన చేతులుదాటిపోయేటంతవాళ్ళు కాలేదులే" అన్నాడు నవ్వుతూ

ప్రదర్శనం ప్రారంభమైంది. పరమశివుడు

ఊపిరి బిగపట్టి ఉన్నాడు ప్రముఖులు చేస్తున్న జయ జయ ధ్వానాలు పాలనేత్రుని తపస్సుకు అంతరాయం కలిగించలేకపోతున్నాయి ప్రేక్షకులంతా ఉత్కంఠతో చూస్తున్నారు తెల్లని పుండ్రాంకములమీద మెరుస్తున్న ఎర్రని రక్త నేత్రం, విశాల వక్షస్థలం, గంభీర ముఖ భావాలను వెదజల్లుతున్న మౌళిని చూసి, స్టేజీ వెనుకగా, తెరను అడ్డం చేసుకు చూస్తున్న మాస్టారు పులకరించిపోయారు కష్టపడి వ్రాసిన ఆ నాటిక సఫలమైనట్టు భావించారు ముందు బెంచీమీద కూర్చున్న ముకుందరామయ్య, మౌళిని ఆ వేషంలో చూసి ముగ్ధుడయ్యాడు అది పార్వతి చెలులతో శివుని పూజించటానికి రావల్సిన సమయం

ఒక విద్యార్థి సుబ్రహ్మణ్యం మాస్టారి ప్రక్కగా వచ్చి, "మాస్టారూ! సుగుణ ఏడుస్తోంది, ఈ నాటికలో వేషం వెయ్యదట" అన్నాడు సన్నగా ఆయన గాభరాగా గ్రీన్‌రూమువైపుకు వెళ్ళారు.

హైస్కూలు ఆవరణంతా జనంతో నిండిపోయింది తెరఎత్తబడిందిమొదలూ నిశ్శబ్దం తాండవిస్తోంది జయజయ ధ్వానాలు ఒక్కపెట్టున ఆగిపోయాయి సన్నగా పాట పాడుతూ పార్వతి ప్రవేశించాలి నిండుగా రెండు నిముషాలు గడిచిపోయాయి నీలాంబరం కంగారుగా గ్రీన్ రూములోకి వస్తూ, "ఏమిటిది, అవతల అతనెంతసేపు అలా ముక్కు మూసుకు కూర్చుంటాడు?" అన్నాడు చిరచిరలాడుతూ.

"నీ అమ్మాయి వేషం వెయ్యదుట నీలాంబరం!" అన్నారు మాస్టారు బాధగా "ఏం, ఎందుకని?" అడిగాడు ఆశ్చర్యాన్ని కనబరుస్తూ నీలాంబరం

"తోటిక్లాసుపిల్లలు వెక్కిరిస్తున్నారుట ఎగతాళి చేస్తున్నారుట నాటకాల్లో వేషం వేస్తుందని" అన్నారు సుగుణ కళ్ళు కప్పుకొని ఏడుస్తూ ఉండటం అప్పటికి గాని చూడలేదు నీలాంబరం. ఆప్యాయంగా తలమీద చేతినుంచి, "చూడు తల్లీ! లోకంలో వింత—వ్యక్తులు అనేకమంది వాళ్ళ మనస్తత్వాలు అనేక రకాలు. వాళ్ళ అభిరుచులకు అనుగుణంగా మనం నడుచుకోవాలంటే మనం మానవులం కాక, కేవలం మట్టి బొమ్మలం అయిపోవాల్సి ఉంటుంది ఎదుటివాళ్ళ పేరు తెచ్చుకుంటుంటే ఓర్వలేనివాళ్ళు, అలాంటి పేరు తమకూ రాలేదే అని బాధపడేవాళ్ళు అనేకమంది నువ్వేమీ బాధపడకు నీకు చెడ్డపేరు వస్తే నాకు కాదూ? ఇందులో తప్పేమీలేదు" అన్నాడు తలనగా

తెల్ల కలువలలాంటి కళ్ళలో మెరుస్తున్న కన్నీటి బిందువులగుండా తండ్రిని చూసింది సుగుణ ఆయన సన్నగా నవ్వాడు ఆ నవ్వు ఆమెకు కొత్త ఉత్సాహాన్నిచ్చింది "సుబ్రహ్మణ్యం! అమ్మాయి వస్తుంది, స్టేజీమీది పరిస్థితి ఎలా ఉందో చూడు" అని పట్టు కుచ్చుల నైలాను ముసుగు తలమీద కప్పి, ముఖంలోకి చూశాడు నీలాంబరం సుగుణ ఆనందంగా లేచి నిలబడి, కళ్ళు తుడుచుకుంది మాస్టారు ఆనందంగా ముందు నడిచాడు సుగుణను వెంట బెట్టుకుని స్టేజీదాకా వెళ్ళి ఆగిపోయాడు నీలాంబరం

నాటిక ... సరగా ముగిసింది చాలామంది మెచ్చుకున్నారు ప్రధాన ఉపాధ్యాయులు, మౌళిని, సుగుణనూ, స్టేజీమీదికి పిలిచి చెరొక వెండి కప్పునూ బహూకరించారు పార్వతి వేషంలో అనమాన నటనను, గానాన్ని చూపించి, వినిపించిన సుగుణకు ఒక వెండిగ్లాసును ఇచ్చాడు ముకుందరామయ్య. నీలాంబరం, శంకరుని వేషం వేసిన మౌళిని మెచ్చుకుని, ఒక వెండిగ్లాసును ఇస్తానని చెప్పాడు. ముకుందరామయ్య నీలాంబరాన్ని పరిచేయం చేసుకుని నవ్వుతూ, "నాకు మీ అమ్మాయి వేషం నచ్చితే, మీకు మా అబ్బాయివేషం నచ్చిందా" అన్నాడు. నీలాంబరం నవ్వాడు అది మొదలూ ముకుందరామయ్య, సుబ్రహ్మణ్యంగారు, నీలాంబరం స్నేహితులయ్యారు

స్కూలు ఫైనల్ పరీక్షలు పూర్తి అయ్యాయి ఆ సంవత్సరం సుగుణ, మౌళీ యిద్దరూ పరీక్షలిచ్చారు మౌళికి తెలియని కొన్నివిశేషాలు సుబ్రహ్మణ్యం మాస్టారు చెప్పేవారు ఆయనముందు అతనికి చనువెక్కువ ఎప్పుడైనా తండ్రితో కలిసి మౌళి, సుబ్రహ్మణ్యం మాస్టారికి కనిపిస్తే, అంతకుపూర్వం మాట్లాడినట్లుగాకాక, వినయవిధేయతలు ఉట్టిపడేటట్టు నమస్కరించేవాడు "ఎప్పటికైనా నా పేరు నిలబెట్టగలిగేవాడు వీడే మాస్టారూ!"

గాయకుడు: ఇదుగో! ఏదో చీటీ వచ్చింది. ఏ పాట పాడమని రాశారో చూడు.

ఫిడేలుదాసు: 'మంగళహారతి ఆఖరినే పాడాలని నియమం లేదు' అని రాసి ఉందండి.

రంగారావు

అనేవాడు ముకుందరామయ్య మౌళి సిగ్గుపడేవాడు. అతను సిగ్గుపడటం చూచి "వీడి కింత సిగ్గేమిటి ముకుందరామయ్యా! ఆడపిల్లగా పుట్టాల్సినవాడు" అనేవారు మాస్టారు

"పోనీ పంతులూ! ఆడపిల్లగా పుట్టినా బాగుండేది, నాకు ఆడపిల్లలు లేనికొరతన్నా తీరేది వీళ్ళ అమ్మ బ్రతికుండగా అంటూ ఉండేది, మన కొక ఆడపిల్లఉంటే దానికి పెళ్ళిచేసి అత్తవారింటికి పంపటం, అల్లుణ్ణి తెచ్చుకోవటంలాంటి అచ్చట, ముచ్చటలతో ఎంత బాగుంటుంది అని" ఆ మాటలు అంటుంటే ఆయన కళ్ళు చెమ్మగిలేవి

సుబ్రహ్మణ్యం మాస్టారు మాట మార్చి మరొకవైపుకు తిప్పేవారు ఆయన మనస్సుని. అప్పుడప్పుడు నీలాంబరం, సుబ్రహ్మణ్యంమాస్టారి యింటికి వచ్చి వీరి సంభాషణల్లో పాల్గొనేవాడు పెద్దవాళ్ళ స్నేహాన్ని పురస్కరించుకుని మౌళి తరచు నీలాంబరం ఇంటికి వెళ్తూ ఉండేవాడు క్రమంగా సుగుణ, అతనూ స్నేహితులయ్యారు నీలాంబరం భార్య ఇది గమనించినా, ఆమె దృష్టిలో వాళ్ళింకా పసిపిల్లలుగానే కనిపించటంతో అంతగా పట్టించుకునేదికాదు

నీలాంబరం, కలువపూడి హైస్కూల్లో డ్రాయింగు మాస్టారు. ఆయనకు నలుగురు ఆడపిల్లలు పెద్దపిల్ల సుగుణ వెనుక ఉన్న పిల్లలు లేకపోయినా, ఉన్నదాన్ని తిని గుట్టుగా సంసారం గడుపుకునేవాళ్ళు సుగుణ నెమ్మది, వినయవిధేయతలు గలది రూపులో దామనచాయ అయినా తెల్లకలువలలాంటి కళ్ళు, గుండ్రని ముఖం, ఆమెలో ఒక ప్రత్యేక ఆకర్షణను కలిగించేవి

* * *

"ఏయ్, రిక్షా! ఇక్కడ ఆపు దిగుదాం మాస్టారూ. ఈ సందులోకి రిక్షాపోదు" అని రిక్షా దిగుతూ కుడిప్రక్క సన్నని సందును చూపించాడు మౌళి మాస్టారు దిగారు డబ్బులు యిచ్చి రిక్షాను పంపివేసి సందులోనుంచి నడవసాగాడు మౌళి ఇద్దరూ తలుపులు తోసుకుని ఒక వసారా లోపలికి అడుగు పెట్టారు అది సుమారు ముప్ఫై గజాల పొడుగున ఉంది వసారా కిరువైపుల చిన్నచిన్న గదులున్నాయ్. "ఒక్కొక్క గది ఒక్కొక్క భాగం" చెప్పాడు మౌళి నడుస్తూనే ప్రతిగదిముందూ ఒకరిద్దరు ఆడవాళ్ళు కూర్చుని ఏవో పనులు చేసుకుంటున్నారు

ఒక గదిముందు ఒక స్త్రీ బిళ్ళలకు రంగు కాగితాలు చుడుతోంది మరొక గదిముందు ఒక ఆమె బీడీలలో పొగాకుపొడి కూరుతోంది వేరొకచోట యింకొక ఆమె బీడీలమీద సన్నని లేబిల్సు అంటిస్తోంది. "గృహపరిశ్రమ" మాస్టారు నవ్వుతూ అన్నారు. "భర్తలు ఆఫీసులకు వెళ్ళినతరువాత తీరిక వేళల్లో పిల్లల్ని చూసి, లేకపోతే యీ మహానగరంలో చిన్నపనులుచేసే ఒక్కడిగాడి సంపాదనతో జీవితాలను వెళ్ళదీయటం మహాకష్టం" అన్నాడు మౌళి ఇద్దరూ వసారా చివరికి వచ్చేశారు. కుడిప్రక్కగా ఉన్న సన్నని మనిషి పట్టేటందుకుగూడా వీలులేనంత ఉంది, దూరంనుంచి చూస్తే అక్కడ ఒక దారి ఉన్నట్టే కనిపించదు మౌళి అందులో నుంచి నడిచాడు మాస్టారు అనుసరించారు

పది అడుగులు వెళ్ళేసరికి ఒక చిన్న గుమ్మం కనిపించింది లోపలికి వంగినడుస్తూ "జాగ్రత్తగా రండి మాస్టారూ!" అని హెచ్చరించాడు సుబ్రహ్మణ్యం మాస్టారువంగి లోపలికివచ్చి, గుమ్మం ప్రక్కగా చెప్పులు విడిచి చుట్టూ పరికించారు. లోపల పెద్దగా వెలుతురులేదు. ఒకటేగదిలాగా కనిపించింది మౌళి వెళ్ళి ఎదురుగా ఉన్న కిటికీని తెరిచాడు, చిన్నగా వెలుగులోకి వచ్చింది "ఇదే మాస్టారూ! మా ఇల్లు, ఈ కిటికీయే యీ చీకటి కొట్టుకు వెలుగురేఖ, ఇది లేకపోతే అసలు తెల్లవారిందో, ప్రొద్దుగూకిందోగూడా తెల్సుకోవటం కష్టం దీనికి అద్దె పదిహేను రూపాయలు" అంటూ చెప్పాడు మౌళి మాస్టారు చుట్టూ చూస్తున్నారు

పది చదరంగాఉన్న చిన్న గది అది పొందికగా ఉన్న కొద్ది వస్తువులనూ అమర్చుకుంటారు. ఆ గదిలోనే కొంత భాగానికి పరదా కట్టబడింది ఉంది "అది వంటిల్లు" అన్నాడు మౌళి ఒకచింకి చాపమీద ఇద్దరు పిల్లలు నిద్రపోతున్నారు. "వాళ్ళే మా వంశోద్ధారకులు" అన్నాడు. మరొక చాప పరుస్తూ "కూర్చోండి మాస్టారూ! ఈ మీ బీద విద్యార్థి ఇంట్లో కుర్చీలు కూడా లేవు" అన్నాడు మౌళి బాధగా

ఆనందంగా చుట్టూ చూస్తున్న మాస్టారు **కూర్చుంటూ "కుర్చీలువేసి కూర్చోపెడితేమా,**

ఘనంగా స్వాగతాలు యిస్తేనూ నా గొప్ప మౌళీ! అప్పుడెవరూ అటువంటి ఆడంబరాన్ని కోరరు.. ఇంతకీ అమ్మాయి ఏదీ, కనిపించదేం'' అన్నాడు

"వస్తుంది, పంపుకు నీళ్ళకోసం వెళ్ళి ఉంటుంది ఒక గంట ఆలస్యంచేస్తే ఆ పూటకు నీళ్ళను గూడా రేషన్ చేసుకోవల్సి ఉంటుంది యీ నగరంలో,'' అంటూ అతనూ చాపమీద కూర్చున్నాడు మాస్టారి నోటివెంట మాట రావటంలేదు మౌనంగా మళ్ళీ చుట్టూ చూడసాగారు "ఇంకా ఏమిటి మాస్టారూ! మన వూరి విశేషాలు, మీ రిక్కడికి ఏమైనా పనిమీద వచ్చారా, లేక ఆంధ్రుల రాజధానిని చూద్దామని వచ్చారా?'' అన్నాడు మౌళి

"మా అబ్బాయి సెక్రటేరియట్‌లో పనిచేస్తున్నాడుగా, చూద్దామని వచ్చాను. అనుకోకుండా పూర్వ విద్యార్థిని కూడా కలుసుకున్నాను'' అన్నారు నవ్వుతూ.

ఒక యువతి పెద్ద బాల్చీతో నీళ్ళు తెస్తూ, క్రొత్త వ్యక్తి కనిపించటంతో, బాల్చీని ఒక మూలగాపెట్టి, పమిట శరీరం అంతా కప్పుకుంది

"సుగుణా! చూడు, వీ రెవరు?'' అన్నాడు మౌళి. చిన్నగా నవ్వింది సుగుణ. "గుర్తు పట్టావా?'' అన్నాడు సుగుణ తలవంచుకుని, "మాస్టారు కదూ!'' నన్నగా, నవ్వుతూ, "అంతా కులాసాగా ఉన్నారా మన ఊళ్ళో మాస్టారూ!'' అంది "అంతా కులాసాగానే ఉన్నారుతల్లీ!'' అన్నారు ఆప్యాయంగా ఆమెవంక చూస్తున్న మాస్టారు

మౌళి లేచి నిలబడి, "ఇప్పుడే వస్తాను మాస్టారూ!'' అంటూ సంచీ తీసుకుని బయటికి వెళ్ళాడు "కూర్చో తల్లీ!'' నిలబడే ఉన్న సుగుణను చూస్తూ అన్నారు మాస్టారు ఒదిగి పొందికగా కూర్చుంది

సుగుణ చాలా చిక్కిపోయింది నీరసం ఆమెలో కొట్టవచ్చినట్టు కనిపిస్తోంది బహుశా సంసార భారం పైనపడటంవల్లనేమో ఆమె ఏవేవో ప్రశ్నలు వేస్తోంది ఆయన జవాబులు చెబుతున్నారు ఒక చిన్నపిల్ల గుమ్మం ముందు నిలబడి, "అక్కా! అమ్మ రమ్మంటోంది'' అని చెప్పి వెళ్ళిపోయింది "ఇప్పుడే వస్తాను మాస్టారూ!'' అని చెప్పి బయటికి వెళ్ళింది సుగుణ

ఏమీ తోచక చుట్టూ చూశారు మాస్టారు. దూరంగానే నేలమీద ఒక పుస్తకం కనిపించింది వంగి, అందుకుని చూశారు అది ఒక యస్. యస్. యల్. సి. ఇంగ్లీషు టెక్స్టు పుస్తకం. పేజీలు తిప్పారు. రెండవ పేజీలో 'సుగుణ' అన్న పేరు కనిపించింది. పుస్తకం మూసి, బజారులోకొన్న పేపరు తెరిచారు సుగుణ ఒకసారివచ్చి ఒక పళ్లెం నిండా కాగితాలు అంటించబడ్డ బిళ్ళలను తీసుకు వెళ్ళింది మాస్టారు పేపరు చదవసాగారు

* * *

పరీక్షా ఫలితాలు ప్రకటించబడ్డాయి ఆ సంవత్సరం మౌళి పాసయ్యాడు సుగుణ పరీక్ష పోయింది ముకుందరామయ్య, మౌళిని బందరు కళాశాలలో చేర్పించాడు ఆదిశేషయ్య, భార్యతో సహా నేవల్లో డికి అంగా బందరు కళాశాలల కాపురం పెట్టాడు లగా మొదటలా మౌళి, కలువపూడికి వదిహేను, లేక ఇరవై రోజులకు ఒకసారివచ్చి బియ్యం, పప్పులను పట్టించుకు వెళ్ళేవాడు వచ్చినప్పుడల్లా సుబ్రహ్మణ్యం మాస్టారిన్నీ, నీలాంబరంగార్నీ చూసి వెళ్లేవాడు.

అది ఆగష్టునెల చివరి భాగం మౌళి ఇంటరు మొదటి సంవత్సరం పూర్తిచేసి, రెండవ సంవత్సరం చదువులో జేరాడు. ఆరోజు మధ్యాహ్నం టీచర్సు రూములో కూర్చుని లైబ్రరీనుంచి తెచ్చుకున్న పుస్తకాన్ని చదువుకుంటున్నారు సుబ్రహ్మణ్యం మాస్టారు చుట్టూ చూసుకుంటూ, లోపలికి వస్తున్నాడు మౌళి పుస్తకంలోనుంచీ తల ఎత్తి చూసి, "ఎప్పుడు వచ్చావ్ మౌళీ! పనిమీద వచ్చావా?'' అన్నారు మాస్టారు "అవును మాస్టారూ! మీతో మాట్లాడాలి ఒకసారి వస్తారా'' అన్నాడు మాస్టారులేచి నిలబడి అనుసరించారు ఇద్దరూ హోటల్లోకివెళ్ళి కూర్చున్నారు మౌళి ఎలా ప్రారంభించాలా అని ఆలోచిస్తున్నాడు సుగుణను వివాహం చేసుకుంటున్నాను మాస్టారూ!'' అన్నాడు చివరికి ఆశ్చర్యంతో మాస్టారి కనుబొమ్మలు విశాలమయ్యాయి మండు వేసవిలో పిడుగుపడినట్టనిపించింది అతనివంక చూశారు "అవును మాస్టారూ!'' ఆదివారం చర్చిలో వివాహం చేసుకుంటున్నాం, మీరూ రండి'' అన్నాడు

మాస్టారికి ఏమి చెప్పాలో అర్థం కాలేదు మనస్సు కంగారుపడిపోతోంది "మీ నాన్న ఈ పెళ్ళికి అంగీకరించారా, నీలాంబరం ఒప్పుకున్నాడా?'' అన్నారు ఆతృతగా

"మా నాన్నగారికి తెలియదు. నీలాంబరం గారు ఊళ్ళోలేరు ''

"చూడుమౌళీ! ఉడుకురక్తపు వేడిలో తొందరపడకు నువ్వు ఏమి చేస్తున్నావో ఒకసారి వెనక్కి తిరిగి ఆలోచించుకో, నువ్వింకా రెక్కలురాని పక్షివి అన్నమాట మరిచిపోకు, లోకాన్ని ఎదిరించే శక్తి నీ కింకా రాలేదు నా మాట విను ''

"లోకం ఏం లోకం మాస్టారూ! రాతి యుగంనాటి మాట చెపుతారు అయినా మేము పెళ్ళి చేసుకుంటే ఈ లోకంలో ఏం చేస్తుంది దీనితో నాకు ఏం పని''

"నీకు ఇప్పుడు నేనేమీ చెప్పలేను మౌళీ! నా మాట విను కనీసం డిగ్రీ పుచ్చుకునేదాకానయినా పెళ్ళిమాట తలపెట్టకు ఈ సమయంలో ఆమెను వివాహం చేసుకుంటే, మీ నాన్న నిన్ను కాదన్నాడంటే నీ గతి అధోగతి అయిపోతుంది మౌళీ!'' మాస్టారు బాధగా చెప్పుకుపోతున్నారు.

'ఇప్పుడు నేను సుగుణను వివాహం చేసుకోకపోతే ఇంక మా జీవితాలు కలవకపోవచ్చు. నీలాంబరంగారు సుగుణకు పెళ్ళి సంబంధం చూసి రావటానికి వెళ్ళారుట ఈ సంవత్సరం చదువు పూర్తి కాగానే మా నాన్న, మా మేనమామ కూతురికి నన్ను ఇచ్చి చెయ్యాలనుకుంటున్నారు. ఏమైనా సరే ఇది ఇట్లా జరిగి తీరాల్సిందే నా స్నేహితులు కొందరు వస్తామన్నారు మీరూ ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు చర్చికిరండి'' అని లేచి నిలబడ్డాడు మౌళి

"సరే నువ్వు పద'' అని పైన గిరగిరా తిరుగుతున్న ఫానువంక చూస్తూ, కళ్ళు మూసుకున్నారు మాస్టారు. ఆయనకు ఇదంతా ఒక కలలాగా అనిపించింది 'మౌళిలో ఎంత మార్పు వచ్చింది సంవత్సరంక్రితం తలవంచుకు తిరిగే మౌళికి, ఈ నాడు సంఘాన్ని సహితం ఎదిరించటానికి సిద్ధపడుతున్న మౌళికి ఎంత వ్యత్యాసం! సాధారణంగా ఇలాంటి ప్రేమ వివాహాలు కళాశాల జీవితంతోనే ప్రారంభమవుతాయి, ఒక సంవత్సరం కాలేజీ

పూలవర్షం!

బి. నాగమల్లారెడ్డి

తెల్లగా ఫలించి యుండిన
మల్లెపూలను పాపచూచెను
కొల్లగుల్లలు కోయవలెనని
ఉల్లమందున తలచెనూ!

పందిరెంతో యెత్తుగాను
అందకుండా వుండెనూ
ఎగిరియెగిరియు చిట్టిపాప
ఎన్నొసారులు చూచెనూ!

మచ్చుకైనను ఒక్కపూవు
ఖచ్చితంబుగ కోయలేక
పూలపందిరి చుట్టు తిరిగెను
చాలసారులు పట్టువిడక...!

తొట్టతూదకొక గట్టిపూవా
తొట్టగాని చిట్టిపాప
చెట్టుచుట్టును పాతినట్టి
కట్టెలన్నిటి పట్టికదుప...

పాపతలపై పూలవర్షం
వపుమీరగ కురిసెనూ
కన్నతల్లికి ముదినివార్షం
పెన్నలాగా పొంగెనూ!

పరుగు పరుగున చిట్టిపాపను
ఉరముమీదను చేర్చితల్లి
పువ్వులన్నియు యేరికూర్చి
బుల్లి జడలో పెట్టెఅల్లి...!

అడుగే మౌళికి ఇంత హితం చేస్తుందా? ఏమో!?'

* * *

"అరరే, మీరు ఒంటరిగా కూర్చున్నారా, సుగుణ ఎక్కడికి వెళ్ళింది" అంటూ ఒక బరువాంటి పంచితో ప్రవేశించిన మౌళి "సుగుణా, సుగుణా!" అని కేకపెట్టాడు. గుమ్మంలోనుంచి బయటికి చూస్తూ. "అహ......ఫరవాలేదులే మౌళి! అమ్మాయి ఏదో పనిమీద వెళ్ళినట్టుంది" అన్నారు మాష్టారు చేతిలోని పేపరు మడుస్తూ. మౌళీ పంచి లోపల పెట్టేవచ్చి, మాష్టారి ప్రక్కన కూర్చుంటూ, దగ్గరలో ఉన్న స్కూల్ ఫైనల్-ఇంగ్లీష్ పుస్తకాన్ని చేతిలోకి తీసుకుంటూ, "వచ్చే మార్చికి సుగుణను స్కూల్‌ఫైనల్ పరీక్షకు ప్రైవేటుగా కట్టించాను మాష్టారూ! ఏదో, ఆ పరీక్ష పాసై, ఆమెకూ ఒక చిన్న ఉద్యోగం దొరికిందంటే వేడి నీళ్ళకు చన్నీళ్ళలాగా చేసుకోవచ్చు. లేకపోతే ఇద్దరు పిల్లలతో సంసారం గడపటం అంత తేలికగా కని పించటంలేదు. అందుకే తీరిక వేళల్లో బిళ్ళలకు రంగు కాగితాలు అంటిస్తూ ఉంటుంది. అలా చేస్తే నెలకి రెండు రూపాయలు ఇస్తారు. ఇంటి పనులు చూసుకుంటూ, పిల్లలను సముదాయించు కుంటూ ఉండే సుగుణకి రోజుకూ మూడువందు తయారు చెయ్యటమే కష్టమైపోతోంది. ఇందాక మనం వడచివచ్చిన పసారా గదుల్లో కాపురముండే వాళ్ళంతా, ఇదే వృత్తి చేస్తూ ఉంటారు. ముఖ్యంగా మా పెద్దవాడు పుట్టి రెండున్నర సంవత్సరాలైనా లేచి కూర్చోలేడు, నడువలేడు. ఏమిటో సంసారం" అంటూ తన సాధక బాధకాలను అప్పులతో చెప్పుకుపోతున్నట్టు చెప్పసాగాడు మౌళి.

అంతా వింటున్న మాష్టారు, మనస్సులో బాధ పడ్డారు. 'పువ్వుల్లో పుట్టిన అతను, ఎండ కన్నెరు గక పెరగాల్సినవాడు. కావాలని కోరుకుని సుగుణను చేసుకున్నాడు. ఒకవేళ అవిధంగా కోరుకున్న జీవితానికి ఈనాడు బాధపడుతున్నాడా? ఏమో!?

మాష్టారికి బాగా గుర్తు. అతని పెళ్ళి పందిళ్ళంలో చర్చిలో అనేకమంది అనేక విధాలుగా ఉపన్యాసాలు ఇచ్చారు. అతను చేసినపని సమాజానికి గీటురాయి అనీ, అలాంటివి ఎన్నో సంస్కారణలు జరగాలనీ, సంస్కరణలు జరిగితేనే సంఘం బాగుపడుతుందని అన్నారు.

* * *

ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు చర్చిలో అతి నిరాడంబరంగా వివాహం చేసుకున్నారు చంద్రమౌళి, సుగుణ. చాలామంది వచ్చారు. తోచిన విధంగా ఉపన్యాసాలు ఇచ్చారు. ఒక మూలగా బల్ల మీద చేతులు ఆనించి కుర్చీలో కూర్చుని చూస్తున్నారు సుబ్రహ్మణ్యం మాష్టారు. చిన్న టీపార్టీ జరిగింది. అందరికీ కరచాలనం చేశాడు మౌళి. తెలుగు సాంప్రదాయం ప్రకారం మౌళి, సుగుణ, మాష్టారి కాళ్ళకు నమస్కరించారు. ఆయన దీవించారు మనస్ఫూర్తిగా. అంతా బయటికి వచ్చేస్తున్నారు. "మాష్టారూ! రాత్రికి మీ ఇంటికి వస్తాను ఉంటారుకదూ?" అన్నాడు మౌళి. ఆయన తల ఊపి వెళ్ళిపోయారు.

రాత్రి మౌళి మాష్టారి ఇంటికి వచ్చాడు. "ఏదైనా తొందరపడ్డావు మౌళి! కానియ్......గతం వాస్తే, జరగాల్సినదానిని గురించి ఆలోచించు"

వ్యథిత హృదయాలు

అన్నారు.

"రేపు ఉదయం మా నాన్నగారితో అన్ని విషయాలూ చెప్పివేస్తాను. కాదంటే మా పొట్ట మేము పోషించుకోలేనంత అధమస్థితిలోలేము" అన్నాడు మౌళి ఉద్రేకంగా.

"ఆవేశపడకు మౌళి! ఈ సమయంలో ఎంత ఓర్పు కలిగించుకుంటే అంతమంచిది. ముందు నువ్వు వెళ్ళి మాట్లాడుతూ ఉండు, నేను వస్తాను. మరి ఒకళ్ళ విషయంలో అయితే కలిపించుకునేవారుకాదేమోగానీ, అతనిమీద ప్రేమకొద్దీ ముకుందరామయ్య తన మాటవింటాడనీ ఆశకొద్దీ ఆమాట అన్నారు మాష్టారు. ఆ రాత్రి మౌళి అక్కడే పడుకున్నాడు. చాలాసేపటివరకూ ఇద్దరకూ నిద్ర రాలేదు.

ఉదయం మౌళి ముందు ఇంటికి వెళ్ళాడు. మాష్టారు సంధ్య వార్చుకుని బయలుదేరారు.

కోపంతో కూడిన ముకుందరామయ్య రంకెలు వీధిలోకే వినపడుతున్నాయి. "మన కులం ఏమిటి, మన అంతస్తు ఏమిటి, కూటికి గతిలేని బికారి దాన్ని పెళ్ళి చేసుకుంటావా, నీకు బుద్ధి ఉందా? ఎవడు నేర్పాడు ఇదంతా. పిచ్చి పిచ్చి వేశాలు

నాటకం కంపెనీ మేనేజరు: సార్! మేము 'యుద్ధం గెలిచాం' అనే నాటకాన్ని వేస్తున్నాం. మీరు అధ్యక్షత వహించాలి.

పెద్దమనిషి: ఆ నాటకం పైనా వాళ్లు వేశారుగా! మీరు వేరే ఏదైనా వేస్తే బాగుంటుంది.

కె. రంగారావు

వేశావంటే కుక్కను తరిమినట్టు తరిమివేస్తాను తెలుసా" అంటూ అరుస్తున్నారు.

మాష్టారు ఇంట్లోకి వచ్చారు. "రావయ్య సుబ్రహ్మణ్యం! చూశావా వీడు చేసిన నిర్వాకం. తప్పి తలకెత్తుతాడనుకుంటుంటే సమస్యల్ని తెచ్చిపెడుతున్నాడు. చెప్పవయ్యా! నువ్వైనా చెప్పు. నీ విద్యార్థికి, ఇలాంటి పిచ్చివేషాలు మానెయ్యమను. ఆ పిల్లకు విడాకులు యిమ్మను, చెప్పవయ్యా!" ఉద్రేకంతో వూగిపోతూ, అరుస్తున్నాడు ముకుందరామయ్య.

మాష్టారు ఏం చెపుతారు!

"ఇంతకీ అసలు వీడు ఏం చేశాడో తెలుసా?" అన్నాడు ముకుందరామయ్య అనుమానంగా. మాష్టారు భయపడ్డారు, ఒక్కసారి మౌళిని చూశారు అతను తలవంచుకుని, చేతులు వెనక్కి కట్టుకుని, కాలివ్రేలితో నేలమీద గీతలు గీస్తున్నాడు. "తెలుసు" అన్నారు మాష్టారు తెగించి.

"ఆ......తెలుసా! అయితే నీకు తెలిసే ఇదంతా జరిగిందన్నమాట సుబ్రహ్మణ్యం! నువ్వు చేసిందా ఇది. ఆనాడు నాటకం ఆడింది. నువ్వూ, నీలాంబరం ఆడిన అంతర్నాటకమా ఇది నువ్వు ఇంత నీచుడివా?" కళ్ళు తెలియని స్థితిలో ఉన్నాడు

ముకుందరామయ్య. అంతా మౌనంగా విన్నారు మాష్టారు. రంకెలువేస్తూ, బుసలు కొడుతున్న ముకుంద రామయ్యతో నెమ్మదిగా "చూడు ముకుందయ్యా! సుగుణ చాలా అణకువ, సుసాంప్రదాయాలుగల పిల్ల. పోతే కులం, గోత్రాలు ఈ రోజుల్లో అంతగా పట్టించుకోతగ్గవికావు. బాగా ఆలోచించి అబ్బాయి కావాలని చేసుకున్నాడు."

"అవు" ఉరుములాగా గర్జించి, "అంత సుగుణవంతురాలిని నీ కొడుక్కి ఎందుకు చేసుకోలేక పోయావ్! నీకు కావల్సింది నీ కులం పిల్లా, నన్నుల్ని చేసుకోమని సలహా ఇచ్చేది అన్యకులపు పిల్ల నీనా? సుబ్రహ్మణ్యం! నీలో ఇంత కల్మషముందని కల్లో కూడా తలంచక నీతో స్నేహం చేశాను. దానికి తగిన ప్రతిఫలమే చూపించావు......వెళ్ళు ఇంక నా గుమ్మం తొక్కకు, మా ఇంటి విషయాలు మేం చూసుకోగలం" అన్నాడు. ఆ మాటలు అన్నది ఆయనకాదు, ఆయనలో జీర్ణించుకుపోయిన ఆగ్రహావేశాలు అని మాష్టారికి తెలుసు. అందుకే "కావాలని మా అబ్బాయి కోరుకుంటే, వాడు కోరుకున్నపిల్ల ఎలాంటిదైనా వివాహం చెయ్యటానికి నాకు ఎటువంటి అభ్యంతరంలేదు ముకుందరామయ్యా! అది మాత్రం గుర్తుంచుకో" అని లేచి నిలబడ్డారు.

"చాల్చాలు పోవయ్యా! కబురు చెప్పటా, క్రియలో చూపటానికి సహస్రం తేడా ఉం" అన్నాడు ముకుందరామయ్య కోపంగా. మాష్టారి వంక బాధగా చూశాడు మౌళి. ఇంక అక్కడ ఉండలేక బయటికి వచ్చేశారు మాష్టారు.

మరొక రెండు గంటలతరువాత ఒక చిన్న సూట్‌కేస్ తీసుకువచ్చాడు మౌళి. తండ్రి ఆ పిల్లకు విడాకు లివ్వమన్నాడనీ, తను అందుకు ఒప్పుకోలేదనీ, ఇంట్లోనుంచి పొమ్మన్నాడనీ, తను వచ్చేశాననీ చెప్పాడు. పెద్దగా నిట్టూర్చారు మాష్టారు

వారం రోజులు మౌళి కాలుకాలిన పిల్లిలాగా ఆ వూరునుంచి బెజవాడకు, బెజవాడనుంచి ఆ వూరుకు తిరిగాడు. అదే సమయంలో నీలాంబరం వూరునుంచి వచ్చాడు. అన్ని విషయాలూ వివరంగా చెప్పారు మాష్టారు, మౌళి. కోపంతో మండిపడతాడని భయపడ్డారుకానీ, నీలాంబరం అంతా విన్నాడు. మౌనంగా. చివరికి, "జరిగిందేదో జరిగిపోయింది. అమ్మాయిని మా ఇంట్లోనుంచీ ఎంత త్వరగా తీసుకువెళ్తే, మాకు ఎంతో ఉపకారం చేసినవాడి వవుతావు" అన్నాడు మరొక దిక్కుగా చూస్తూ. గది గుమ్మంలో నిలబడి వింటున్న సుగుణ దుఃఖంతో నిలువలేక లోపలికి పరుగెత్తింది. "సాధ్యమైనంత త్వరలోనే సుగుణను తీసుకు వెళ్తాను మాష్టారు" అని వచ్చేశాడు మౌళి.

ఆరోజు సాయంత్రం మాష్టారు, స్కూల్‌నుంచి ఇంటికివచ్చేసరికి మౌళి వీధి అరుగుమీద కూర్చున్నాడు. బట్టలు మాసిపోయాయి. మాష్టార్ని చూసి, నవ్వుగా నవ్వాడు. ఆయన తాళంతీసి లోనికి నడిచారు. అతనూ లోపలికివస్తూ, "సుగుణ, నేనూ ఈ రాత్రి బండికి బెజవాడ వెళ్తున్నాము మాష్టారూ! అక్కడ ఒక ప్రింటింగ్ ప్రెస్‌లో ప్రూఫ్ రీడర్‌గా ఉద్యోగం దొరికింది. తెల్లవారి జేరిపోవాలి. ఆ ప్రెస్ వెనుకగానే ఒక గది ఖాళీగా ఉంది. అందులో జేరుతాం ప్రస్తుతం" అని గోడవారగా పెట్టుకున్న తన పెట్టెను తీసుకుంటూ, "మాష్టారు! నా మూలంగా మీరు, మా నాన్నగారివల్ల

అనేక మాటలు అనిపించుకున్నారు. అనవసరంగా. నన్ను క్షమించండి. ఏనాడైనా మా నాన్నగారి మనస్సు మార్చుకుని మీతో మాట్లాడితే ఆయన మాటను నేను పాటించలేకపోయినందుకు క్షమాపణ కోరుకున్నానని చెప్పండి" అంటూ ఉండగా, అతనికళ్ళు చెమ్మగిల్లాయి. నోట మాటరాక రెండు చేతులూ ఎత్తి నమస్కరించి, పెట్టెను తీసు తీసుకున్నాడు. మాస్టారికి కళ్ళనీళ్ళ పర్యంతమైంది. దూరంగా వెళ్ళిపోతున్న, క్రొత్తగా సంసార జీవితంలో ప్రవేశించబోతున్న మౌళిని చూస్తూ నిలబడిపోయారు.

* * *

సుగుణ వచ్చింది. "ఎక్కడికి వెళ్ళావ్! మాస్టార్ని ఒంటరిగా వదిలి" అంటూ కేకలు వేశాడు మౌళి" అహా..........ఏం మౌళీ! నీకూ కోపం వస్తోందే?" అన్నారు మాస్టారు నవ్వుతూ. "అవును మాస్టారూ! పిల్లల తండ్రులయ్యారుగా" అంది సుగుణ.

"ఆ, ఆ, పద" ఇద్దరూ వంటిల్లు అనబడే కొసదా వెనక్కి నడిచారు. ఒక ప్లేటులో మామిడి పండు ముక్కలు, అరటిపళ్ళు తెచ్చి మాస్టారి ముందు ఉంచుతూ, "తీసుకోండి మాస్టారూ!" అన్నాడు మౌళి. కంగారుగా "అరరే, ఇదేమిటి నేను భోజనం చేసే ఇంటివద్దనుంచి బయల్దేరాను మౌళీ!" అన్నారు. "ఫరవాలేదు, తీసుకోండి!" బలవంతం చేశాడు మౌళి.

"నా మాట విను మౌళీ! ఇన్ని తినలేను! పోనీయ్ తృప్తికోసం రెండు ముక్కలు తీసుకుంటాను" అని రెండు మామిడి ముక్కలు తీసుకున్నారు. "అసలు మిమ్మల్ని భోజనం చెయ్యమనే అడుగుదామనుకున్నాను కానీ......" ఆగిపోయాడు మధ్యలోనే మౌళి.

"ఊఁ, కానీ....... నా కలాటి పట్టింపులు లేవని మీ నాన్న కావాడే చెప్పాను. మౌళీ! మనస్సులో ఒక టుంచుకుని, మాటల్లో, మరొకటి చెప్పే తత్వం కాదు నాది, నీకు అనుమానంగా ఉంటే ఈ రాత్రికి మీ ఇంట్లో భోజనంచేసి మరీ వెళ్తాను" అన్నారు. మౌళి, ఆనందంగా, "అలాగే గనక జరిగితే మా సంసార జీవితంలో తొలిసారిగా చేస్తున్న అతిథి సత్కారం అని ఆనందిస్తాం మాస్టారూ!" అన్నాడు. "అలాగే తప్పక మీ కోరిక తీరుస్తాను" అన్నారు మాస్టారు. "అప్పు డప్పుడూ మన వూరివాళ్ళు ఇక్కడ కనిపిస్తూ ఉంటారు. వాళ్ళను పలకరించాలంటే ఏదో తెలియని భయం సన్నాపరించేది. వాళ్ళకు కనిపించకుండా తప్పుకు తిరిగేవాణ్ణి."

"అంతరాత్మ సాక్షిగా నువ్వు చేసింది తప్పు లేదని నీకు తోచినప్పుడు మనుష్యులకేకాదు. భగవంతునికి కూడా భయపడవల్సిన పనిలేదు లే!" బయటికివెళ్ళి చేతులు కడుక్కువచ్చారు. దూరంగా నిలబడ్డ సుగుణ శ్రద్ధగా మాస్టారి మాటలు వింటోంది.

"అలాగనే మన వూరి రమణయ్యనాయుడుగారి అబ్బాయి సుబ్బారావు కనిపిస్తే — ఒక్కే స్కూల్లో చదువుకున్నాం. ఒకే వూరివాళ్ళంగదా అని—పలకరించాను. అతనే చెప్పాడు నాన్నగారు పోయిన సంగతి. మరొకసారి బస్సుస్టాపులో కనిపించి నప్పుడు పలకరిస్తే చుర చుర చూసి వెళ్ళిపోయాడు. ఎందుకో ఈ నాటికీ నా కర్థంకాదు. అందుకే మన వూరివాళ్ళు కనిపించినా పలకరించటానికి భయపడుతూ ఉంటాను" అన్నాడు మౌళి. "వింత వ్యక్తులు" అని నవ్వారు మాస్టారు.

చాపమీద పడుకున్న పిల్లల్లో ఒకడు కళ్ళు తెరిచి చూస్తున్నాడు. మౌళివెళ్ళి వాణ్ణి ఎత్తుకుని వచ్చి, "వీడే మాస్టారూ! మా జ్యేష్ఠుడు, చిన్న ముకుందరామయ్య" అన్నాడు నవ్వుతూ. "అలాగా" అంటూ చేతుల్లోకి తీసుకున్నారు వాణ్ణి. అంతా సుగుణ పోలికే. పిల్లవాడు సన్నగా, బలహీనంగా ఉన్నాడు. కంటిక్రింది రెప్ప విరిచి చూశారు. ఎక్కడా రక్తపు జీర కనిపించలేదు. "చాలా బలహీనంగా ఉన్నట్టున్నాడు. ఏదైనా మందిప్పించు" అన్నారు మౌళి చేసే ఉద్యోగంతో టానిక్కులు కొనగలిగే తాహతు అతనికి లేదని ఆయనకు తెలియకపోలేదు.

"కాసేపు విశ్రాంతి తీసుకోండి మాస్టారూ!" అంటూ పిల్లవాణ్ణి తీసుకుని దిండు తెచ్చివేశాడు. ఆయన నడుం వాల్చారు. కొద్దిసేపు వాళ్ళ వూరి విషయాలు మాట్లాడుకున్నారు. మాస్టారు ఆలోచిస్తున్నారు. "ముకుందరామయ్య అంతిమ కోరిక అతనికి ఏ విధంగా తెలియజెయ్యాలి, అది విన్న తర్వాత అతని హృదయం ఏ విధంగా పరిణామం చెందుతుంది" అని కళ్ళు మూసుకున్నారు.

* * *

మౌళి ఆవిధంగా వివాహం చేసుకుని కన్నతండ్రిని సహితం లెక్కచెయ్యక, ఇల్లువదలి వెళ్ళిపోయేసరికి ముకుందరామయ్యమీద, బంధువర్గంలోనుంచి అనుకోని సూటీ, పోటీ మాటలు అనేకం వచ్చాయి. పైకి గంభీరంగా కనిపిస్తున్నా, మనస్సులో కుమిలిపోసాగారు ముకుందరామయ్య. చంద్రమౌళి చేసిన పనికి శారీరకంగా కాకపోయినా, మానసికంగా కుమిలిపోయాడు. బంధువుల కూటమిలో ఆయన కొడుకు చేసిన పని ఒక మాయని మచ్చగా ప్రచారమవుతోంది. తెలిసీ, తెలియని వయస్సులో తల్లి పోయినా, కన్నతల్లికన్నా మిన్నగా వాణ్ణి పెంచినా, వాడెందు కలా తయారయ్యాడు? వాడికేం లోపం చేశాడని? ఈ ప్రశ్నలకు ఆనాటికీ ముకుందరామయ్యకు సమాధానం దొరకలేదు.

పెద్దవాడు ఆవిధంగా ఆయనతో ప్రేమబంధాలు తెంచుకుని వెళ్ళిపోయేసరికి చిన్నవాడూ అదే విధంగా తయారవుతాడేమోననే భయంతో ఆ సంవత్సరం సత్యానికి పెళ్లి చేసేశాడు ముకుందరామయ్య. వయస్సులో పెద తేడా లేకపోయినా, అది శేషయ్య తన కూతురును, సత్యాని కివ్వటానికి అభ్యంతరం చెప్పలేదు. చిట్టెమ్మకు, సత్యానికీ వివాహం జరిగిపోయింది. ఆ వేడిలో ఆదిశేషయ్య ఒత్తిడితో ముకుందరామయ్య, మౌళిమీద కోపంతో ఆస్తినంతా సత్యానికి ఇష్టానుసారం వ్రాసేశాడు.

అదే సంవత్సరం సుబ్రహ్మణ్యం మాస్టారు, గోపాలకృష్ణకు వివాహం తలపెట్టారు. ఆయనకు ముకుందరామయ్యమీద ఏనాడూ కోపంలేదు. పెళ్లి శుభలేఖ అందించి, ఆహ్వానించారు. మండిపడ్డాడు ముకుందరామయ్య. "నా గుమ్మం ఎందుకు తొక్కావ్! బుద్ధి ఉన్నవాడికి ఒక్కమాట చాలు" అంటూ కడుపులోనిదావాన్ని ఒక్కసారి వెళ్ళగ్రక్కించాడు, శుభలేఖను ముక్కలుగా చించి నేలకేసి కొట్టాడు. మాస్టారి మనస్సు చివుక్కుమంది. ఎందుకు వెళ్ళినా అనుకుంటూ బయటికి వచ్చేశారు. నీలాంబరంను పిలిచినా రాలేదు పెళ్ళికి.


* * *

మాస్టారు కళ్ళు తెరిచి చూసేసరికి మౌళి కూర్చుని పేపరు చూస్తున్నాడు. వంటిల్లు అనబడే తెర వెనుక గిన్నె లేవో చప్పుడవుతున్నాయి. మౌళి రెండో కొడుకులేచి ఏడుపు ప్రారంభించాడు. లేచి వెళి ఎత్తుకుని వాణ్ణి కూడా మాస్టారికి చూపించాడు. "ముఖం కడుక్కోండి మాస్టారూ!" అని చెంబుతో నీళు తెచ్చిఇచ్చింది సుగుణ. మాస్టారు చేతి గడియారం చేసుకున్నారు. నాలుగు గంటలు కావస్తోంది. లేచివెళ్ళి ముఖం కడుక్కున్నారు. మౌళి తుండు ఇచ్చాడు. కాఫీ తెచ్చి ఇచ్చింది సుగుణ. కాఫీ తీసుకున్న తరువాత "అలా వెళ్ళి వద్దామా?" అన్నాడు మౌళి. మాస్టారులేచి నిలబడ్డారు.

ఇద్దరూ బయటికివచ్చి నడువసాగారు. మాస్టారు మెల్లగా ముకుందరామయ్య అంతిమ కోరికను చెప్పటానికి ఉపక్రమించారు.

* * *

అవి వేసవి సెలవులు. మరొక వారంరోజుల్లో పరీక్షా ఫలితాలు తెలియజెయ్యాలి. సుబ్రహ్మణ్యం



బి. లలిత కాకినాడ.

వ్యధిత హృదయాలు

మాస్టారు తెలుగులో ఉత్తీర్ణులైనవారి లిస్టును తయారు చేస్తున్నారు. అంతకు వారం రోజులు ముందే ముకుందరామయ్యకిందెట్లు, పిడెట్లుగా ఉన్నాడనీ చూచాయగా విన్నారు. ఎలా ఉన్నాడో చూసిరావాలని అనిపించినా, గోపాలకృష్ణ పెళ్ళికి పిలవటానికి వెళ్ళినప్పుడు జరిగిన సంఘటన గుర్తుకొచ్చి, అలా చెయ్యనిచ్చిందికాదు.

ఆరునెలల పూర్వందాకా అప్పుడప్పుడూ ముకుందరామయ్య కనిపిస్తూ ఉండేవాడు. మాస్టార్ని చూసి నప్పుడల్లా బొమ ముడివేసి పిలుంచే మరొక సందులోకి తప్పుకునేవాడు. లేకపోతే రుసరుస నడిచిపోతూ, ఆయనను ఒక పురుగులాగాచూసి వెళ్ళేవాడు ముకుందరామయ్య. కొందరు అనుకుంటూ ఉండగా విన్నారు మాస్టారు, 'ఆయనకు సుస్తీగా ఉందనీ, చిన్నకొడుకు, కోడలు సహాయ సేవలు కించిత్తు గూడా ఆయనకు లభించటం లేదనీ, ఒక దిక్కులేనివాడుగా జమకట్టి వడ్లకొట్లో పారేశారనీ, ఆదిశేషయ్య, అతని భార్యా ఆయనను అసలు పలకరించనే పలకరించరని' అంతా విని మనస్సులో బాధపడ్డారు.

అనుమానం వచ్చి పరీక్ష పేపర్లకట్ట విప్పి వరుస నెంబరు ప్రకారం చూస్తున్నారు మాస్టారు.

గుమ్మం ముందు ఏదో అలికిడైంది. తలెత్తి చూశారు మాస్టారు. ముకుందరామయ్య పెద్ద పాలేరు. నమస్కరించి, "పెద్దయ్యగారు మిమ్మల్ని ఒకసారి రమ్మన్నారు బాబూ!" అన్నాడు. మాస్టారికి ఆశ్చర్యం వేసింది. "ఎవర్ని నన్నా?" అన్నారు అనుమానంగా. "అవును బాబూ! మిమ్మల్నే" అన్నాడు "ఎవరు ముకుందరామయ్యా?" ఇంకా అనుమానం తీరక అడిగారు. "అవును" అన్నాడు పాలేరు. "వస్తున్నావద" అని పేపర్లు కట్టకట్టి డ్రాయర్లో పెట్టి, ఇంటికి తాళంవేసి బయలుదేరారు.

వీధి గదిలో పడుకున్నాడు ముకుందరామయ్య. పూర్వం అది వడ్లకొట్టుగా వాడేవారు. గాలిరాదు. కిటికీలు అసలే లేవు. వెలుగు ఒక్క గుమ్మంద్వారా మాత్రమే వస్తోంది. ముకుందరామయ్యను దగ్గరగాచూసి, ఉలిక్కిపడ్డారు మాస్టారు. తెల్లగా పాలిపోయి, మంచానికి అంటుకుపోయాడు. లోతుకు పోయిన కళ్ళలోనుంచి ఏకధారగా కన్నీళ్ళు ప్రవహిస్తున్నాయి. మాస్టార్నిచూసి, సిగ్గుపడుతూ, ఏదో చెప్పాలనుకుని చెప్పలేక అవస్థ పడుతున్నాడు. అది గ్రహించారు మాస్టారు.

"రా, సుబ్రహ్మణ్యం! అలా కూర్చో" అంటూ దూరంగాఉన్న స్టూలును చూపించాడు. దాన్ని ముకుందరామయ్య దగ్గరగా లాక్కుని కూర్చున్నారు మాస్టారు. ముకుందరామయ్య చిన్న కోడలు చిట్టెమ్మ గదిలోకి తొంగిచూసి, చరచరా వెళ్ళిపోయింది. "జీవితంలో చంద్రమౌళికి తీరని ద్రోహమే చేశాను సుబ్రహ్మణ్యం! అదే నన్ను ఈనాడు కట్టి కుడుపుతోంది. వాడేదో తప్పు చేశాడని తరిమివేశాను. చిన్నవాడేదో ఉద్ధరిస్తాడని ఉన్నదంతా కట్టబెట్టాను. నిజం గ్రహించిన ఈనాడు నిస్సహాయుణ్నైపోయాను మాస్టారూ! నిస్సహాయుణ్నైపోయాను......వాడికి చేసిన అన్యాయానికి నాకు తగిన ప్రతిఫలాన్నే ఇస్తున్నాడు భగవంతుడు!" అంటూ అంతవరకూ కడుపులో

దాచుకున్న దుఃఖాన్నంతా ఒక్క పెట్టున బయట పెట్టి, పెద్దగా ఏడ్చేశాడు.

ముకుందరామయ్య మాటలు మాస్టార్ని ఆశ్చర్యంలో ముంచివేశాయి. స్తంభించిపోయి వినసాగారు. "నన్ను దేముడు గూడా క్షమించడు పంతులూ! డబ్బుగలవాడు ఏపని చేసినా కప్పిపుచ్చగలదు సంఘాన్ని. లేనివాడు మంచి చేసినా సంఘానికి నచ్చకపోతే మాయని మచ్చగా ముద్ర వేస్తుంది వాని ముఖంమీద. వివాహం అయినవాడు ఎలా తిరిగినా, ఎన్ని తప్పుడు వేషాలు వేసినా తప్పులేదు! బుద్ధిమంతురాలు, గుణవంతురాలు అయిన పిల్లను కోరుకున్నదాన్ని చేసుకుంటే సంఘం రాబందులాగా పొడుస్తుంది. ఇంతకాలం మౌళిని నేను సంఘం చూసే దృష్టితోనే చూశాను. అదే వాడికి తీరని ద్రోహం చేసింది. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకోవల్సిన స్థితి వచ్చింది. వాడెక్కడున్నాడో, ఏం చేస్తున్నాడో.......నాయనా మౌళీ!" అంటూ పెద్దగా ఏడ్చాడు ముకుందరామయ్య.

ఆయనను సముదాయించబోయి విఫలులయ్యారు మాస్టారు. "నన్ను ఇలా బాధపడనియ్ సుబ్రహ్మణ్యం! ఇలా బాధపడితేనైనా మనస్సు కొంత శాంతిస్తుందేమో! ఆరునెలలుగా మంచంపట్టి చెప్పుకోటానికి ఆత్మీయులు లేక, కుమిలిపోతున్నాను. నువ్వేదో అన్యాయం చేశావని, నువ్వూ, నీలాంబరం ఏదో నాటకం ఆడారని ఆనాడు వళ్ళు తెలియని కోపంలో పశుత్వంగా ప్రవర్తించాను. అనేక దుర్భాష లాడాను. అంతా ఈనాడు గ్రహించాను. కానీ, ఏం లాభం. నోరు జారిన తరువాతచూడు ఈనాటి నా స్థితి. మేనగోడలు కలసిన సంబంధం అని ఆనందించాను, కోరి కలుపుకున్నాను. ఏం ఉపయోగం. ఉన్నా. నా ముఖం ఎవరూ చూడరు. ఎంత అరచినా, నా మాట వినిపించుకోరు, ఇంతకన్నా పాలేళ్ళు నయం. డబ్బు గలవాడు ఏం చేసినా ఏమన్నా చెలామణి అవుతుంది. మొన్న మా చిన్న ప్రబుద్ధుడు......ఛీ........చెప్పుకుంటే సిగ్గుచేటు. పొలంలో పనికి వచ్చిన పిల్లతో సరసాలు సాగించాట్ట, దాని మొగుడు పొగలు కక్కుతూ, ఇంటిమీదికి పోట్లాట కొచ్చాడు, చూశావా పొరపాట్లు జీవితాన్ని ఎంత పతనానికి క్రుంగదీస్తున్నాయో" అంటూ ఆయాసపడసాగాడు.

"ఆయాసపడకు ముకుంద రామయ్యా! విశ్రాంతి తీసుకో" అన్నారు మాస్టారు.

"హుఁ........విశ్రాంతి, నా కింక మిగిలింది ఒక్కటే శాశ్వత విశ్రాంతి సుబ్రహ్మణ్యం! నిన్నరాత్రినుంచీ అసలు త్వరగా ఎప్పుడు చచ్చిపోతానా అని ఆలోచిస్తున్నాను." ఆయన కళ్ళు చెమర్చాయి. "ఒక్క విషయం చెప్పు సుబ్రహ్మణ్యం! నాకు పిచ్చెక్కిందా?" అన్నాడు ముకుందరామయ్య. ఉలిక్కిపడ్డారు మాస్టారు. వంగి, ముకుందరామయ్యచేతిని పట్టుకుంటూ, "ముకుందరామయ్యా! ఏమిటా మాటలు" అన్నారు. "అవును మాస్టారూ! నిన్న ఆ దగుల్బాజీ ఆదిశేషయ్య అన్న మాటలు, సత్యాన్ని ఆ పిల్లతో సరసాలాడిన విషయం గురించి కేకలు వేస్తుంటే, వాడు వచ్చి, "నీకు పిచ్చిపట్టేట్టుంది, గొలుసులు వేస్తాను" అంటాడు, భార్య తమ్ముడని చేరదీస్తే పాముగామారి విషాన్ని కక్కుతున్నాడు. ఇన్ని జరిగిన తర్వాత ఇంక నే బ్రతికేం, చచ్చేం. కానీ, ఒక్క సహాయం చేసిపెట్టు ఒకసారి నీలాంబరాన్ని రమ్మన్నానని చెప్పి, తీసుకురా. ఏనాటికైనా మౌళి కనిపిస్తే........ పెద్ద..........పెద్దవాణ్ణైనా, వాడికి చేసిన అన్యాయానికి క్షమార్పణ కోరుకున్నానని చెప్పు" అంటూ మళ్ళీ పెద్ద పెట్టున ఏడ్చేశాడు. మాస్టారికి ఆ సమయంలో కళ్ళ నీళ్ళు తిరిగాయి. ఆయనకు మౌళి వూరు విడిచివెళ్తూ, అన్న మాటలు గుర్తొచ్చాయి. అవే చెప్పారు "ఏనాటికైనా నువ్వు మనస్సు మార్చుకుని, వాతో మాట్లాడటం సంభవిస్తే, అతను మీమాటకాదని వెళ్ళిపోయినందుకు క్షమార్పణ కోరుకున్నానని చెప్పమన్నాడు" అని చెప్పారు.

ఈ మాటలు విని ముకుందరామయ్య మరింత విచారపడ్డాడు. "అయ్యయ్యో! మౌళీ! నీ కెంత ద్రోహం చేశాన్రా తండ్రీ!!!" అంటూ పెద్ద పెట్టున ఏడ్చాడు. అప్పుడే పొలంనుంచి వస్తున్న సత్యం, తండ్రి పడుకున్న గదిలోకి తొంగిచూసి, మాస్టార్ని చుర చురా చూసి వెళ్ళిపోయాడు లోపలికి. మరోకవైపుకు తిరిగి కళ్ళు తుడుచుకుని, "అదే పంతులూ! ఈ అంత్య సమయంలో నేను కోరేది, అంతకంటే మరేంలేదు" అన్నాడు. మళ్ళీ కళ్ళల్లో నీళ్ళు తిరుగుతుండగా, "అలాగే ముకుందయ్యా! నువ్వేం దిగులుపడకు" అని ధైర్యం చెప్పి, బయటికి వస్తున్న మాస్టారికి, ఇంట్లో సత్యం పెద్దగా అంటున్న మాటలు వినిపించాయి. "అందుకని ఆయనగారు, ఈయనగారితో చెప్పుకుని విలపిస్తున్నాడా! చెప్పుకోనియ్, ఈయనేం నా తల కొట్టి మొలేస్తాడా" అంటున్నాడు. "ఇంకా నయం ఆమాత్రం ఒక గదంటూ ఏర్పాటు చేశాం, లేకపోతే వీధిలో పారేసేవాళ్ళం" అంటోంది ఆదిశేషయ్య కంఠం. విని, వెళ్ళిపోయారు మాస్టారు.

సుశీల: హలో, లలితా! మా ఆయన కీల్పాక్ పిచ్చాసుపత్రిలో జాయిన్ అయారు, తెలుసా!

లలితా: అయ్యో, పాపం! ఆయనకి పిచ్చి ఎప్పుడు పట్టిందే.

సుశీల: పిచ్చిపట్టడం కాదే, అందులోని ఉద్యోగం వరించింది.

కె. రంగారావు (కాకరపర్రు)

నెల రోజులు గడిచిపోతోంది. మాస్టారు ఒకసారి బెజవాడ వెళ్ళి మౌళికోసం వాకబు చేశారు. అతని ఉనికి చెప్పినవాళ్ళు ఒక్కళ్ళూ దొరకక నిరాశగా తిరిగి వచ్చారు. నీలాంబరంకు ముకుందరామయ్య రమ్మన్న విషయం చెప్పారుకానీ, ఆయన మౌనంగా ఉండిపోయాడు. ఆయనకు ముకుందరామయ్యను కలవటం ఇష్టంలేదుగామల్లు అనుకున్నారు మాస్టారు. ఆయనమాత్రం ప్రతిరోజూ వెళ్ళి మాట్లాడి వచ్చేవారు.

ఆరోజు ఉదయం ముకుందరామయ్య పెద పాలేరు ఏడుస్తూవచ్చి, ఆయన పోయారని చెప్పాడు. మాస్టారి హృదయం గతుక్కుమంది. ఎలాగూ బ్రతకడని తెలుసుకానీ, అంత త్వరగా పోతాడనుకోలేదు. మనస్సులో ఏడ్చేశారు. కొన్ని రోజులు తిండి గూడా సహించేదికాదు. ఎంతో బాధపడేవారు. స్నేహం అలాంటిది.

* * *

"పట్టి ఆయన్ని సుఖపెట్టలేకపోయినా, పొట్టను పెట్టుకున్నాం మాస్టారూ!" అంటూ మాస్టారు చెప్పినదాన్ని కళ్ళనీళ్ళతో విన్న మౌళి బాధపడుతూ అన్నాడు. ఇద్దరూ ఒక వంతెనమీదకి వచ్చారు. కళ్ళు తుడుచుకుంటూ, "ఇది మూసినది మాస్టారూ!" అన్నాడు మౌళి. నల్లని నీళ్ళు ప్రవహిస్తున్నాయి లోతున.

వంతెనదాటి, ఒక సినిమా హాలు ప్రక్క రోడ్డులోకి మళ్ళారు. కుడిప్రక్క అయిదో డాబాముందు ఆగారు. "మోహనరావుగారూ!" అని పిల్చాడు మౌళి. ఒక అందమైన ఆరేళ్ళపిల్ల బయటికి చూసి, "నమస్తే! రండి కూర్చోండి!!" అంది. తీర్చి దిద్దినట్టున్న ముఖం, చక్రాలవంటి కళ్ళుగల ఆపాపను చూస్తుంటే ముచ్చటవేసింది మాస్టారికి. మౌళి, మాస్టారూ లోపలికివెళ్ళి కూర్చున్నారు.

"మొట్టమొదట నేను బెజవాడలో ప్రూఫ్ రీడరుగా జేరాను జ్ఞాపకముందా మాస్టారూ! ఆ ప్రెస్ ఈ మోహనరావుగారిదే. నేను చేరిన ఆరునెల్లకే ఆయన ఆ ప్రెస్‌ను అక్కణ్ణుంచి హైదరాబాదుకు మార్చారు, దానితోపాటు మేమూ వచ్చాము. నాకథనంతా విని, ఆమాత్రం ఉద్యోగంతో సంసారం గడవటం కష్టమని ఎ. జి. లో తన పలుకుబడిని ఉపయోగించి ఉద్యోగం ఇప్పించారు. సాయంత్రంపూట ఒకటి రెండు గంటలు వీరి ప్రెస్‌లో గూడా పని చేస్తూ ఉంటాను. మా జీవిత మార్గానికి వీరు వేగుచుక్క. చాలా మంచివారు" చెప్పాడు మౌళి. మాస్టారు వింటూ చుట్టూ చూస్తున్నారు ఆయన దృష్టికి ఒక వృద్ధుడు తంబురతో, చేతిలో చిరతలు ధరించి తత్వం పాడుతున్న, శ్రద్ధగా వింటున్న బాలకృష్ణుని పటం ఆకర్షించింది.

ఒక నలభై సంవత్సరాల వ్యక్తి గుమ్మానికి అడ్డంగాఉన్న కర్టెన్ తొలగించుకుని వస్తూ, "ఏమోయ్ మౌళీ! ఇవాళ ఆఫీసుకు వెళ్ళలా?" అంటూ అడిగారు. మౌళి లేచి నిలబడి, నమస్కరించి, సుబ్రహ్మణ్యం మాస్టార్ని పరిచయం చేశాడు. ఆయన తనకు తనే మాస్టారికి పరిచయం చేసుకున్నారు. ఒక స్టీలు పళ్ళెంలో మూడు కప్పుల్లో కాఫీలు తెచ్చింది ఇందాకటి పిల్ల. కప్పును అందుకుంటూ, "నీ పేరేమిటి పాపా!" అన్నారు మాస్టారు. "విమల" అని చెప్పింది. ఆ పాప కాటుక కళ్ళు రెపరెప లాడిస్తూ, "చదువుకుంటున్నావా?" బుగ్గమీద చిటికవేస్తూ అడిగారు. "అయిదు" అంది. "మంచిపాప" అన్నారు నవ్వుతూ. "అల్లరిపిల్ల" అన్నారు మోహనరావుగారు నవ్వుతూ. "పో నాన్నా" అని బుంగమూతిపెట్టి లోపలికి వెళ్ళిపోయింది ఆపాప. అంతా నవ్వుకున్నారు.

రెండు గంటలకాలం క్షణాల్లాగా దొర్లిపోయాయి. మోహనరావుగారు వయస్సు మళ్ళిన వ్యక్తైనా చలాకీగా మాట్లాడేస్తున్నారు. చేతి గడియారం చూసుకుని అయిష్టంగానే లేచి నిలబడారు మాస్టారు. సినిమా హాలుదాకా మౌళిని, మాస్టారిని

వ్యధిత హృదయాలు

తప్పక ఉండాలి మాస్టారూ!" అన్నారు మోహన రావుగారు నవ్వుతూ. ఆయనను విడిచి వెళ్ళాలంటే మాస్టారికి ఏదో బాధ అనిపించింది. రెండు గంటల్లో ఎంత అనుబంధం. "అలాగే" అని బయల్దేరారు.

ఆరాత్రి మాస్టారు, మౌళి ఆతిథ్యం అందుకున్నారు. సుగుణకు, మౌళికీ ఆనందానికి అవధులు లేవు. మాస్టారి బంధంతంతో పరసన కూర్చుని భోంచేశాడు మౌళి.

ఒక అరగంట విశ్రాంతి తీసుకుని బయల్దేరారు మాస్టారు. "ఈ రాత్రికి ఇక్కడే ఉండండి మాస్టారూ! ప్రొద్దునే వెళుదురుగాని" అంది సుగుణ.

"కాదమ్మా! అబ్బాయికి, అమ్మాయికీ చెప్పను గూడా చెప్పలేదు. వాళ్ళేం కంగారుపడుతుంటారో, మరొకసారి వచ్చినప్పుడు ఉంటాగా" అన్నారు. "తప్పకుండా రండి! అమ్మనీ, నాన్నగార్నీ అడిగాననీ చెప్పండి" అంది సుగుణ గద్గదికంగా. "అలాగే" అంటూ జేబులోనుంచి అయిదు రూపాయల కాగితం తీసి, మౌళి పెద్దకొడుకు చేతిలో పెడుతూ బుగ్గనిమిరారు మాస్టారు. "ఇదేమిటి మాస్టారూ!" అంటూ మౌళి అంటుండగా "మాట్లాడకు మౌళీ! మీ ఆనందం తీర్చాలని నేను మీ ఇంట్లో భోంచేశాను, మరి మీరు నా ఆనందం తీర్చొద్దూ" అంటూ "వస్తానుతల్లీ"అని సుగుణకు చెప్పి గుమ్మందగ్గర విడిచిన చెప్పులు వేసుకుని బయటికి వచ్చారు. గుమ్మందాకా వచ్చిన సుగుణ కళ్ళనిండుగా ఉన్ననీళ్ళు కనిపించాయి మాస్టారుకి. మౌళి నిశ్శబ్దంగా మాస్టార్ని అనుసరించాడు. త్రోవలో అన్నారు "పిల్లలు చాలాబలహీనంగా ఉన్నారు. ఏ విధంగానైనా మందిప్పించు" అని. అతను మాట్లాడలేదు.

రిక్షా ఎక్కారు. "మీ అబ్బాయిగారివద్ద ఉండిపోవటానికే వచ్చారా?" అన్నాడు మౌళి.

"అక్కర్లేదు, మొన్ననే హెడ్మాస్టారు ఉత్తరం వ్రాశారు, క్రొత్తగావచ్చిన తెలుగు పండిట్ టీచింగు అంతబాగాలేదుట, ఆయనను జూనియర్ క్లాసులకువేసి, నా సర్వీసు మరొకసంవత్సరం కంటిన్యూ చెయ్యాలనుకుంటున్నారట, అలాంటప్పుడు వెళ్ళక తప్పదు" అన్నారు మాస్టారు.

"ఎందుకు మాస్టారూ! ఈ వయస్సులో మీ కింకా యీ తిప్పలు, హాయిగా కొడుకు—కోడల్ని చూసుకుంటూ ఇక్కడే ఉండక, అన్నాడు. ఆయన చిన్నగా నవ్వారు. 'అది అంతసులభమా' అనుకున్నారు.

బస్సులో కూర్చున్నతర్వాత మౌళి తన అడ్రసు కాగితంమీద వ్రాసియిస్తూ "అప్పుడప్పుడూ ఉత్తరాలు వ్రాస్తూ ఉండండి మాస్టారూ! నేను ఇల్లు విడిచివచ్చిన క్రొత్తలో మీకు ఉత్తరం వ్రాద్దామనుకొని ప్రారంభించికూడా విరమించుకున్నాను. యీ వాడు మీలోని ఆత్మీయతను తెలుసుకున్నాను. రెండుమూడుసార్లు సుగుణ పిలాంబళం స్వామి ఇంటికి ఉత్తరాలువ్రాసి జవాబులు పొందలేక బాధపడింది. ఏమిటో మాస్టారూ! యిప్పుడు నేను అనుకుంటున్నాను, సుగుణను పెళ్ళిచేసుకున్నానన్న మాటేగానీ జీవితంలో ఆమెకు యిష్టమేమిటో మనసులో కోరికలేమిటో, అవి తీర్చాలన్న తలంపే

నాకు లేకపోయింది. అలాగని సుగుణ కోసం నిన్ను నాకు అడిగానాలి, యిడిగానాలి అని ఏనాడూ అడగను, అది కొంతవరకూ మేలే, ఒకవేళ ఆమె పిన్నైనా కోరుకుంటే, అది తీర్చలేకపోయినా బాధ అవుతుంది, యిలాంటి మా జీవితాలకు అంతమెప్పుడో మరి" అన్నాడు బాధగా.

సుబ్రహ్మణ్యం మాస్టారు, అతని భుజం తడుతూ ముఖంలోకి నిశితంగా చూశారు. "జీవిత శతంలో పాతిక సంవత్సరాలు నిండని సుగుణ కోరిక ఉడిగిన యువతి, ఆమెకన్నా రెండో, మూడో సంవత్సరాల పెద్దఅయిన మౌళి యిద్దరు బిడ్డలతో సంసారయాత్రకు చక్కని పట్టులేక బాధపడుతున్న యువకుడు" అనుకున్నారు.

కోటీలో బస్సు ఆగింది. విద్యానగర్ కాలనీకి వెళ్ళే బస్సుస్టాపు ముందుకు వెళ్ళి నిలబడ్డారు మాస్టారు, మౌళి. టైము ఎనిమిదిన్నర అయింది. విద్యుద్దీపాలతో కళకళలాడే వాహనాలతో, జన ప్రవాహంతో నిండుగా ఉంది హైదరాబాద్ నగరం.

చాలాసేపు బస్సుకోసం ఎదురుచూస్తూ మాట్లాడుకున్నారు. "మీ అబ్బాయిగారి అడ్రసు చెప్పండి! ఒక ఆదివారం వెళ్ళి కలుస్తాను" అని అడ్రసు వ్రాసుకున్నాడు మౌళి. బస్సు వచ్చి ఆగింది. "ఇంకనువ్వు ఉండిపో మౌళీ! త్వరగా ఇంటికివెళ్ళు" అన్నారు మాస్టారు బస్సుఎక్కుతూ. "మీరొక్కరూ వెళ్ళగలరా?" అనుమానంగా అడిగాడు మౌళి. "పరవాలేదు. నేనేం చిన్న పిల్లవాణ్ణా, మారిపోవటానికి, అదీకాక బస్సుస్టాపుకు ఎదురుగానే మా వాడి క్వార్టరు, భయంలేదు వెళ్ళిరా" అన్నారు బస్సులోకి ఎక్కి. ఫుట్‌పాత్‌మీద నిలబడి బస్సులో కూర్చున్న మాస్టార్ని తదేకంగా చూస్తున్నాడు మౌళి. "అప్పుడప్పుడూ ఉత్తరాలు వ్రాస్తూ ఉంటారుకదూ? మళ్ళీ వచ్చినప్పుడు మా ఇంటికి తప్పకరండి!" అన్నాడు. గొంతుబొంగురుపోయింది. కళ్ళల్లో లీలగా మెదిలాయి కన్నీళ్ళు. బస్సు బయల్దేరటానికి బెల్లుమోగింది. 'ఉంటాను మాస్టారూ' అన్నాడు మౌళి. "మంచిది, అమ్మాయి, పిల్లలూ జాగ్రత్త" అన్నారు. బస్సు బయల్దేరింది. చెయ్యి వూపుతూ నిలబడ్డ మౌళి క్రమక్రమంగా కనుమరుగయ్యాడు.

రాత్రి తొమ్మిది గంటలకు ఇల్లుచేరుకున్న సుబ్రహ్మణ్యంగార్నిచూసి "ఎక్కడికెళ్లారండీ! మీకోసం మే మిద్దరం కంగారు పడిపోతున్నాం" అన్నాడు గోపాలకృష్ణ. అతని భార్య విజయ చెంబుతో నీళ్ళు తెచ్చియిస్తూ "కాళ్ళు కడుక్కోండి మామయ్యా" అంది. నవ్వుతూ కాళ్ళు కడుక్కుంటూ మౌళి కథను క్లుప్తంగా చెప్పారు సుబ్రహ్మణ్యంగారు గోపాలకృష్ణకు. మౌళి విషయం, మవునంగా విన్నాడు. మంచినీళ్ళు తాగుతుండగా ఒక కవరుతెచ్చి తండ్రికిచ్చాడు. అది కలువపూడి హెడ్మాస్టరు వ్రాశారు ఆయన ఉద్యోగం మరొక సంవత్సరం పొడిగించామనీ, ఆర్డర్సు వచ్చాయనీ, రెండుమూడు రోజుల్లో జాయిన్ కమ్మనీ ఉంది.

అన్ని విషయాలూ గోపాలకృష్ణతో చెప్పారు. "ఇంకా ఎందుకండీ ఉద్యోగాలు హాయిగా కృష్ణా, రామా అనుకుంటూ, విశ్రాంతి తీసుకోక" అన్నాడు. మాస్టారు నవ్వారు.

ఆరోజు రాత్రి బండికి కలువపూడికి ప్రయాణమయ్యారు. ప్లాట్‌ఫారంమీద నిలబడి, రైల్లో కూర్చున్న తండ్రిని కళ్ళనీళ్ళతో చూస్తున్నాడు, గోపాలకృష్ణ. ముఖంలో మౌళి కనిపించాడు మాస్టారికి "ఏమిటో యీ విడని బంధాలు, నాకు ఇద్దరు కొడుకులు" అనుకున్నారు మనస్సులో.

మూడు నెలలు గడిచిపోయాయి.

ఆరోజు క్లాసులో పాఠం చెపుతుండగా, ప్యూను ఒక కవరు తెచ్చియిచ్చాడు సుబ్రహ్మణ్యం మాస్టారికి. ఒకసారి కవరుమీద అడ్రసుచూసి జేబులో పెట్టుకుని, పాఠం చెప్పటంలో లీనమయ్యారు. పాఠం మామూలుగా సాగిపోయింది. ఇంటికి వచ్చి, చొక్కా విప్పుతుండగా కవరు క్రిందపడింది. చొక్కాను వంకెకు తగిలించి, కవర్ని తీసుకుని డ్రాయరుముందు కుర్చీలో కూర్చుని చించారు.

మౌళి వ్రాశాడు ఉత్తరం. చదవసాగారు.

"మాస్టారూ!

జీవితంలోని తొలిమెట్టుమీదే నేను తప్పటడుగు వేశాను. అది ఆనాడు మీరు చెప్పినప్పుడు గ్రహించలేకపోయాను. నిజంగా అప్పుడు నాది ఉడుకు రక్తమే. ఈనాడు జీవితం నేర్పుతున్న పాఠంవల్ల తెల్సుకోగలిగాను. కానీ సమయం దాటిపోయి చాలా కాలమైంది.

నెలరోజులక్రితం సుగుణ పరీక్షా ఫలితాలు ప్రకటించబడ్డాయని మీకు తెలుసు. మమ్మల్ని ఆవహించిన చీకటి తెరలు ఇంకా తొలగనంటున్నాయి. ఈ సంవత్సరం గూడా సుగుణ పరీక్ష పోయింది, చాలా బాధ పడింది.

పదిహేను రోజులక్రితం మా పెద్దబ్బాయికి ఉన్నట్టుండి సుస్తీ చేసింది. వాంతులు వెళ్ళాయి. డాక్టరుకు చూపించాము. ఆయనేదో మందు వాడారు. కానీ, వాడు మాకు దక్కలేదు. నాలుగు రోజులు మృత్యువుతో హోరాహోరీ పోట్లాడి అపజయం పొందాడు. ఈ నిర్భాగ్యుడి ఇంట పుట్టినందుకు వాడి కది ప్రతిఫలమేమో.

జీవితంలో నేను బాధలను అనుభవిస్తున్నపుడు మూడు నెలలక్రితం మీ రిక్కడికివచ్చి చెప్పిన మా నాన్నగారి అంత్య సమయపు మాటలు విన్నపుడూ, అనుకుంటూ ఉండేవాణ్ణి—సంఘంలో సంస్కరణలు చెయ్యాలన్నా, దాన్ని ఎదిరించి నిలబడాలన్నా సంపదగలవాళ్ళకే చెల్లుతుంది అని, ఆ నా అంచనాలు గూడా తప్పేనని క్రితం మంగళవారం తేలిపోయింది.

మీకు జ్ఞాపకముండేఉంటుంది. ఆరోజు మనం మోహనరావుగారి ఇంటికి వెళ్ళిన విషయం. మనం అక్కడుండగా ఒకపాపవచ్చి తియ్యగా మాట్లాడిన మాటలు మీరు మర్చిపోయి ఉండరు. కర్మ తోసుకు వస్తే సర్వేశ్వరుడు గూడా తప్పించలేడు. ఆ చిట్టి పాప క్రితం మంగళవారం సాయంత్రం ఆడుకుని వస్తూండగా ఒక లారీ వాతపడి అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. పాపం......మోహనరావుగారు పంచప్రాణాలూ ఒక్కర్తే అయిన ఆ పిల్లమీద పెట్టుకున్నారు. మరణవార్త విని, అచేతనులై పడిపోయారుట. ఈనాడు ఆయన్ని చూస్తుంటే గుండె తరుక్కుపోతుంది. మానవుల్లో సహనం మూర్తీభవించిన దేవత ఆయన తన కథను ఈనాడు ఆయన నాకు చెపుతుంటే విని ఆశ్చర్యపోయాను.

ఒకవిధంగా మోహనరావుగారూ నా జీవితంలాంటి జీవితాన్నే గడుపుతున్నారు. ఉండటానికి ఆయనకు ఈ వూళ్ళో కావల్సినంతమంది చుట్టాలున్నారు. కానీ ఏం లాభం. ఆయన కూతురు కట్టెను మోసేటందుకు గూడా మనుష్యులు కరువయ్యారు చివరికి ప్రెస్‌వాళ్ళం మేమే ఆయనకు సహాయంగా కాటిదాకా వెళ్ళాం. ఆయన కూతురుదేహం పూడ్చి వేయబడుతుంటే పట్టరాని దుఃఖంతో ఏడ్చారు. ఇంటికి వచ్చినతర్వాత నేనూ, సుగుణ ఆయనకు, భార్యకూ అండగా వెళ్ళాం. చూశారా! ఒక వ్యధిత హృదయం మరొక వ్యధిత హృదయాన్ని ఓదార్చటానికి వెళ్ళింది. అప్పడికి మా బాబుపోయి వారంరోజులు. అప్పుడే చెప్పారు తన స్వీయ చరిత్ర. నిజంగా ఆయనది మంచి గుండె.

మోహనరావుగారిది వెంకటాపురం. ఆయన ఒక గొప్పింటి పిల్లని ప్రేమించి వివాహం చేసుకున్నారు. పిల్ల అన్యకులంది కావటంతో తోటి కులంవాళ్ళు వెలివేశారు. మెచ్చదగిన విషయం—ఆయన తండ్రి ఆయనకు అండగా నిలిచారు. అందువల్ల బంధువర్గం ఏమీ చెయ్యలేకపోయింది. తరువాత ఇల్లు, వాకిలి అమ్ముకుని బెజవాడ వచ్చారు. ఆ తరువాత హైదరాబాదువచ్చి స్థిరపడ్డారు. బంధువులకూ, ఈయనకూ సంబంధ బాంధవ్యాలు తెగిపోయాయి. ఈయన చేసిన పనికి, దీన్నిబట్టి చూస్తే డబ్బున్నా సుఖంలేని వాళ్ళు ఉన్నారని వూహించవచ్చు. ఇంతవరకూ పరులకు తెలియజెయ్యని మోహనరావుగారు నాకు చెప్పి, నాలో ఏదో ఆత్మీయత గోచరించిందనీ, అందుకే తన గాథను చెప్తానన్నారు. నాలాగే లోకంలో మంచి గుండె లున్నాయన్నమాట.

వీలు చేసుకుని ఒకసారి మా వ్యధిత హృదయాలకు చల్లని మీ అమృతవాక్కులతో కూడిన జవాబు వ్రాసి, ఉపశాంతి కలిగిస్తారని ఆశిస్తూ, ఇంతటితో విరమిస్తున్నాను.

ఇట్లు,
మీ మౌళి.

ఉత్తరం చదివి మాస్టారు కన్నీళ్ళు కార్చారు. మౌళి, మోహనరావుగారి జీవిత మార్గాలతో తిరుగుతున్న మలుపుల్ని గురించి వ్యధపడుతూ, డ్రాయర్లో నుంచి కలం, కాగితాలూ తీశారు. వాళ్ళకు ధైర్యం కలిగేట్టూ, దుఃఖ శాంతి పొందేట్టూ, చీకటి తెరలు ఆవహించినవాళ్ళకు మిణుకు మిణుకుమనే ఆశా కిరణం చూపించేట్టూ నూతనోత్సాహం నింపుకునేట్టూ ఉత్తరం వ్రాయసాగారు.

ఆ ఉత్తరం మర్నాడు పోస్టు అవుతుంది. వ్యధతో కుమిలిపోతున్న మౌళి, మోహనరావుగార్లకు మూడవ రోజున అందుతుంది. ★

ఏమయ్యా! మీ దొడ్లో కాయగూరలేవో వేశారట! ఏవేం వచ్చాయేమిటి?

ఆఁ! ఆవులు, మేకలు, పంది కొక్కులు...ఇంకేం రావాలి?!

కె. రంగారావు

సన్యాసి కుర్చీలో పడి ఘోరంగా నిద్రపోతుండగా, పెళ్లిపీటల మీదికి వెళ్లటానికి సమయం అసన్నమైపోయిందని పెళ్లికుమారునికి మేకప్ చేయమని పెళ్లికుమార్తె తరఫువారు వార్నింగ్ యిచ్చారు.

ఇక నిద్రపోతున్న సన్యాసిరావును లేపటం ఎంత తేలికంటే, రాకెట్ వేయకుండా చంద్రమండలానికి వెళ్లటమంత తేలిక. వాడిని నిద్ర లేపటానికి ఒక కమిటీని ఏర్పాటు చేశారు, దానికి నేను అధ్యక్షుణ్ణి.

అరగంట తర్వాత కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయానికి వచ్చింది. అదేమిటంటే ఇక సన్యాసిరావును నిద్రలేపటం దుర్లభమని. ఎంత చెడ్డా రూమ్‌మేటుని నేనేగా, వాడు తిట్టినా, కొట్టినా పడడానికి. వాడి భుజాలు రెండూ పట్టుకుని లేవదీశాను.

"ఒరే నాన్నా ముహూర్తం సమీపిస్తోంది. అవతలవారు ఖంగారు పెడుతున్నారు. ఉన్నావా? కాస్త లేవరా" అన్నాను.

"ఫూల్ అండ్ హాఫ్ (అర్థం ఇదివరకే చెప్పాను) నీకెప్పుడూ చెప్పేది. మతి లేకపోతే సరి అర్ధరాత్రి పెళ్లేమిటి, బుద్ధిగా నిద్రపోండి, పొద్దున్నే లేచి కాఫీలు తాగి చూద్దాం" అన్నాడు.

ఈ తతంగమంతా లోపలిగది కిటికీలోంచి ఆడవాళ్లంతా చూస్తున్నారు కాబోలు ఒక్కసారి ఫక్కున నవ్వారు.

"మంచి బావే, ముద్దు నిద్ర బావ" అంది నవ్వుతూ వాడి కాబోయే మరదలు కాబోలు.

'అప్పుడే బావతో వేళాకోళాలు ప్రారంభించావా, నా చిట్టి తల్లీ' అనుకున్నాను మదిలో.

ఇక వాడిని లేపే విధానం కాస్సేపు ఆలోచించి, "ఇందు మలుపు అయ్యర్ హోటల్లో చక్కగా ఇద్దరం కాఫీ త్రాగుదాము, లే" అన్నాను మామూలు రూమ్‌లో మాట్లాడే ధోరణిలో

సన్యాసిరావూ సరోజాదేవీ

13-వ పేజీ తరువాయి

"ఊహూ."

"పోనీ రెండు సినిమాలు ఏకంగా చూద్దాం. ఏం! లేస్తావా!"

"ఊహూ, పో, అవతలికి" అన్నాడు.

ఇక నాకు మతి పోతోంది. ఏం చేయాలో తోచలేదు. భగవంతు డనేవాడు ఉండబట్టి అలాంటి క్లిష్టసమయంలో మంచి ఆలోచన తట్టింది.

"ఒరేయ్, రావూ, ప్రిన్సిపాల్ క్లాసులోకి వస్తున్నాడు, లేరా బాబూ, కొంప మునిగిపోయింది" అన్నాను గాబరాగా. ప్రిన్సిపాల్ అంటే సింహస్వప్నం ఏమో ఆ పేరు వినగానే ఉలిక్కిపడి లేచి కూర్చున్నాడు. ఇక ఆలస్యంచేస్తే లాభంలేదని ఎంచి ఫ్లాస్కులో కాఫీ కప్పులో పోసి నోటికి అందించాను. ఒక్క నిముషంలో కాఫీ కప్పు ఖాళీచేసాడు. అప్పటికి వదిలింది వాడి నావహించిన నిద్రా దెయ్యం.

"ఎంత బావుందిరా కాఫీ ఎవరు చేశారంటా" అన్నాడు.

"నీ కాబోయే శ్రీమతి" అన్నాను వాడి వాలు తెలిసిన వాడిని గనుక.

ఒక్కసారి ఎగిరి గంతేశాడు.

"ముహూర్తం దాటిపోయిందా !" అన్నాడు.

"లేదు తొందరగా తయారవ్వాలి" అన్నాను.

"అయితే నాకు తొందరగా మేకప్ చెయ్" అన్నాడు.

చకచకా అయిదు నిమిషాల్లో మేకప్‌చేసి పెళ్లిపీటలమీదికి తీసుకువెళ్లాను.

* * *

వాడి ప్రక్కన కూర్చొన్న పెళ్లికూతుర్ని చూసి అయిదు నిమిషాలపాటు నాకేమాట రాలేదు.

"రక్షించరా బాబూ!" అని గట్టిగా ఘటోత్కచుడిలా అరుస్తా డనుకున్నాను. కానీ ఆ పని మాత్రం చేయలేదు. ఆ భావం చూపించేలా కళ్లతోనే అర్థించాడు. "ఇక లాభంలేదు. వేళ దాటిపోయింది." అని కళ్లతోనే సమాధానం యిచ్చాను.

ఇంతకీ ఆ విచిత్రం ఏమిటంటారు. వాడి పక్కన కూర్చోబెట్టిన పెళ్లికూతురు వాడి వెంటబడి మూడు చెరువుల నీళ్లు తాగించి, 'నీ అంతు కనుక్కుంటా' నని ప్రతిజ్ఞ బూనిన సరోజాదేవి.

ఇక రావుగాడు చేసేదిలేక సరోజాదేవి వంక దీనంగా చూస్తున్నాడు.

"ఇంకెక్కడికి పోతావ్, పట్టుబడ్డావ్, చూసేవా నా సంగతి" అన్నట్టున్నాయ్ ఆమె రావ్‌కేసి ముసి ముసి నవ్వులు నవ్వుతూ చూసే చూపులు.

తెల్లవారేసరికి సన్యాసిరావ్ కళ్యాణం సలక్షణంగా ముగిసి సంసారియై కూర్చున్నాడు.

కొన్ని నెలల తరువాత అత్తవారి వూరినుంచి వూడిపడిన సన్యాసిరావ్ ఏమన్నాడంటే, "ఒరేయ్ అనవసరంగా గాబరాపడ్డాను గాని, ఎంత మంచిదనుకున్నావ్" అన్నాడు.

"మంచిది ఎవర్రా ?" అన్నాను ఏమీ తెలియని వాడిలా.

"అందుకే ఇదివరకే అన్నాను నేను, నువ్వు 'ఫూల్ అండ్ హాఫ్' వని.... అది అంటే అర్థం నా శ్రీమతి అని" అన్నాడు రొమ్ము విరుచుకుని.

"అమ్మయ్య, బతికేన్రా బాబూ" అనుకుని వూపిరి పీల్చుకున్నాను— ★

అనీ, సాయంకాలం లోపల ఆమె గనక తన కా డబ్బు తెచ్చివ్వకపోతే ఆనాటితో తనకూ ఆమెకూ సంబంధం తెగిపోతుందనీ, నిష్కర్షగా చెప్పి, బయటకు వెళ్లాడు. ఒకరోజు ప్రొద్దున్న అంతవరకూ వేణు తనని వదిలి వెళ్తాడనే ఆలోచన ఆమెకు కలుగలేదు. ఆరోజు వేణు అలా అనడం ఆమెకు షాక్ తగిలినట్లయ్యింది. ఇప్పుడేం చెయ్యాలి? వేణు ఆ మాట అనిన తీరుచూస్తే నిజంగా తనను వదిలేసేటట్టున్నాడు. అతను తనను వదిలేస్తే తన గతేమిటి? అసలే సుభద్రమ్మకూ, తనకూ మాటలు లేవు. పైగా, తనకు ఏడవమాసం వస్తోంది. పురుడెలా జరుగుతుంది? భవిష్యత్తును తను ఒక్కర్తీ ఏమి ఎదుర్కోగలదు? ఎంతైనా వేణు తన భర్త. అతనిని కాదని లాభంలేదు. తను, తల్లి నడిగితే తల్లి తప్పక డబ్బిస్తుంది. కాని, అక్కడకువెళ్లి అడిగే ధైర్యమే తనకులేదు. పోనీ, చీటి రాసి పంపితే? అలా చేద్దామనుకొంది శ్రీదేవి. కాగితం, కలంతీసి కూర్చుంది రాయడానికి. "ప్రియమైన అమ్మకు" అని మొదలుపెట్టింది.

సరిగ్గా ఆ సమయంలోనే సావిత్రి వచ్చింది. శ్రీదేవి చేతిలో కాగితం, కలం చూచి, ఆమె ఏం చేస్తోందో అడిగింది. శ్రీదేవి ప్రొద్దున వేణు అన్న మాటలు చెప్పింది. తను, వేరే గత్యంతరంలేక డబ్బుకోసం తల్లికి ఉత్తరం రాస్తున్నానని చెప్పింది.

శ్రీదేవి

20-వ పేజీ తరువాయి

సావిత్రి వద్దన్నట్టు తలూపింది.

"వద్దు చెల్లీ! నువ్వు డబ్బు తెప్పించద్దు. ఒకసారి నువ్వాపని చేశావంటే, అతను ఎప్పుడూ అదే చెయ్యమంటాడు."

"ఎప్పుడూ చెయ్యమన్నా, నేను బహుశా అదే చెయ్యాల్సి ఉంటుందేమో! అంతకన్నా, నా కాపురం నిలబెట్టుకునే మార్గం నాకు తోచటంలేదు. ఆత్మాభిమానంకోసం ఆయనతో దెబ్బలాడి అలిసిపోయాను. భవిష్యత్తు తల్చుకుంటే భయమేస్తోంది! కానీ! ఆయనకు నావల్ల—ఇక డబ్బు రాదూ—అని తెలిసేవరకూ, మావాళ్ల దగ్గర్నుంచి డబ్బు తెప్పిస్తాను. వాళ్లు ఇవ్వడం మానేస్తే, ఆయనకే తెలుస్తుంది, నా లోపం ఏమీ లేదని."

"అయితే నువ్వు డబ్బు తెప్పించినంతమాత్రాన నిన్ను సరిగా చూస్తాడనుకున్నావా? అతనికి నీమీద అభిమానమేఉంటే, అసలా డబ్బుతో నిమిత్తమే లేకుండా బాగా చూసేవాడు. ఏనాడైతే నిన్నొక వ్యక్తిగా, తన జీవిత సమభాగినిగా చూడడం మానేశాడో, అప్పుడే అతను నీనుంచి దూరమయ్యాడు. ఇప్పుడు నిన్నొక—డబ్బును సమకూర్చుకోవడానికి పనికివచ్చే—యంత్రంగా వినియోగించదల్చుకొన్నాడు. నువ్వు కూడా అందు కంగీకరిస్తే, అతని యత్నం సఫలమవుతుందేగాని, నీ కోరిక నెరవేరదు. డబ్బు కావలసి వచ్చినప్పుడల్లా నిన్ను ఉపయోగించుకుంటాడు. నువ్వు అతనికి డబ్బు ఇవ్వడం కూడా కొంతవరకే సాధ్యం. ఆ తరువాత నీ అవసరం అతనికి ఉండదు. అప్పుడు మళ్లీ కథ మొదటికి వస్తుంది" అంది సావిత్రి.

ఈ ఆలోచనలు శ్రీదేవి మనస్సులో కూడా కలుగుతూనే ఉన్నాయి. కాని, ఆమె 'సతీ ధర్మ'మనేది ఒకటి ఉందనీ, దానిని నెరవేర్చడం తన కర్తవ్యం అనే ఉద్దేశంతో, ఏ నిర్ణయానికి రావటం లేదు. తరతరాలుగా భారతదేశపు స్త్రీ, పతి యొక్క పాదాలవద్ద ఆత్మార్పణ చేసుకుంటోంది. ఆ పతి ఎలాటివాడైనా సరే, అతని కోరికలు ఎంత దుస్సాధ్యములైనా సరే, భార్య మారాడక నెరవేర్చి తీరవలసిందేనని మతం బోధిస్తోంది. ప్రతి స్త్రీ కూడా దానినే నమ్మి, ఆచరిస్తోంది. ఆ చారంలోనూ, ఆ బోధలోనూ స్త్రీకి వ్యక్తిగతమైన ప్రాముఖ్యత లేదు. తన కొక వ్యక్తిత్వముందనీ, దానిని నిలబెట్టుకోవలసిన అవసరముందనీ ఆమె ఆలోచించరాదు. భర్తను ఎన్నుకొనేవరకే, వివాహమయ్యేదాకానే ఆమె ఒక వ్యక్తి. తరువాత ఆమె భార్య మాత్రమే. ఇలాంటి భావాలు మనకు పురాణాలలో కోకొల్లలుగా కన్పిస్తాయి. అవి చదివి ఆనందించటానికి ఎంతో బావుంటాయి. ఎంత త్యాగం! ఎంత పతివ్రతా మహిమా! ఏమి ఆదర్శం!

అనుకొని వాటి గురించి ఉపన్యాసాలూ, గానాలూ, కావ్యాలూ ఎన్నైనా వ్రాయచ్చు, చదవచ్చు. కాని, యథార్థ జీవితంలో ఆ ఆదర్శాలను పాటించడం దుర్లభం. వాస్తవం, ఆదర్శానికి చాలా దూరంలో ఉంటుంది. చాలామంది జీవితాలు సాఫీగా నడిచిపోతూ, ఈ ఆదర్శాలను పాటించడం జీవితంలో ఎంతవరకు సాధ్యం?— అని ప్రశ్నవేసుకోవలసిన అవసరం కూడా వారికి కలుగకపోవచ్చు. కొందరికి, పరిపూర్ణమైన వ్యక్తిత్వంగాని, యథార్థాల నెదుర్కొనే ధైర్యంగాని లేక, పరిస్థితులకు లొంగి బ్రతకడమే జీవితం అనుకొంటూ, ఆదర్శాలకూ, యథార్థానికీ సంఘర్షణ తీసుకురావలసిన అవసరం లేకపోవచ్చు. కాని కొందరికైనా, జీవితంలో అసాధారణ పరిస్థితు లేర్పడి, ఆదర్శాలూ, యథార్థం మధ్య జరిగే సంఘర్షణ వారిలో చెలరేగి, వ్యక్తిత్వమో, పరిస్థితులో ఏవి బలవత్తరమైతే అవి ఆ సంఘర్షణలో జయించక తప్పదు! శ్రీదేవి వ్యక్తిత్వం బలవంతమైనది కాబట్టే, మొట్టమొదట తల్లిదండ్రులు గడిపే జీవితంయందు అసంతృప్తి ప్రకటించి, సాంప్రదాయానుసారంగా పెద్దలు నిర్ణయించిన పెళ్ళి సంబంధానికి మూగగా ఇష్టపడక, తను కోరిన యువకుడితో బయటికి వచ్చేసింది. ఆమెకు ధైర్యం ఉంది. కాని, ఇంత కాలం, వివాహమనేది ఒక పవిత్రబంధమని, దాని యొక్క ప్రభావానికి తమ భార్యా భర్తలిరువురూ కట్టుబడి ఉండాలనే అభిప్రాయంతో వేణు భర్తగా తన నెంత నిరాదరించినా, ఓర్పుతో, సహించి, అతని కేనాడూ జవాబు చెప్పలేదు. అతని కెదురు తిరిగి, అతనిమాట తోసెయ్యలేదు. కాని, సావిత్రి మాటలతో ఆమెలో తన వ్యక్తిత్వం మేల్కొనసాగింది. ప్రేమా, సంసార మాధుర్యం, దాంపత్యసౌఖ్యంతో కూడిన కల ఏనాడో కరిగిపోయింది. ఇద్దరిమధ్యా ఆకర్షణగాని, ఆర్ద్రతగాని, చివరకు సానుభూతైనా లేదు. వేణు తను ఊహించుకొన్న వ్యక్తి కాడనీ, అతనిలోవున్న ఆకర్షణను చూసి తను మోసపోయాననీ, అతను చాలా కపటియనీ, ఆమె పెళ్ళయిన కొద్ది రోజులలోనే తెలుసుకుంది. ఆమెలోని ఉత్తమ స్త్రీత్వం, గంభీరమైన పురుషాకారం గల వ్యక్తినే ఆరాధించకలదుగాని, ఆడదాన్ని డబ్బుకోసం ఆశించి, సోమరితనంతో, అబద్ధాలతో జీవితం గడిపే నికృష్టవ్యక్తియైన వేణు నారాధించలేకపోయింది. ఇద్దరి అభిరుచులలోనూ, భావాల స్థాయిలోనూ చాలా తేడావుంది. అయితే వేణుతో వివాహంఅయ్యేలోపల ఈ విషయాలు తెలుసుకోడానికి అవకాశం లేకపోయింది. శారీరిక ఆకర్షణ పనిచేసింది. తత్ఫలితంగా తను మోసపోయింది. ఆ మోసపోవడంవల్ల తన జీవితాంతం బాధపడవలసిందేనా? అని ప్రశ్నించుకొంటూ అసందిగ్ధ పరిస్థితిలోవున్న శ్రీదేవికి, సావిత్రి ఒక గొప్ప అండగా దొరికింది. తను ఇంతకుపూర్వం ఏయే ఆలోచనలు మనసులో వస్తున్నా అణిచేసుకొని, 'తప్పు!' 'నే నిలా ఆలోచించకూడదు', 'అతను నా భర్త', 'అతనే నా దైవం!' అని అనుకోడానికి ప్రయత్నించేదో, ఆ ఆలోచనలన్నీ సావిత్రిముందు బయల్పరిచే అవకాశం ఆమెకు కొద్దినాళ్ళుగా లభించింది. అనేకసారులు సావిత్రి స్త్రీకి కూడా వ్యక్తిత్వముందనీ, అది ఉపయోగించుకోవాలని శ్రీదేవితో అంది. పురుషుణ్ణి దైవంగా ఆరాధించి, స్త్రీ బానిసగా తిరగడం, మునపటి కాలంలో సాధ్యమేమో గాని, ప్రస్తుతం అసాధ్యమనీ, అవమానమనీ అంటుంది! శ్రీదేవి తను ఏం చెయ్యాలా అని కొద్దిసేపు ఆలోచించింది.

"నన్నేం చెయ్యమంటావో చెప్పు" అంది శ్రీదేవి, తను మనస్సులో పడ్తున్న బాధతో ఏం చెయ్యాలో తోచక.

"డబ్బుమటుకు ఇవ్వవద్దు. మరి ఏ ఇతర విధంగానైనా అతనితో, అతనిని సుముఖుణ్ణి చేసుకోడానికి ప్రయత్నించు."

"ఒకవేళ ఆయన తను, కోప తీవ్రతలో అన్నంత పని చేస్తే?" అని భయపడుతూ అడిగింది శ్రీదేవి.

"అతను ఏం చేసినా సిద్ధమవమనే నా ఉద్దేశం. మనం ఇలా అణిగి పడున్నంతకాలం, వాళ్ళు మనల్ని ఇంతకన్నా పైకి వెళ్ళనియ్యరు. ఒకసారి, అతనికి నీ తత్వం బోధపడేట్టు ప్రవర్తించు. నువ్వు కూడా ఒక మనిషివనీ, నీకూ హృదయముందనీ, అది బాధపడుతుందనీ, అతనికి తెలియనియ్యి" అంది సావిత్రి.

"సరేనక్కా! నేను కూడా ఈ పరిస్థితితో విసిగిపోయి ఉన్నాను. ఆయన కొంతైనా తన పద్ధతి మార్చుకుంటేనే గాని నేను ఆయనతో కాపురం చెయ్యలేను. భార్య, భర్త యెడల వినయ విధేయతలతో మెలగాలనే ఆదర్శం పాటించాలని ప్రయత్నించి, ఇన్నాళ్ళూ దానివల్ల ఏమీ సాధించలేక పోయాను. ఇక సత్యాగ్రహం చేసైనా, నా హక్కుల్ని రక్షించుకొంటాను. ఆయన ఎన్నో అభ్యుదయ భావాలుకలవారనుకున్నాను. ఇంగ్లీషువాళ్ల పద్ధతుల్ని ఆయన పొగుడుతుంటే, వారి సంఘంలోలాగే స్త్రీకి ఆయన ఎంతో గౌరవమిస్తారనుకున్నాను. కాని, వారి పద్ధతుల్లో ఆయనకు నచ్చిన విషయం వేరు. నేను మోసపోయానక్కా! మనం ఎంత అమాయకులం! మన హృదయాలలో ఇంత కాపట్యం దాచగలమా! స్త్రీలంతా ఇలా వంచితులేనా?"

"మనల్ని మనం వంచించుకోనంతకాలం, ఎవరూ మనని వంచించలేరు. ప్రస్తుతం మనం చేసుకుంటున్నది ఆత్మవంచన మాత్రమే. మనమే కావాలని మోసపోతున్నాం."

"అదేమిటక్కా, అలా అంటావ్? సంఘస్థితి అలాగుంది కాని, మనలో లోపమేముంది?"

"కాలం మారినా, ప్రపంచ పరిస్థితులు మారినా, ఇంకా ఎప్పటివో ఆదర్శాలు పట్టుకు వేళ్ళాడుతున్నాం మనం! పాతివ్రత్యం గొప్పదనే ప్రతి స్త్రీని తను నిజంగా, మనస్సాక్షిగా, ఆ ఆదర్శాన్నంగీకరించిందేమో అడుగు. అవకాశం ఉంటే భర్తను వదిలిపెట్టకుండా ఉండగలదేమో అడుగు. నీకు లభించే సమాధానం వారి నోటంటే వినక్కర లేదు. వారి జీవితాల్ని పరిశీలిస్తే నీకే బోధపడుతుంది. అయినా, లోకంలో ప్రతివారి దృష్టిలో స్త్రీలలో రెండే రకాలు ఒకటి పతివ్రత. రెండవది వ్యభిచారిణి. ఏ స్త్రీకీ తను వ్యభిచారిననిపించుకోవడం ఇష్టం ఉండదు. కాబట్టి, పాతివ్రత్యాన్నే అభినయిస్తుంది. అంతే కాని, శీలాన్ని కాపాడుకుంటూ, ఒక స్వతంత్ర వ్యక్తిగా స్త్రీమాత్రం ఎందుకు జీవించలేదు? ఇష్టంలేకపోయినా, భర్తతో ఎందుకు కాపురం చెయ్యాలి?— అని ఆలోచించరు. మనకి మనమే అలా ఆలోచించుకోవటంలేదు."

శ్రీదేవి కొద్దిసేపు మౌనంగా ఉంది. సావిత్రి ఇంత కాలం కటువైన మాటల్తో సున్నితమైన యదార్థాన్ని పలికే మనిషిలా కన్పించేది. కానీ, ఇప్పుడు మెత్తని మాటల్తో ఘాటయిన సత్యం చెప్తున్నట్లు కన్పించింది. ఈమె కింత లోకానుభవం ఎలా కలిగిందో శ్రీదేవి: "నువ్వింత దీర్ఘంగా ఎప్పుడాలోచించావ్? ఎప్పుడూ తేలికగా, హాస్యంగా మాట్లాడతావ్ కదా?"

"ఇంత లోతుగా ఆలోచించవలసిన అవసరం నా కెప్పుడు వచ్చిందంటావ్? అంతేనా?"

శ్రీదేవి అవునన్నట్లు తలూపింది.

"ఎప్పుడైనా జీవితానుభవాలు నీకు చెప్తానులే, కాని ప్రస్తుతం నువ్వేం నిర్ణయించుకొన్నదీ చెప్పు" అంది సావిత్రి, నవ్వుతూ. శ్రీదేవి తానంతకుముందే సావిత్రి చెప్పిన నిర్ణయానికే వచ్చినట్లు చెప్పింది. "సోన్లే! నావల్ల నీకు వెయ్యి రూపాయలు మిగిలాయనిమాత్రం మర్చిపోకు" అని, శ్రీదేవి నవ్వుతూంటే, సావిత్రి వెళ్ళిపోయింది.

9

అవాళ సాయంకాలం చీకటి పడబోతూంటే వేణు ఇంటికి వచ్చాడు. శ్రీదేవి వంట చేస్తోంది. వేణు వంటింటి గుమ్మందగ్గర నిలబడి శ్రీదేవివైపు చూడనారంభించాడు. శ్రీదేవి అతనివైపు తలెత్తి చూసింది. అతను తనవైపు మాట్లాడకుండా చూస్తూండడం గమనించి శ్రీదేవి, "ఫ్లాస్కులో కాఫీ ఉంది. త్రాగండి" అంది. వేణు ఆ మాట విన్పించుకోలేదు. శాంతంగా "డబ్బు తెప్పించావా?" అని అడిగాడు. అతనంత శాంతంగా మాట్లాడడం శ్రీదేవికి భయం కల్గించింది. ఎందుకంటే కల్లోలం అణిగిపోయిన శాంతం కాదది. భయంకర కల్లోలం రేగబోయేముందు కన్పించే శాంతం అది.

"లేదు!" అంది; ఆమె శరీరం వణుకుతూ.

"తెప్పించదల్చుకున్నావా?" అని అధికార పూర్వకంగా అడిగాడు. ముందు, 'అలాగే తెప్పిస్తా' అందామనుకుంది గాని, అతని అధికారస్వరం ఆమెకు కోపం తెప్పించింది. "ఊహూ!" అని జవాబిచ్చింది శ్రీదేవి.


వేణు ముందర తెల్లపోయాడు. తరువాత అతనికి తీవ్రమైన కోపం వచ్చింది. శ్రీదేవిని బడబడ బాదేద్దామనుకున్నాడు. కాని, అతికష్టంమీద తనను తా నదుపులో పెట్టుకున్నాడు. గబగబా పెట్టెలో బట్టలు సర్దనారంభించాడు. శ్రీదేవికి అతని ఉద్దేశం అర్థమైంది. ముందు,

'డ్రైవ్ స్లో' అన్న బోర్డుదగ్గర కారాగింది. ఓ పెద్దమనిషి అది యెక్కి చల్లగా నడుపుకు పోతున్నాడు. సొంతదారు "ఏయ్! ఏమిటది" "అన్నాడు? 'డ్రెవ్ స్లో' అనే బోర్డు చూడమన్నాడు పెద్దమనిషి.

కుసుమ (నందిపాడు)

అతనివద్దకి వెళ్ళి వారిద్దామనుకొంది. అతన్ని బ్రతిమాలుకొని ఒప్పిద్దామనుకొంది. అతను ఉత్తినే బ్రతిమాలితే వినడు. డబ్బు తెప్పిస్తా ననాలి. 'మీకు నాకన్నా డబ్బే ప్రధానమా?' అని అడుగుదామనుకొంది. అతనిని ఆ మాట అనేకసార్లు అంతకు ముందు అడిగింది. అతను తనకు డబ్బే ప్రధానమని చెప్పాడు. ఇప్పుడూ అదే అంటున్నాడు. తను డబ్బు ఇవ్వలేదనే కోపంకొద్దీ వెళ్ళిపోతున్నాడు.

శ్రీదేవి మనసులో అనేక ఆలోచనలు పరిగెత్తాయి. శరీరం వశం తప్పిపోతున్నట్లనిపించింది. జరిగే దేదో తొందరగా జరిగిపోతే బాగుణ్ణనిపించింది. ఆమెకు ఆలస్యాన్ని భరించే శక్తి కూడా లేదు. అతన్ని తను అడ్డ దల్చుకోలేదు. అతనితో మాట్లాడడం





శ్రీదేవి వంటింట ద్వారంవద్ద కూర్చుంది. వేణు తన బట్టలూ, వస్తువులూ అన్నీ పెట్లో పెట్టుకుని బయల్దేరి వెళ్ళిపోయాడు.

అతను వెళ్ళిపోయిన అయిదు నిముషాలకు ఆమెకు పెద్ద దుఃఖం వచ్చింది. ప్రపంచంలో తననంతా పరిత్యజించినట్లనిపించి, నిస్సహాయతా, నిరాశా హృదయాన్ని ఆక్రమించుకొని శోకం పెల్లుబికి వచ్చింది. వెక్కి వెక్కి ఏడ్వడానికి శక్తి కూడా లేనంత నీరసమనిపించింది ఆమెకు. తన చుట్టూ ఉన్న గది, గదిలో వస్తువులూ అన్నీ ఏదో అయిపోతున్నట్లు తోచింది. అవన్నీ మాయమై పట్టి చీకటి కన్పించసాగింది. తరువాత ఏం జరిగిందో ఆమెకు తెలియదు. ఆమెకు స్పృహ రాగానే ముందు సావిత్రి ఎదురుగా కన్పించింది. సావిత్రి చన్నీళ్ళతో తన మొహం తుడుస్తోంది. తన తలను ఒడిలో పెట్టుకొని, కళ్ళూ, మొహమూ తుడుస్తోంది.

సావిత్రిని చూడగానే శ్రీదేవికి దుఃఖం కంటనీరు రూపంలో బయటకు వచ్చింది. మెల్లిగా ఏడుస్తూ, "ఆయన వెళ్ళిపోయారక్కా!" అంది. సావిత్రి, "నాకు తెలుసు. నువ్వు దానికి విచారించకు" అంది.

రిక్షావాడిని సావిత్రి కాఫీ తెమ్మని అంతకుముందే పంపింది. వాడు అప్పుడు కాఫీ తెచ్చాడు. సావిత్రి శ్రీదేవిని ఆ వేడి వేడి కాఫీ త్రాగమంది. తరువాత చిన్న చీటీ రాసి రిక్షావాడికిచ్చి, అది తనింట్లో ఇచ్చెయ్యమంది సావిత్రి. వాడు వెళ్ళిపోయాడు.

"ఆయన అంత పని చేస్తారని నేననుకోలేదు. చివరి క్షణందాకా, నామీద కోపం ప్రకటించడానికే అలా అంటున్నారనుకొన్నాను గాని, నిజంగా వెళ్ళిపోతారనుకోలేదు" అంది శ్రీదేవి, కన్నీరు తుడుచుకుంటూ.

"అతని సంగతి నీకన్నా నాకు బాగా తెలుసు. అవతల అన్నీ సిద్ధం చేసుకొనే అతను ఈ పని చేశాడు. నువ్వేకవేళ డబ్బు ఇచ్చినా, అతను వెళ్ళడం మానడు" అంది సావిత్రి.

"ఎందువల్లనంటావ్?"

"నీవు ఇన్ని రోజుల్నుంచీ బాధపడతావని ఒక విషయం చెప్పలేదు. మా కాలేజీలోనే ఒక యువతి లెక్చరరుగా పని చేస్తోంది. ఆమె పేరు నళిని. ఆమెకూ, వేణుకూ గాఢ పరిచయముందని అందరికీ తెలిసిన విషయమే. ఆమె కాలేజీలో తన ఉద్యోగానికి రాజీనామా పెట్టేసింది. దక్షిణాదిని ఏదో ఒక కాలేజీలో ఎక్కువ జీతంమీద ప్రవేశిస్తోందని తెలిసింది. వేణూ, ఆమె వివాహం చేసుకుంటారనీ, ఒక నెల రోజులు దేశమంతా సరదాగా తిరిగి, దక్షిణాది వెళ్తారనీ, కొందరిద్వారా నాకు తెలిసింది. అందుకే వేణుకు డబ్బివ్వద్దన్నాను".

"ఎంత మోసం! ఆయన ఇంత దుర్మార్గానికి ఒడిగట్టారని నే నూహించలేకపోయాను. నువ్వు నాకు ముందుగానే ఈ విషయం చెప్పిఉంటే, ఆయననే అడిగిఉందును; ఇంత వంచన నన్ను చెయ్యవలసిన అవసర మేమిటని?"

"అడిగినా లాభంలేదనీ, నీ మనస్సు మరీ బాధపడుతుందనీ చెప్పలేదు. అతనికి నీమీద ప్రేమలేనప్పుడు అతన్ని నువ్వు ఏమిఅన్నా ప్రయోజనమేముంది?" అని సావిత్రి శ్రీదేవిని శాంతపరిచింది. శ్రీదేవి మౌనంగా ఆలోచిస్తూ కూర్చుంది. ఆమె చాలాసేపటివరకూ కోలుకోలేకపోయింది.

సావిత్రి, ఆమె స్థితి గ్రహించి, ఆమె విచారం పోగొట్టే మాటలు చెప్తూ, వంట తను ఇద్దరికీ తనే చేసింది. శ్రీదేవికి, సావిత్రిని శ్రమపడవద్దని చెప్పే ఓపిక కూడా లేక, ఆమె అన్ని పనులూ చేస్తూంటే, చూస్తూ ఊరుకుంది. ఆనాటి రాత్రి సావిత్రి, శ్రీదేవి ప్రక్కన పడుకొని, ఏవో తమాషా విషయాలు చెప్తూ, శ్రీదేవిని నవ్వించసాగింది. రాత్రి కొంతసేపయ్యాక, శ్రీదేవి ఏదో తీవ్రంగా ఆలోచిస్తున్నట్లు కన్పించింది సావిత్రికి.

"అక్కా, నా సంగతేమిటంటావ్?" అని అడిగింది శ్రీదేవి.

ఆ ప్రశ్న ఎప్పుడో ఒకప్పుడు ఉత్పన్నమౌతుందని సావిత్రికి తెలుసు. దానికి ఆమె సమాధానం కూడా సిద్ధంగానే ఉంచింది.


"నీకేం! విశ్వేశ్వరరావుగారి మనవరాలివి! నీ తల్లిదండ్రులు నీ యోగక్షేమాలకోసం తహతహలాడిపోతున్నారు. నీ ఇష్టానికి వ్యతిరేకంగా వెళ్ళకూడదని ఇన్నాళ్ళూ ఊరుకున్నారు గాని, నువ్వు కష్టాల్లోవుంటే చూస్తూ ఊరుకొంటారా?"

"అయితే నన్ను మళ్ళీ వాళ్ళదగ్గరికి వెళ్ళమంటావా? నేను మరి వాళ్ళ మొహం చూడలేను."


"పోన్లే! మనిద్దరం కలిసి జీవిద్దాం. నేను నీ సంగతంతా ఆలోచించాను. మనిద్దరం స్వేచ్ఛగా, నా కొచ్చిన జీతంతో గడుపుదాం. నీ కిష్టంలేని పని ఏదీ చెయ్యవద్దు" అని శ్రీదేవిని తన దగ్గరగా తీసుకొని లాలించింది. రక్తస్పర్శ లేకపోయినా, ఇరువురిమధ్యా ఏదో అనుబంధంవుంది. అందుకనే, సావిత్రిమాట ఎంత అసందర్భంగా కన్పించినా శ్రీదేవి దానినే నిజమని భావించి నమ్మి కొంత ప్రశాంతి పొందింది.


మరునాడు ఇద్దరూ లేచి స్నానాదులూ, కాఫ్యాదులూ పూర్తి చేశారు. భోజన సమయందాకా కూడా సరదాగా గడిపారు. భోజనమైన తరువాత సావిత్రి తను కాలేజీకి వెళ్ళి మళ్ళీ మధ్యాహ్నం వచ్చేస్తాననీ, ఈ లోపల ఏదైనా పుస్తకం చదువుతూ కాలక్షేపం చెయ్యమని శ్రీదేవికి చెప్పి, తన బ్యాగ్‌లోవున్న శరత్ నవల "చరిత్రహీన్" ఇచ్చింది. శ్రీదేవికి అంతవరకూ పుస్తకాలమీద శ్రద్ధ లేదు. కాని, ఆమె పుస్తకం చదవడం ప్రారంభించిన కొద్దిసేపట్లో కథలోనూ, పాత్రలలోనూ లీనమైపోయింది.

సావిత్రి తిన్నగా కాలేజీకి వెళ్ళలేదు. విశ్వేశ్వరరావుగారింటికి వెళ్ళింది. ఆమె తిన్నగా ఆవసాయమ్మ గదిలోకి వెళ్ళి, ఆమెతో మెల్లిగా మాట్లాడసాగింది. ఆమె ఆ ఇంటికి అప్పటికే చాలాసార్లు వచ్చింది శ్రీదేవిమీద ఆమెకున్న ప్రేమవల్ల నెలరోజుల ముందునుంచి, విశ్వేశ్వరరావుగారి ఇంటికి వెళ్తూ, శ్రీదేవి పరిస్థితి వారితో చర్చించనారంభించింది. వేణు పరిస్థితి ఆమెకు తెలుసు. ఏనాడో ఒకనాడు అతను శ్రీదేవిని విడిచేస్తాడు. అప్పుడు శ్రీదేవి గతేమిటి? పౌరుషంకొద్దీ ఏ ఆత్మహత్యైనా చేసుకుంటే, ఎవరడ్డగలరు? అటు ఆమె పౌరుషం దెబ్బ తినకుండా, ఇటు విశ్వేశ్వరరావుగారింట్లో ఆమెకు మళ్ళీ ప్రవేశం కల్పించాలని సావిత్రి ప్రయత్నించింది. తల్లి తండ్రులకు మమకారాలుండక పోవు. కాని, సరిగ్గా అవి ప్రదర్శించవలసిన



విషయంలో పట్టుదలలు అర్థం లేనివి. తద్వారా ఉభయపక్షాలకు తీరని నష్టం కలుగుతుంది. అందువల్ల ఇప్పటి కప్పుడు ఈ పది రోజులలోనూ శ్రీదేవి పరిస్థితి అనసూయమ్మకు తెలియబరుస్తూనే వుంది. వేణు ప్రవర్తన మంచిదికాదనీ, అతను ఏనాడైనా ఆమెను వదిలిపెట్టేస్తాడనీ, అప్పు డామె బాధ్యతను తల్లి తండ్రులు తీసుకోవాలని చెప్తూనే వుంది. విశ్వేశ్వరరావుగారికీ, జయమ్మకూ శ్రీదేవి మీద చాలా కోపంవుంది. తిరిగి ఆమెను ఈ గుమ్మం తొక్కనియ్యకూడదని వారి ఉద్దేశం. సుభద్రమ్మ తల్లి తప్పుదల్లా ఆయమ్మ దగ్గిర వేణు మంచి వాడనీ, శ్రీదేవి అతన్ని వెడగొట్టిందనీ, ఆమెమీద వున్నవి, లేనివి కల్పించి చెప్పేది. ఆమెకు శ్రీదేవిమీద మనసులో క్రోధం ఉంది. ఎందుకంటే, అంత వరకూ తన యాజమాన్యంలోవున్న వేణు శ్రీదేవి మాటలు విని, తన ఆస్తిలో వాటా కోరాడని ఆమె ఆక్రోసు.





అనసూయమ్మకు మట్టుకు శ్రీదేవి మళ్లీ తన కళ్ల కెప్పుడు కనిపిస్తుందా అని ఆత్రుతగావుంది. సావిత్రి తను జాగ్రత్తగా, శ్రీదేవి మనసుకు కష్టం కలగకుండా చూస్తున్నాననీ, ఆమెకోసం దిగులుపడవద్దనీ అనసూయమ్మకు ధైర్యం చెప్పింది. వేణు, నళిని అని వేరొక స్త్రీతో కలిసి వెళ్ళి పోవడం, శ్రీదేవి మనఃస్థితీ, మొదలైన విషయాలన్నీ చెప్పింది. అనసూయమ్మ తన కూతురు వెళాగయినా తమ ఇంటికి వచ్చే ఏర్పాటు చేయించమని సావిత్రితో మరీ మరీ చెప్పింది.

సాయంత్రం సావిత్రి కాలేజీనుంచి తిరిగివచ్చే సరికి శ్రీదేవి, పుస్తకం చాలావరకూ చదివేసింది. ఆమె దీక్షకు సావిత్రికి ఆశ్చర్యం కలిగింది. ఇద్దరూ కాఫీ త్రాగి, ఏవో కబుర్లు చెప్పుకోవారంభించారు. సావిత్రి, శ్రీదేవిని, చరిత్రహీన్ నవలలో ఆమెకు ఏ పాత్ర నచ్చిందో చెప్పమని అడిగింది.

"నాకు సావిత్రి నచ్చింది" అంది శ్రీదేవి.

"ఎందుకు నచ్చిందో చెప్పగలవా?"

"ఒకటి ఆమె నిర్మలత్వం. రెండు, ఆమెలో ఒక శక్తివున్నట్లు నాకు తోస్తోంది. ఆమె చుట్టూ వున్న వారెటువంటివారైనా, మంచివారైనా, చెడ్డ వారైనా, ఆమె ప్రభావానికే లొంగుతున్నారు కాని, ఆమెను తమఇష్టం వచ్చినట్లు లొంగ దీసుకో లేకపోతున్నారు అది చాలా మెచ్చుకోదగ్గ విషయం. దాని నేమంటారో నాకు తెలియదు."

"నేను దానిని ఆత్మ—విశ్వాసం అంటాను. శరత్ స్త్రీపాత్రలన్నీ ఆత్మ విశ్వాసంతో కూడిఉంటాయి. స్త్రీ జీవితంలో ఎన్ని కష్టాలో, అవమానాలో, బాధలో అతను బాగా గ్రహించాడు. సంఘస్థితినిబట్టీ, ప్రకృతి సిద్ధంగా కూడా స్త్రీ జీవితం, పురుషుడి జీవితం అంత సాఫీగా వెళ్లదు. అందువల్ల స్త్రీ చాలావరకూ, పురుషుడిమీద ఆధారపడవలసి వస్తోంది. కాని, పురుషుడు ఆమె అసహాయత నాధారం చేసుకొని, ఇష్టమొచ్చినట్లు ప్రవర్తిస్తున్నాడు. పైకి చెప్పలేని అన్యాయాలెన్నిటినో, పురుషుడి చేతులో స్త్రీ అనుభవిస్తోంది. కాని, మనస్సూ, బుద్ధీ, శరీరవాంఛలూ స్త్రీ పురుషులకు సమానంగా ఉన్నప్పుడు స్త్రీ జాతి నీవిధంగా పురుషుడు తన కాళ్ళక్రింద రాచెయ్యదల్చుకోడం, సృష్టిలో చాలా ఘోరమైన విషయం. దీన్ని స్త్రీ జాతి సహించకూడదు. ఆత్మశక్తీ, ఆత్మ విశ్వాసంఉన్న స్త్రీలు కేవలం తాము ప్రేమించిన వారికోసం సర్వం త్యాగంచేసి ఏవిధంగా తాము వారి సుఖంకోసం బలైపోవడాని కంగీకరిస్తారో శరత్ చిత్రిస్తాడు. తద్వారానైనా స్త్రీజాతిమీద పాఠకులకు కొంత గౌరవం కలుగుతుందని అతను ఆశించి ఉంటాడు.

"అతనికి స్త్రీలంటే విపరీత గౌరవమను కుంటాను."

"శరత్ రచనలన్నీ చదివితే ఆ విషయం నీకే బోధపడుతుంది. మన సంఘంలో స్త్రీని గురించి ఆలోచించేవాళ్లే అరుదు. ఆమె ప్రత్యేక స్వరూ

వీటిగా మాత్రమే మన రచయితలలో చాలామందికి కన్పిస్తుంది. ఆత్మగౌరవం, వ్యక్తిత్వం ఆమె కవసరములే, పురుషుని విలాస వస్తువుగానే కాకుండా, పురుషునితో సమానంగా ఆలోచించి ప్రవర్తించే వ్యక్తియని వారికి తోచదు. ప్రణయమనేది పురుషుడి జీవితంలో ఎంతవరకూ ప్రాముఖ్యత వహిస్తుందో, స్త్రీకీ అంతేను. స్త్రీని గౌరవంగా చూడలేని వ్యక్తులంటే నాకు పరమ రోత"

"మనం అలా అనుకున్నంత మాత్రాన సరిపోతుందా? మన చుట్టూ ఉన్న లోకం గుర్తించవద్దా ఈ యదార్థాలన్నీ.'

"వారు గుర్తించలేకపోతే, వారిని గుర్తించేట్టు చెయ్యి. నువ్వు చేసే పని ఆత్మసాక్షిగా మంచిదైనప్పుడు, ఇతరులకోసం ఎంతమాత్రం నువ్వు లెక్క చెయ్యకుండా నీ దారిని నీవు పైకి వెళ్లడం మంచిది. తద్వారా నీ జీవిత మొక్కటేకాదు. నీలాగ దుస్థితిలోబడ్డ అనేక స్త్రీలకు మార్గం చూపించినదానివవుతావు. ప్రపంచంలో మనం, మనకు జరిగే అన్యాయాలను సహించి, మూగగా ఊరుకోకూడదు. వాటిని ప్రతిఘటించాలి. అలా ప్రతిఘటించడంవల్ల మనం దెబ్బ తినవచ్చు. కానీ, కొంతైనా పైకి వెళ్ళగలుగుతాం. అలా మనం పొందే ఫలితం, మనం పడిన శ్రమలో వెయ్యోవంతే కావచ్చు. నీకు లాభం తక్కువైనా, నీలాటి స్త్రీలెందరికో నీవు పడ్డ శ్రమంతా, వెయ్యి రెట్లు లాభంతో ఫలిస్తుంది. జీసస్ తను నమ్మిన సత్యంకోసం ప్రాణాల్ని కూడా త్యాగం చేశాడు. వ్యక్తిగతంగా ఆయనకు ఆసత్యంవల్ల లాభం కలుగలేదు. కలిగిందల్లా ప్రాణహానే. అయితే ఆ సత్యాన్ని ప్రచారం చెయ్యడంలో తన ఒక్కడి గురించే ఆలోచించలేదు. ప్రజలందరి గురించి ఆలోచించాడు. ఆయనయొక్క ప్రతిఘటన ఫలితం నేడు కోట్లకొలదీ ప్రజలు అనుభవిస్తున్నారు. సమాజంలో నేడు ఇన్ని దురాచారాలున్నాయి. స్త్రీలను ఇంతనీచంగా చూస్తున్నారు. కాని, ఏ స్త్రీకి, ఆ స్త్రీయే ప్రతిఘటించడానికి జంకుతుంది. అందువల్ల అందరి స్థితి ఒకలాగేఉంది. ఎవరికివారే తాము బయటపడ్తే తమ జీవితం నాశనమైపోతుందని జంకుతున్నారు. ఎవరో ఒకరు ధైర్యంచేసి సంఘాన్ని ప్రతిఘటించి, నిలబడి, అందువల్ల కలిగే కష్ట నష్టాలకు ఓర్చుకోవాలి. వారి ధైర్యం ఇతరుల కుపకరిస్తుంది. క్రమంగా ఒక్కొక్కరే తమ నికృష్ట జీవితం గురించి అసంతృప్తి వెల్లడి చేస్తారు. చివరికి వాళ్లంతా సంఘంలో ఒక నూతన మార్పులను తీసుకురావడానికి కారణభూతు లౌతారు. తద్వారా సంఘం బాగుపడుతుంది. అందువల్ల స్త్రీజాతి తమలో తాము క్రుంగిపోవడం నశించాలి. బాహాటంగా తమ స్థానాన్ని ప్రతిష్ఠించుకోవాలి."

శ్రీదేవి ఈ మాటలన్నీ మౌనంగా ఆలోచించింది. వ్యక్తి తన ఒక్కని గురించే ఆలోచించుకోకూడదు. తన చుట్టూ ఉన్న వ్యక్తుల గురించి కూడా ఆలోచించాలి. సత్యాన్ని గుర్తించి, అన్యాయాన్ని ప్రతిఘటించాలి. ఈ మాటలు ఆమెకు నచ్చాయి. సావిత్రి ఇంకా ఏవో కాలేజీ సంఘటనలు చెప్పింది కాని, శ్రీదేవికి ఈ వాక్యాల గురించి ఆలోచించటంవల్ల అవి తల కెక్కలేదు. ఆ రాత్రిపడుకున్నప్పుడు కూడా ఆమె దీనే ఆలోచనల్లో (సశేషం)



పన్నీరు - కన్నీరు

11 వ పేజీ తరువాయి

ఇల్లొక నరకంలాగుంది. కాస్త విశ్రాంతిగా కూచునేందుకు ఒక గదైనా లేదు. ఓ కుర్చీలేదు. పైగా అస్తమానూ అప్పుడలా బాధలు పడ్డాం; ఈమధ్య ఇలా చేశాం అంటూ—ఈ బాధలన్నిటికీ తను కారణమైనట్టు. అక్కడైతే ఆఫీసునుంచి ఇంటికొస్తే ప్రశాంతంగా ఏ గొడవ లేకుండా హాయిగా ఉండేది. తల్లిమీద, తమ్ముడిమీద, చెల్లెలి మీద తెగవిసుక్కున్నాడు తండ్రి కనబడితే తప్పుకు తిరిగేవాడు. వాళ్ళంతా ఏదో అక్కడ అలవాటుమీద కొంచెం చిరాగ్గా ఉన్నాడనుకునేవారు. వాళ్ళంతా అతని అడుగులకి మడుగులొత్తేవారు. అతని నోట మాటొస్తే చాలు పరుగెత్తేవారు; తమ్ముడూ చెల్లెలూ కూడాను—ఏం కావాలి ఏం కావాలి అని అడుగుతూను. దానికీ విసుక్కునేవాడు. పేదలకి గుణాలు—బంట్రోతాళ్ళల్లాగే. ఇలాంటివాళ్ళకి ఠీవి, దర్పం రమ్మంటే ఎలా వస్తాయి అనుకునేవాడు.

మళ్ళీమళ్ళీ కాఫీ అలవాటని పగలల్లా పనిచేసి వచ్చిన సుబ్బారావుకూడా ఇవ్వకుండా సూర్యానికిచ్చేది తల్లి. ఒకవేళ ఇవ్వబోయినా అతను "నా కెందుకే వాడికియ్యవే. కాఫీ లేకపోతే వాడుండలేడు" అనేవాడు. ఎవరైతే సంపాయిస్తాడో; అందులో ఎక్కువగా సంపాయిస్తున్నాడో వాడి విలువ సంఘంలోను, పై వాళ్ళల్లోనే కాదు; కుటుంబంలో కూడా పెరుగుతుంది. సమానమైన బాధ్యత కలిగిన ఇద్దరు అన్నదమ్ముల్లోకూడా, బాగా సంపాయిస్తున్నవాడి మాట చెలామణి అయినట్టు రెండో వాడి దవదు. రక్తస్పర్శ కలవాళ్ళైనా సరే ఆ డబ్బున్న వాడికే అనుగుణంగా నడుచుకుందుకి ప్రయత్నిస్తారు.

ఈ పరిస్థితుల గందరగోళంనించి తెముల్చుకుని బయటపడ్డాడు సూర్యం. ఏదో కొంతడబ్బు వాళ్ళకిచ్చి తన మనసు పీకకుండా బాధ్యత తీర్చుకున్నాననిపించుకున్నాడు. అత్తారింటి కెడితే నరకం విడిచి స్వర్గానికెళ్ళినట్లుంది. అక్కడినించి భార్యని తీసుకుని వెళ్ళిపోయాడు.

(26) చెల్లెలి పెళ్ళి

సూర్యంలో ఇప్పటికీ ఒక సుగుణ ముంది. తను దేనికైతే బాధ్యుడు అయ్యాడో దాన్నించి తప్పించుకుని పోదామనే గుణం లేదు. తన పెళ్ళినాడే కట్నంలోంచి చెల్లెలి పెళ్ళికి అని కొంత డబ్బు బాంకులో వేసేశాడు. అది ఎన్ని ఇబ్బందులు పడుతున్నా ఈ ఏడాది తలిదండ్రుల కివ్వలేదు. తను కూడా వచ్చే డబ్బు చాలక అప్పులు చెయ్యాల్సొస్తున్నా, ఆ డబ్బు ముట్టలేదు.

సుబ్బారావు తిరిగి తిరిగి ఒక సంబంధం నిశ్చయించాడు. కుర్రాడు బుద్ధిమంతుడు; గ్రాడ్యుయేట్. అంతకంటే ఇంకేమీ లేవు. ఇంకా ఉద్యోగంలో చేరలేదు. ఆస్తిపాస్తుల్లేని, అప్పు సప్పులు కూడా లేని సంసారం. సూర్యం కూడా కానివ్వం డన్నాడు. సీతకి వచ్చింది సంబంధం.

పెళ్ళి ముహూర్తం నిశ్చయించి పెద్దాళ్ళ ముందుగా వచ్చి అన్ని విషయాలూ చూసుకోవలసిందని రాశాడు సుబ్బారావు. 'అన్ని రోజులు సెలవు దొరకదు. నాలుగు రోజుల సెలవుమీద వస్తాను. ఈలోపున ఏర్పాట్లన్నీ మీరు చేసి ఉంచమని రాశాడు. మళ్ళీ సుబ్బారావు "నా

సంగతి నీకు తెలుసును కదా వ్రాయనా. ఏ పని సాగాలన్నా డబ్బు కావాలి. ఆ డబ్బు సవ్యంగా ఖర్చు పెట్టేందుకు జాగ్రత్తగా చూసుకోవాలి. అందుకని ఎలాగైనా సెలవు తీసుకుని బయల్దేరి రా" అని రాశాడు. మద్రాసులో క్రికెట్‌మాచ్ జరుగుతుందిట. అది చూశాక గాని వెళ్లడానికి వీల్లేదని పట్టుపట్టింది భార్య. సరేనని వినుక్కుంటూ కొంత డబ్బు తండ్రికి పంపి, సాధ్యమైనంత త్వరలో వస్తున్నానని రాశాడు. పదిహేను రోజులు పెళ్లుంటనగా బయల్దేరాడు. నళిని "మా నాన్ననీ అమ్మనీ చూసి చాల్రోజు లయింది. నేను అక్కడకెళ్లి ఆ తరువాత వస్తాను. మీ రెళ్లండి" అంది. "తొందరగా వచ్చేయి. లేకపోతే ఇంటి కోడలు, ఆడబడుచు పెళ్లికి కూడా రాలేదంటారు" అని చెప్పాడు. "అలాగే నేను రాకుండా పెళ్లవుతుందా" అందామె.

సూర్యం ఇంటికి వెళ్లేసరికి అతను పంపిన డబ్బుతో ఏవో వీలయినంత సరుకులు కొన్నారు. కొన్ని బట్టలూ, అవీను. కొంత డబ్బు సంసార పోషణకి అయిపోయింది; చేతులో డబ్బుండి కూడా మాడడం మానవసాధ్యం కాదు గనక. సూర్యం మండిపడ్డాడు. "ఎక్కణ్ణించొస్తుం దనుకున్నారు; పెళ్లికోసం అట్టే పెట్టిన సొమ్మంతా పులుసులో వేసేస్తేను. అయినా ఆ కొన్న వాటిల్లోనేనా ముందూ వెనకా ఏం ఉండక్కర్లేదు? డబ్బంతా ముందు బట్టలికే పెడితే ఎలా" అన్నాడు. తల్లి తండ్రులు తెల్లమొహం వేశారు.

కూర్చుని తల్లినీ, తండ్రినీ సంప్రతించి పెళ్లి ఖర్చులన్నీ ఒక అంచనా వేశాడు. కట్నం—డబ్బు వేరే పెట్టేశాడు. తన దగ్గిర మిగిలివున్న డబ్బు అంచనా ప్రకారం చాలదనుకున్నాడు. ఖర్చులు మళ్లీ తగ్గించివేశాడు; కొన్ని కొన్ని అంశాలు తీసేశాడు కూడా. అయినా ఒక స్నేహితునికి రాసి ఇంకో అయిదు వందల రూపాయలు తెప్పించాలి సొచ్చింది ముందు జాగ్రత్తకి. ఇంతదాకా వచ్చాక దానికి వెనకచూడడ మెందుకని.

పెళ్లి మర్యాదగానే అయింది. ఎటొచ్చి సూర్యం వేసిన అంచనాలకంటే కొంచెం ఎక్కువైంది. పైగా తను తల్లిదండ్రుల్ని కేకలేశాడే గాని తను ఉండగా పెళ్లికోసమే కాకుండా, మామూలు సంసారానికీ కొంత అయిపోయింది. అందుకని పెళ్లయిన మర్నాడు సుబ్బారావు తన కంపెనీవాళ్ల కాళ్లు కడుపులూ పట్టుకుని జీతంలో నెల కిరవై రూపాయలు పట్టుకోమని 300 రూపాయలు అడ్వాన్సు తెచ్చాడు; మిగిలిపోయినవి సంబాళించుకోడానికి.

పెళ్లవగానే, పరిగ్గా పెళ్లినాటి కొచ్చిన భార్యని తీసుకుని వెళ్లిపోయాడు సూర్యం; సెలవైపోయిందని. అంతలో ఒక బెంగ వదలింది. ఇక కంటి నిండా నిద్ర పడుతుం దనుకున్నారు సుబ్బారావు దంపతులు. కాని అది సాధ్యమా! వచ్చే జీతం ఎనభై రూపాయల్లోనూ ఇరవై రూపాయలి కోత; కొడుకు చదువు, పెళ్లయిన కూతురి ముచ్చట్లు. పెళ్లికి అప్పులో పడ్డాను. ఇప్పట్లో ఏం పంపలేనని రాశాడు సూర్యం.

అలాగే "తొయ్యోయ్ తొయ్యోయ్ తొయ్
మొయ్యోయ్ మొయ్యోయ్ మొయ్."
అని నెట్టుకొస్తున్నారు తొట్టిపడవ జీవితాన్ని.

పన్నీరు - కన్నీరు

(27) ఈ పాపం ఎవ్వరిది

సూర్యం తను యింటికి రావడం బొత్తిగా తగ్గించేశాడు. ఎప్పుడేనా వచ్చినా ఈ రైలుకి దిగి ఆ రైలు ఎక్కేవాడు. దీనికి అనేక కారణాలు: ఒకటి ఉద్యోగం చాలా భారమైంది; ఎక్కడికో వెళ్లాలి వని. అభివృద్ధి కార్యక్రమాలు, సమాజ వికాసాలు, మంత్రులు రావడాలు. వీటితో ఊపిరి పీల్చుకోడానికేనా వీలుండేదికాదు. సెలవు దొరకడం బ్రహ్మాండం. ఇక రెండోది: ఎప్పుడు వెడదా మనుకున్నా ఏదో అడ్డంకి వచ్చేది. ఒక మాటు వెడదా మనుకున్న సమయానికి భార్య 'ససేమిరా ఇప్పుడు మావాళ్లింటికి వెళ్లాల్సిందే' అని కూర్చుంది. ఇంకోమాటు ఆమెను ఒప్పించి ప్రయాణం చేసేటప్పటికి వాళ్లమ్మకి జబ్బుగా ఉంది; తక్షణం రమ్మని వాళ్ల నాన్నగారు టెలిగ్రామిచ్చారు. ఇలా ఏదో ఒకటి. ఇక మూడో కారణం తనలోదే. తను వెళ్లి అక్కడవాళ్లని చూస్తూ, వాళ్ల యాతనల గురించి వింటూ అనుభవిస్తూ తను నిబ్బరంగా ఉండలేడు. ఎన్నిమాట్లో అనుకున్నాడు "నే నెంతవరకు కర్తని. నాకు వీలయినంత సహాయం చేస్తూనే ఉన్నాను. ఇక పూర్తిగా బాధ్యత వహించి నడపగలనా" అని. తనకి విపరీతమైన ఖర్చులు. నళిని సంగతి సరేసరి. తనేం నిలవెయ్యటంలేదు. ఉన్నదాంట్లోనే సర్ది కొంచెమే అయినా తండ్రికి పంపుతున్నాడు. ఇన్ని ఆలోచించుకుని తన మనస్సుని తను సంతృప్తి పరచుకున్నానని అనుకున్నా, అక్కడిదాకా వెళ్లి పరిస్థితులు చూస్తే గుండె కలుక్కుమనేది; దీంట్లో, కాస్తో కూస్తో, తన బాధ్యత కూడా ఉంది అని. ఎంత అనుకోవద్దనుకున్నా అనిపించేది. ఎవరి కర్మని కెవరు కర్తలు అని పైకి అనుకున్నా, అంతరాత్మని సంతృప్తిపరచడం కష్టం. ఇది ఒక రకం పరిస్థితుల్ని తనంత తాను మార్చలేని, చేతకాని తనంగా అనిపించేది.

ఒకటి రెండు మాట్లు భార్యతో అని చూశాడు. "వాళ్లక్కడ నానాబాధలూ పడుతున్నారు. వాళ్లు వేరేమి, మనం వేరేమి ఎందుకు? కలిసి అందరూ ఉంటే కలిసొస్తుంది. ఇక్కడికి తీసుకొచ్చెయ్యనా" అన్నాడు.

"ఇది మీ ఇల్లు. మీ ఇష్టమొచ్చినట్లు చేసుకోండి. నా ప్రమేయ మేముం దిందులో."

"అదికాదు నళినీ! నీకు నాతో సమాన బాధ్యత ఉంది కదా. నీ యిష్టం లేకుంటే ఎలా."

'నా ఇష్టం ఏముంది. మీరూ మీవాళ్లూ కలిసి హాయిగా ఉండండి. నేను మావాళ్లింటికి పోతాను."

"అలా అంటావేమిటి. నువ్వు లేకపోతే నాకీ జీవితం ఎందుకు? కాని ఎంతైనా వాళ్లు నన్ను కన్నవాళ్లు, తోడ బుట్టినవాళ్లూ కదా. కొంత సర్దుకుపోలేవా."

"అందుకే చెబుతున్నాను కదా తెచ్చుకోమని. అసలు మా నాన్న ముందే అన్నారు ఇలాంటి యిబ్బందు లుంటాయని. నేనే ఇంకా అనుకున్నాను అందర్నీ తీసుకొచ్చి నా నెత్తిమీద ఎక్కించుతావని. నేను చిన్నప్పట్నించి ఒకళ్లతో ప్రమేయంలేకుండా ఇష్టా రాజ్యంగా పెరిగాను. ఇప్పుడు నన్ను వాళ్ల కోసం సర్దుకోమంటే నే నుండలేను. తరువాత

అంతలో మార్త్యం ఆ ప్రశ్నకి ఒదిలేశాడు.

28

మార్త్యం డబ్బు పంపిన నెల ఒక మాదిరిగా గడుస్తోంది. అది లేని నెల మరీ కనాకష్టంగా ఉంటోంది. రాఘవుడి చదువు మార్త్యం—చదువు లాగే ఎదురు దెబ్బలతోనే నడుస్తోంది. మీ అన్నయ్య ఉన్నాటే కలెక్టరంటావు. నీ కిదేం ఖర్మం అని స్నేహితులు వేళాకోళంచేస్తే ఏదో సర్ది చెప్పబోయేవాడు. "ఏదో, ఎంత చెట్టుకి అంత గాలి; అన్నయ్యకేనో అనేక రకాలయిన ఖర్చు లుంటాయి. అంతేగాని అన్నయ్య అందరిలాంటి మనిషి కాదు" అని.

సుబ్బారావుకి ఒంట్లో కూడా ఓపిక తగ్గిపోయి బ్రతకడమే కష్టంగా బ్రతుకుతున్నాడు. ఎన్నాళ్లిలా ఈడుకురాను. ఇంత పెద్ద ఉద్యోగంలో చేరిన పెద్ద కొడుకే తనకి విశ్రాంతి ఇవ్వలేకుండా ఉన్నాడు. ఇక తరవాత వాళ్ల సంగతి నమ్మక మేమిటి. అక్కడికీ అభిమానం చంపుకుని పెద్ద ఉత్తరం రాశాడు కొడుక్కి. జీవితం దుర్భరంగా ఉందనీ, ఇక ఈ బాధలు పడలేననీ, ఎలాగైనా తీను కెళ్లమన్నాడు. పది రోజుల తరువాత జవా బొచ్చింది మార్త్యం దగ్గర్నుంచి: "ఇప్పట్లో నాకు ట్రాన్స్‌ఫరు ఒచ్చేటట్లు లేదు. ఇంకా ఒక ఏడాది దాకా ఎక్కడా స్థిరంగా ఉండను. ఆ తరవాత వద్దురుగాని. నేను డబ్బు పంపుతూనే ఉన్నాను కదా" అని సారాంశం.

రమణమ్మగారు మంచంలో జబ్బు తెచ్చిపెట్టుకున్నారు. డయాబిటిస్‌తోబాటు రక్తపోటు. సుబ్బారావు ఎప్పుడూ దగ్గిరా ఉండాలనేది ఆవిడ. శంపెనిలో మూడు రోజుల కంటె ఎక్కువ మానేస్తే జీతం తగ్గిస్తారు. రాఘవుడికి పరీక్షలు దగ్గర కొస్తున్నాయి. ఆవిడను కనిపెట్టి ఉండ టానికి ఎవరూ లేరు. కొడుక్కి, కూతురికీ రాశారు; అమ్మకి జబ్బుగా ఉంది చూసి వెళ్లమని. సీత రెండోనాటికల్లా వచ్చి చేరింది. అమ్మకి అబ్బేమిటి నాన్నా అని ఒకటే ఏడుపు. ఆవిడ పరిచర్యలన్నీ స్వయంగా తీసుకుంది. మార్త్యం దగ్గర్నుంచి కొంచెం ఆలస్యంగా ఉత్తరం వచ్చింది. తను టూర్‌లో ఉండగా ఉత్తరం వచ్చిందనీ; ఈపాటికి తగ్గి ఉంటుందనుకుంటాననీ. "నాకు సెలవు దొరికే అవకాశం ఏమాత్రం లేదు. నాకు అమ్మని చూడాలని ఉన్నా రాలేకపోతున్నాను. ఇక మీ కోడలి సంగతి తెలిసిందేకదా. అక్కడికొచ్చి అత్తగారికి జబ్బులో పరిచర్య చెయ్యడం లాంటి పనులు దానికేమీ చేతకావు. దానికి వంట చెయ్యడమే నా సరిగా రాదుకదా. అందుకని వెళ్లాయిని రప్పించి దగ్గరుంచుకోండి. ఏలయితే తొందర్లోనే డబ్బు పంపుతున్నాను."

ఈ ఉత్తరం సంగతి భార్యతో చెప్పలేదు. ఏవో పనులున్నాయట, సెలవు దొరకలేదుట; తరువాత వస్తానని రాశాడు అని మాత్రం చెప్పాడు.

రాఘవుడికి పరీక్ష—ఫీజు కట్టాల్సొచ్చింది. స్కాలర్‌షిప్‌వాళ్ళు కాలేజీ జీతమే కాని పరీక్ష ఫీజు ఇవ్వటంలేదు. ఇంట్లో పరిస్థితులు చూస్తే ఇలా అసహ్యంగా ఉన్నాయి. తండ్రితో చెప్పకుండా తనే రాశాడు అన్నగారికి; పరిస్థితులు వివరిస్తూ. అన్నగారు "నేను ఈమధ్యన టూర్‌కి వెళ్లడానికీ దానికీ ఇబ్బందిగా ఉంటోందని కారు కొన్నాను. అందుకని ఇప్పుడు నా దగ్గర కాని కూడా లేదు. ఎక్కడో అక్కడ చూసుకుని కట్టు. తరువాత వీలున్నప్పుడు నేను పంపిస్తాను" అని జవాబు వచ్చింది.

రమణమ్మకి జబ్బు ఎక్కువైంది. డాక్టర్లు కూడా ప్రమాదమే నన్నారు. సుబ్బారావు ఆమె దగ్గిర కూర్చుని ఆమెలో ఏ ఆదుర్దా ఉండకుండా ఉండటానికి కబుర్లు చెబుతూ ఉన్నాడు. చిన్నప్పటి సంగతులన్నీ తిరగేశాడు. తన చదువూ, పెళ్లీ; మొదట్లో హాయిగా గడిచిపోయిన ఆ రోజులు. తరువాత తా మిద్దరం కలిసి ఈ ఇరవై ఏళ్లుగా పడుతూన్న కష్టాలు అన్నీ వచ్చాయి. "నువ్వు తాసీల్దారుగా రమ్మాయివి; డిప్టీకలక్టరుగారి తల్లివి. నీకేం అదృష్టవంతురాలివే. నేనే పనికిమాలినవాణ్ణయ్యాను. నీకు సుఖం అంటూ నావల్ల ఎప్పుడూ కలగలేదు. పోనీలే. రాఘవుడు సుఖపెడ్తాడులే మనిద్దర్నీ" అన్నాడు. "ఆఁ ఇక్కడి కింతయింది కదా" అంది. ఏ ఆదుర్దా దూరం చేద్దామని కబుర్లు మొదలెట్టాడో ఆ వైపుకే వెళ్లింది సంభాషణ. "మార్త్యాన్ని చూడాలనుందండీ వెళ్లిపోయేలోగానూ" అంది. "ఛీ. పాడుమాట అనకు. రెండు రోజుల్లో తగ్గిపోతుందని డాక్టర్లన్నారు. వాడు ఏదో పనులున్నా యంటున్నాడు. వస్తాడులే" అలా అన్నాడే గాని అవతలకెళ్లి తల్లికి సీరియస్‌గా ఉంది రమ్మని టెలిగ్రాం ఇచ్చాడు.

మర్నాడు ఆ ఊరికి వచ్చే రైళ్లన్నిటికీ తనో రాఘవుడో వెళ్లి చూశారు. రైళ్లొచ్చాయి; వెళ్లిపోయాయి. ఇంటిదగ్గిర ఆ రాత్రి కొంచెం ప్రమాదంగా ఉందన్నారు డాక్టర్లు. రమణమ్మ మార్త్యం, మార్త్యం అని కలవరిస్తోంది. రాత్రి రెండు గంటలకి ఒక రైలుంది. పిల్లలిద్దర్నీ తల్లి దగ్గర జాగ్రత్తగా చూస్తూ ఉండమని చెప్పి ఆ రైలు కూడా చూడ్డానికి వెళ్లాడు సుబ్బారావు; మనసులో వాడు రాడు అని ఉన్నా. రైలు గంట న్నర లేటు. మళ్లీ ఇంటికొచ్చి ఒకసారి చూసి, పిల్లలికి ధైర్యంచెప్పి మళ్లీ వెళ్లాడు. రైలు కూత వింటే ఆ మగతలోనే ఆమె అడుగో వాడు వస్తున్నాడు, చూడండర్రా అని ముద్దుముద్దుగా పలికింది. పిల్లలు కళ్లొత్తుకున్నారు. అక్కడ స్టేషనులో ప్లాట్‌ఫారం చివర నుంచుని రైలు కెదురు చూస్తున్నాడు సుబ్బారావు. గంట కొట్టారు. దూరంనుంచి రైలు వస్తూన్న ధ్వని, "వస్తున్నా, వస్తున్నా, వస్తున్నా" అన్నట్లుగా వినబడుతోంది సుబ్బారావుకి. దూరాని రైలు ముందరి లైటు కాంతి కనబడింది. ఆఁ వస్తున్నాడు; ఇక ఫరవా లేదు అనుకున్నాడు. ఈ కాంతి ఇక మళ్లీ మా జీవితాల్లో ప్రవేశించబోతున్న కాంతి. వాడొస్తే

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

రాబోయే ఆకర్షణలు!

●

కొత్త సినిమా శీర్షిక

"తెరమీద - తెరవెనుక"

ప్రారంభం!

- కళా జగత్తులో లక్ష్యసాధన ఎలాంటిది?
- పారిశ్రామిక కళారంగాలకు పొత్తూ పొంతన సాధ్యమా?
- ప్రేక్షకుల నటుల నిర్మాతల అభిరుచులు ఎలా సమన్వయమవుతాయి?

మీ "అభిమాన హీరో" జవాబులు చదవండి!

"నవ్వులొలికే హంతకుడు"

రచన: **జాక్ హెన్రీ**

(లండన్ పోలీస్ అధికారి)

వచ్చేవారమే!

●

"మరువలేని మనిషి"

రచన

సాధనా శివాదాసాని

●

"[illegible] మహాసభ"

పోటీలో నెగ్గిన కథలు ప్రారంభం

1-3-63 సంచికలో

పన్నీరు - కన్నీరు

దానికి తప్పకుండా తగ్గుతుంది అనుకున్నాడు.

హారాయని అరుస్తూ వచ్చి ఆగింది రైలు. సుబ్బారావు పెట్టె పెట్టే వెదకడం మొదలెట్టాడు. ఫస్టు క్లాసులూ, సెకండు క్లాసులూ ముందు చూశాడు. ఏమో, ఒకవేళ థర్డు క్లాసులోనే వస్తాడేమోనని మిగిలిన పెట్టెలన్నీ కలయజూశాడు. ఎక్కడా సూర్యం జాడ లేదు. వెయిటింగు రూములూ వగైరా అంతా గాలించాడు. లాభం లేకపోయింది. విలవిలమంటూ దిగిన జనమంతా వెళ్లిపోయారు. రైలు కదిలింది. "మవ్వవరక్, మవ్వవరక్" అని చప్పుడు చేసుకుంటూ పోయింది రైలు. దిగాలుపడిపోయి కదల్లేకుండా ప్లాట్‌ఫారంమీద కూలబడిపోయాడు సుబ్బారావు.

ఆరోజు రాత్రి ఇంటికి వెళ్లిన సుబ్బారావుని చూసి దగ్గరకి రమ్మని సంజ్ఞచేసి నమస్కారం చెయ్యడానికి ప్రయత్నిస్తూ కన్ను మూసింది రమణమ్మ.

దహనక్రియలు జరిపేందుకు వచ్చాడు సూర్యం. మొదటి టెలిగ్రాము వచ్చినపుడు, భార్య అది ఇవ్వడం ఏదో పరధ్యానంలో మరచిపోయిందని చెప్పాడు. సూర్యం ఏడుస్తున్నాడు. తల్లికి అన్యాయం చేశానని గోలెట్టుతున్నాడు. సుబ్బారావు అవేవీ వినిపించుకునే స్థితిలో లేడు.

ఎక్కణ్ణించో పాతకాలపు పాట అతని స్మృతిపథంలో మెదిలింది.

"కట్టెలే చుట్టాలు కర్రలే బంధువులు
పివార లెవ్వరే చిలుకా."

....

(అయిపోయింది.)

విజ్ఞప్తి

హామేషా తమాషాకు పంపే రచనల కవరుపై స్పష్టంగా "హామేషా తమాషాకు" అని వ్రాయాలి. ఆ రచనలు త్రిప్పి పంపబడవు గనుక, రచనలతో స్టాంపులుగాని, స్టాంపులతికించిన కవరుగాని పంపరాదని పాఠకుల గమనించ గోరుతున్నాము.

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press 6 & 7, Thambuchetty Street Madras-1. Chief Editor: S. Sambhu Prasad.



ఆలకం రాజకుమారి